
# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - శుక్రవారం 11 ఏప్రిల్ 2025 | సంపుటి: 9 | సంచిక: 104 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## కూలీ పని చేసిన కలెక్టర్



మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ రైతు కూలీగా పని చేశారు. పాతూర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించేందుకు వెళ్లిన కలెక్టర్ అక్కడ ధాన్యాన్ని జల్లెడ పట్టారు. ఆయనతో పాటు మిగతా అధికారులు కూడా కాసేపు పనులు చేశారు.

## అయితే.. క్లాస్ బైట పరీక్ష రాయిస్తరా?



ఇది వివక్షనా.. విచక్షణా రాహిత్యమా? 2

# యంగ్ ఇండియా.. ఈజ్ మై బ్రాండ్





**దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమైతది**

- ఐటీ అభివృద్ధికి చంద్రబాబు, రైతు బాంధవుడిగా వైఎస్
- నేను క్రియేట్ చేసింది యంగ్ ఇండియా
- సైనిక్ స్కూల్స్‌కు ధీటుగా పోలీస్ స్కూల్స్
- సామాజిక బాధ్యతగా ఈ స్కూళ్లకు కార్పొరేట్ కంపెనీలు చేయూతనివ్వాలె
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్



హైదరాబాద్, మనం బ్యూరో: దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులయ్యారు కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందనీ, రూ.2 కిలో బియ్యంతో ఎన్టీయార్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నాడని పేర్కొన్నారు. గురువారం మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించిన సీఎం స్టాఫ్ రూమ్స్, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి చిన్నారులతో కాసేపు సరదాగా ...మిగతా 2లో

## ఆర్థిక నేరాలన్నీ వ్యవస్థీకృత కుట్రలే!


**ఇలాంటి కేసుల్లో నిందితులకు బెయిల్ ఇవ్వొద్దని సుప్రీం కోర్టు ఆదేశం**

**రూ. 9 వేల కోట్ల ఆదర్శ్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ కుంభకోణం కేసులో వ్యాఖ్యలు**



ఢిల్లీ, ఏప్రిల్ 10: ప్రజాధనానికి భారీ నష్టం కలిగించే ఆర్థిక నేరాలను లోతైన మూలాలున్న కుట్రలుగా అభివర్ణించిన సుప్రీం కోర్టు, వీటిని చాలా తీవ్రంగా పరిగణించాలని చెప్పింది. ఇలాంటి కేసుల్లో నిందితులకు ముందస్తు బెయిల్ ఇచ్చి తీరాలన్న నిబంధన ఏదీ లేదని జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పి.బి.వరాలే ధర్మాసనం తెలిపింది. చట్టాలను ఉల్లంఘిస్తూ, కోర్టుల ఎదుట హాజరుకాకుండా, ...మిగతా 2లో

## ఉప ప్రధాన మంత్రిగా నితీశ్ కుమార్!?



పాట్నా, ఏప్రిల్ 10: బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఉప ప్రధాన మంత్రి కానున్నారా? అన్న ప్రశ్న ప్రస్తుతం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. బీజేపీ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి అశ్వినీ కుమార్ చౌబే ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. జేడీయూ అధినేత నితీశ్ కుమార్‌ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నట్లు చెప్పారు. 'ఎన్డీయేకు నితీశ్ చేసిన సేవలు వెలకట్టలేనివి. సంకీర్ణ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న సేవలను గుర్తించి ఆయనకు డిప్యూటీ పీఎం పదవి ఇవ్వాలన్నది నా కోరిక. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం' అని అన్నారు. ఈ ఏడాది చివర్లో ...మిగతా 2లో

## కంచ గచ్చిబౌలి భూవివాదం.. కేంద్ర కమిటీకి ప్రభుత్వ నివేదిక

**సర్వే నెంబర్ 25లోని భూమిని పరిశీలించిన సభ్యులు, క్షేత్రస్థాయి వివరాల సేకరణ**

- సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్‌లతో సమావేశం
- హెచ్‌సీయూ విద్యార్థులతో ఎంసీహెచ్‌ఆర్డీలో భేటీ
- నేడు ఉపాధ్యాయ, పౌర సంఘాలతో భేటీ
- కమిటీకి వినతిపత్రం ఇచ్చిన మాజీ మంత్రి హరీష్
- బీజేపీ తరఫున వివరాలందించిన ఎంపీ ఈటల



2


## రానున్నవన్నీ సైబర్ యుద్ధాలే

**ఏఐ రాకతో సాంకేతిక యుద్ధాల శకం వచ్చేసింది**

**ఆర్థిక యుద్ధాలు రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధిస్తున్నాయి**

**వీటిపై అందరమూ కలిసి పోరాడాలె**

**చెన్నైలోని డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



చెన్నై, ఏప్రిల్ 10: రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకునేందుకు కొందరు సైబర్ దాడులను సాధనాలుగా వినియోగిస్తున్నారని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం ఇందులో ఓ భాగమని వ్యాఖ్యానించారు. తమిళనాడులోని డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ...మిగతా 2లో

## ప్రజాకోణంలో సంస్కరణలు

**22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ షురూ**

**మొదటి రోజే 626 రిజిస్ట్రేషన్లు**

**రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి**



హైదరాబాద్, మనం బ్యూరో: ప్రజలకు సులువుగా న్యాయమైన వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం ...మిగతా 2లో

## బీఆర్ఎస్ నేత షకీల్ అరెస్ట్

**కేసు నుంచి కొడుకును తప్పించి దుబాయ్ పారిపోయిన మాజీ ఎమ్మెల్యే**

2

## రైతును ఏడిపిస్తున్న వర్షాలు

**జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కుంభ వర్షం**

- చేతికొచ్చిన పంట నీటి పాలవడంతో కన్నీటి పాలైన కర్షకులు
- హైదరాబాద్ సహా తెలంగాణలో చల్లబడిన వాతావరణం
- క్యుములో నింబస్ ప్రభావంతోనే అని వాతావరణ కేంద్రం వెల్లడి





హైదరాబాద్, మనం ప్రతినిధి: తెలంగాణ రాజధాని హైదరాబాద్‌తో పాటు సహా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా రాష్ట్రంలోని పలు జిల్లాలు, పట్టణాల్లో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో భారీ కుంభ వర్షం కారణంగా పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో చేతికొచ్చిన పంటను కళ్లాల్లో ఉంచిన రైతన్న రోదన వర్ణనాతీతమే. మరోవైపు ఈదురుగాలులతో ...మిగతా 2లో

## సుంకాలపై 90 రోజుల బ్రేక్ ట్రంప్ నిర్ణయానికి బాండ్లే కారణమా?

9

## దేశాన్ని ముక్కలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే

- హామీల అమలులో ప్రభుత్వం విఫలం
- బీజేఎల్పీ నేత ఏలేటి



హైదరాబాద్, మనం బ్యూరో: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశాల్లో రాహుల్ గాంధీ మెప్పు కోసం సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై అసత్య ఆరోపణలు చేశారని విమర్శించారు. గురువారం ...మిగతా 2లో

## 16 నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**గ్రూప్-1 భర్తీ ప్రక్రియ కొనసాగింపు**

హైదరాబాద్, మనం ప్రతినిధి: గ్రూప్-1 నియామకాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. గ్రూప్-1 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తేదీలను టీజీపీఎస్సీ ప్రకటించింది. గ్రూప్ 1 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను ఈ నెల 16, 17, 19, 21 తేదీల్లో వెరిఫికేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుందని టీజీపీఎస్సీ తెలిపింది. సర్టిఫికెట్ల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల జాబితా టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని కమిషన్ వెల్లడించింది.

## రాణా తీస్కరావడంపై రాజకీయం.. క్రెడిట్‌ను క్లెయిమ్ చేసుకుంటున్న బీజేపీ, కాంగ్రెస్

**రాణా అప్పగింత.. భారత్ కు అతి పెద్ద దౌత్య విజయం: అమిత్ షా**

ముంబై పేలుళ్ల కేసులో నిందితుడు తహవ్వుర్ రాణాను తీసుకు రావడం 'భారత్ కు అతిపెద్ద దౌత్య విజయంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. 'భారతదేశానికి, ఇక్కడి ప్రజలకు హాని కలిగించే వ్యక్తులను ప్రధాని మోడీ ప్రభుత్వం విడిచిపెట్టదు. బాంబు పేలుళ్లు ఎవరి హయాంలో జరిగాయో వారు అతడిని వెనక్కి తీసుకురాలేకపోయారు. కానీ, మేము వారిని తిరిగి తీసుకొచ్చాం. ఇది మనకు అతిపెద్ద దౌత్య విజయం. ఇది మోడీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజేస్తుంది' అని షా పేర్కొన్నారు. ...మిగతా 2లో

### డేవిడ్ హెడ్లీని అప్పగించరట..

భారత అభ్యర్థన నేపథ్యంలో ముంబయి పేలుళ్ల కేసు కుట్రదారుడు తహవ్వుర్ రాణాను అమెరికా అప్పగించింది. ఈ నేపథ్యంలో మరో కీలక సూత్రధారి డేవిడ్ హెడ్లీ ని ఎప్పుడు తీసుకొస్తారనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే అతడిని తీసుకురాలేరని తెలుస్తోంది. కొన్ని కథనాల ప్రకారం ఉగ్ర దాడులకు ముందు ఆ కుట్రకు మాస్టర్ మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. దాడులకు సహకరించాడు. అయితే, హెడ్లీని అప్పగించేందుకు ...మిగతా 2లో

# కసబ్‌ను కాల్చేద్దామనుకున్నా

**తీవ్రవాదిని గుర్తించిన 26/11 దాడిలో కీలక సాక్షి దేవికా రోటావన్**



ముంబై, ఏప్రిల్ 10: ముంబై ఉగ్రదాడి ఘటనలో కీలక సూత్రధారి తహవ్వూర్ రాణాను అమెరికా నుంచి తీసుకొచ్చిన అధికారులు బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో ఎన్ఐఏ ప్రధాన కార్యాలయానికి తరలించారు. రాణాను తీసుకురావడంపై ముంబై దాడుల్లో బాధితురాలు, ఉగ్రవాది అజ్మల్ కసబ్ ను గుర్తించడంలో కీలక సాక్షిగా ఉన్న దేవికా రోటావన్ హర్షం వ్యక్తం చేశారు. అతడిని అమెరికా నుంచి తీసుకురావడం భారత ప్రభుత్వం సాధించిన పెద్ద విజయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓ ప్రముఖ వార్తా సంస్థతో మాట్లాడారు. "తహవ్వుర్ రాణాను తీసుకొచ్చినందుకు భారత్, అమెరికా ప్రభుత్వాలకు ధన్యవాదాలు. రాణానుంచి అనేక కీలక వివరాలు రాబడితే పాకిస్థాన్లో దాగి ఉన్న ఉగ్రవాదులను పెంచి పోషించేవారి పేర్లు బయటకు రావొచ్చు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోడీ సర్కార్ కృషిచేస్తోంది. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చేవారిని శిక్షించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నా. అజ్మల్ కసబ్ మాదిరిగా ఉగ్రవాదులకు మరణ దండన విధించాలి. పాకిస్థాన్లో ఉన్న దావూద్ ఇబ్రహీం, హఫీజ్ సయీద్ ఇతర కీలక సూత్రధారులను తీసుకొచ్చి ఉరిశిక్ష విధించాలి. పొరుగు దేశంలో ఉన్న ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారిని, ...మిగతా 2లో

### కిరాతక ఉగ్రదాడి..

2008 నవంబర్ 26న 10 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా ముంబైకి చేరుకుని.. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. ...మిగతా 2లో

### స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకం..

తహవ్వుర్ రాణాను భారత్‌కు తీస్కొచ్చిన నేపథ్యంలోఈ కేసును వాదించేందుకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నరేందర్ మాన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. మూడు సంవత్సరాల కాలానికి లేకపోతే ట్రయల్ పూర్తయ్యేవరకు ఢిల్లీలోని ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానాలు, అప్పిలేట్ కోర్టుల్లో జాతీయ దర్యాప్తు సంస్థ తరఫున మాన్ వాదనలు వినిపించనున్నారు.

### బిర్యానీ పెట్టొద్దు..

తహవ్వుర్ రాణా పాకిసాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి. ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నాడన్న ఆరోపణలపై 2009లో అరెస్టయ్యాడు. ఉగ్రదాడి సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించి సామాన్యుల ప్రాణాలు కాపాడేందుకు సహకరించిన ముంబయి చాయ్వాలా మహమ్మద్ తౌఫిక్ మాట్లాడుతూ.. రాణాకు ...మిగతా 2లో

## ..అయితే, క్లాస్ బైట పరీక్ష రాయిస్తరా?

**కోయంబత్తూర్,** ఏప్రిల్ 10: మనషులు తల దించుకునే పనులు చేస్తుంటారు కొందరు అమానవీయులు. ఇలాంటిదే ఓ మనసును బాధించే ఒక ఘటన.. కోయంబత్తూరులో జరిగింది. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువులు బుద్ధిలేని పని చేశారు. పీరియడ్‌లో ఉన్న ఓ దళిత విద్యార్థిని తరగతి బయట కూచోబెట్టి పరీక్ష రాయించారు. కోయంబత్తూరులో 8వ తరగతి విద్యార్థిని రుతుక్రమంలో ఫైనల్ పరీక్షలు రాసేందుకు పాఠశాలకు వచ్చింది. అయితే, ఆ విద్యార్థినిని లోపలికి అనుమతించని ఉపాధ్యాయులు.. తరగతి గది బయటే కూర్చోబెట్టి పరీక్ష రాయించారు. బాలిక తల్లి బుధవారం స్కూలుకు రాగా ఆ విద్యార్థి తరగతి బయటే కూర్చొని పరీక్ష రాస్తూ కన్పించింది. దీంతో బాలిక తల్లి ఈ ఘటనను వీడియోలో రికార్డ్ చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. కాసేపటికే అది వైరల్ గా మారడంతో ఆ పాఠశాల యాజమాన్యంపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు బాలిక తల్లి విద్యాశాఖదికారులకు ఫిర్యాదు చేశారు. కాగా.. ఆ మధ్య ఉత్తరప్రదేశ్ లోనూ ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. మీరట్ లో 11వ తరగతి విద్యార్థిని పరీక్ష రాస్తుండగా నెలసరి వచ్చింది. శానిటరీ నాప్కిన్ కావాలని అడగ్గా.. ఎగ్జామినర్ ఆమెను తరగతి గది నుంచి బయటకు పంపించేశారు. ఈ విషయం తెలుసుకున్న అమ్మాయి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# క్రెడిట్‌ను క్లెయిమ్ చేసుకుంటున్న బీజేపీ, కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

**యూపీఏ సర్కార్ వల్లే రాణా తరలింపు సాధ్యమైంది: చిదంబరం**

తహవ్వుర్ రాణా అప్పగింతలో ప్రధాని మోడీ చేసిందేమీ లేదని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. యూపీఏ హయాంలో ప్రారంభించిన వ్యూహాత్మక దౌత్య ప్రయోజనాలను ఎన్డీయే సర్కారు పొందుతోందని విమర్శించింది. ''నిందితుడి అప్పగింత విషయంలో ఎన్డీయే ప్రభుత్వం ఏమీ చేయలేదు. వారికి ఇది గొప్ప విషయం కాదు. ఈ పరిణామానికి మోడీ సర్కార్ క్రెడిట్ తీసుకోవాలని ప్రయత్నిస్తోంది. కానీ, గతంతో యూపీఏ ప్రభుత్వం అమెరికాతో నిందితుడి అప్పగింతపై చర్చలు జరిపింది. దాదాపు దశాబ్దానికి పైగా శ్రమించింది' అని కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం అన్నారు. ''26/11 ముంబయి దాడుల్లో ప్రమేయం ఉన్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ (అమెరికా), తహవ్వుర్ రాణా (పాకిస్థాన్లో జన్మించిన కెనడా జాతీయుడు) మరికొందరిపై మా హయాంలో ఢిల్లీలో ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. నవంబర్ 11, 2009 నుంచి దీనిపై దర్యాప్తు ప్రారంభమైంది. అదే సమయంలో కెనడాతో భారత ఏజెన్సీల సమన్వయం కుదిరింది. ఇదంతా యూపీఏ ప్రభుత్వ విదేశాంగ విధానం వల్లే సాధ్యమైంది. 2011లో అమెరికా కోర్టు అతడిని నిర్దోషిగా విడుదల చేసింది. అయితే, ఇతర ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడినందున 14 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అతడిని నిర్దోషిగా విడుదల చేయడంపై కాంగ్రెస్ బహిరంగంగా నిరసన వ్యక్తం చేసింది. ఈ విషయంలో దౌత్యపరమైన ఒత్తిడి పెంచాం'' అని గుర్తు చేశారు.

## డేవిడ్ హెడ్లీని అప్పగించరట..

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా సుముఖంగా లేదని తెలుస్తోంది. అందుకు కొన్ని చట్ట, దౌత్య, వ్యూహాత్మక కారణాలున్నాయని నిఘా వర్గాలు వెల్లడించాయి. తనను భారత్, పాక్, డెన్మార్క్ దేశాలకు అప్పగించొద్దని 2010లోనే యూఎస్ అధికారులతో హెడ్లీ ఒక ఒప్పందం చేసుకున్నట్లు తెలిపాయి. ఇది చట్టపరమైన ఒప్పందమని, రాణా వంటి కుట్రదారులకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు బదులుగా అతడికి మరణ శిక్ష తప్పిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ముంబై దాడుల్లో ప్రమేయం, లష్కరే తొయిబా, పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాల గురించి అతడు అంగీకరించిన నేపథ్యంలో అమెరికా దర్యాప్తు సంస్థలకు కీలకంగా మారాడు.

**తన తప్ప బైటపడుతుందనే..**

ఇప్పుడు అతడిని అప్పగించడం వల్ల నిఘా కార్యకలాపాలు, ప్రస్తుతం విచారణలకు ఆటంకం ఏర్పడుతుందని అమెరికా భావిస్తున్నట్లు చెప్పాయి. యూఎస్ ఏజెన్సీలైన ఎఫ్బీఐ వంటి వాటితో అతడికి సంబంధాలున్నాయి. అతడు గతంలో వాటికి ఇన్ఫార్మర్గా పనిచేశాడని ఆ వర్గాలు వెల్లడించాయి. అలాగే ముంబయి దాడి గురించి ముందుగానే యూఎస్ నిఘా సంస్థ దృష్టికి వచ్చిందని, అయితే దానిని అరికట్టడానికి ముందస్తు చర్యలు తీసుకోలేదని కొన్ని లీకైన ప్రతాలను బట్టి తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అతడిని అప్పగించడం వల్ల నిఘా సమాచారాన్ని సేకరించే విధానాలు, ఉగ్రవాది-ఇన్ఫార్మర్గా హెడ్లీ వ్యవహారం బయటపడవచ్చని పేర్కొన్నాయి. ముందస్తు ఒప్పందం ప్రకారం అతడికి మరణశిక్ష విధించకూడదు. అయితే అజ్మల్ కసబ్ వంటి ఉగ్రవాదుల విషయంలో కఠినవైఖరి అనుసరించిన భారత్ ఈ షరతును అంగీకరించలేదని నిఘా వర్గాలు తెలిపాయి. ఇవన్నీ హెడ్లీ అప్పగింతకు అడ్డంకిగా మారినట్లు తెలుస్తోంది.

# ఆర్థిక నేరాలన్నీ వ్యవస్థీకృత కుట్రలే!

(మొదటి పేజీ తరువాయి)

విచారణ ప్రక్రియను అడ్డుకుంటున్న నిందితులకు ముందు బెయిల్ ను అభ్యర్థించే అర్హత లేదని పేర్కొంది. 'సమాజంలో న్యాయబద్ధ పాలన కొనసాగాలంటే ప్రతి వ్యక్తీ చట్టాన్ని గౌరవించాలి, దాన్ని గౌరవిస్తూ న్యాయ ప్రక్రియను అనుసరించాలి' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. రూ. 9వేల కోట్ల ఆదర్శ్ క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ కుంభకోణం కేసులో.. 'తీవ్ర అవకతవకల దర్యాప్తు కార్యాలయం'(ఎస్ఎఫ్ఐఓ) దాఖలు చేసిన 16 అప్పీళ్లను అనుమతించింది. నిందితుల ముందస్తు బెయిల్ ను రద్దు చేసింది. 'చట్టానికి కట్టుబడిన వారికే చట్టం సాయం చేయాలి తప్ప ఉల్లంఘించే వారికి కాదు. కోర్టులో అభియోగాలు సమర్పించాక నిందితులకు వ్యతిరేకంగా సమన్లు జారీ అయినప్పుడు వారు చట్టానికి లొంగిపోవాలి' అని ధర్మాసనం పేర్కొంది. నిందితులు తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని ప్రాథమికంగా కోర్టు దృష్టికి వచ్చినప్పుడు ముందస్తు బెయిలు ఇవ్వరాదని పంజాబ్, హర్యానా హైకోర్టుకు స్పష్టం చేసింది. ప్రస్తుత కేసులో కార్పొరేట్ వ్యవహారాల శాఖ ఆదేశాల మేరకు 125 కంపెనీల వ్యవహారాలపై దర్యాప్తు చేసిన ఎస్ఎఫ్ఐఓ, ఆయా సంస్థలు తీవ్ర నేరాలకు పాల్పడినట్టు తేల్చింది. ప్రత్యేక కోర్టు ఎదుట ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేసింది. నిందితులు కంపెనీల చట్టంలోని సెక్షన్ 447 పరిధిలోకి వచ్చే నేరాలకు పాల్పడినట్టు ప్రత్యేక కోర్టు గుర్తించినప్పటికీ పంజాబ్ హర్యానా హైకోర్టు వారికి ముందస్తు బెయిలు మంజూరు చేయడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది.

## కసబ్ ను కాల్చేద్దామనుకున్నా



(మొదటి పేజీ తరువాయి)

కసబ్ లాంటి కిరాతకుల్ని తయారుచేసే వారిని అంతం చేయాలి. అప్పుడే ముంబయి దాడుల్లో బాధితులకు న్యాయం జరుగుతుంది'' అన్నారు. దాడి ఘటన రోజును గుర్తు చేసుకున్న ఆమె.. కసబ్‌ను చూపెట్టినప్పుడు తనకెవరైనా తుపాకీ ఇస్తే కాల్చేద్దామనుకున్నానన్నారు. అప్పుడు తన వయస్సు పదేండ్లేనని తెలిపారు.

## కిరాతక ఉగ్రదాడి..

(మొదటి పేజీ తరువాయి)

నవంబర్ 29 వరకు మారణహోమం కొనసాగింది. ఈ ఘటనల్లో 18 మంది భద్రత సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. అప్పటి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్స్పెక్టర్ విజయ్ సలాస్కర్లు అమరులైన విషయం తెలిసిందే. 26/11 దాడిగా ప్రసిద్ధమైన ముంబై ఉగ్రదాడి.

## స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకం..

(మొదటి పేజీ తరువాయి)

జైల్లో బిర్యానీ అందించడం వంటి సౌకర్యాలు కల్పించకూడదని కోరారు. ఆ మారణహోమంలో సజీవంగా పట్టుబడిన ఉగ్రవాది అజ్మల్ కసబ్ కు జైల్లో బిర్యానీ పెట్టారని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కసబ్ ను 2012 నవంబర్ 21న ఉరితీశారు.

# ఉప ప్రధాన మంత్రిగా నితీశ్ కుమార్!?

(మొదటి పేజీ తరువాయి)

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనుంది. నితీశ్ మరోసారి ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకుంటున్నారు. రెండు దశాబ్దాలకుపైగా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న నితీశ్.. ముఖ్యమంత్రి పదవిపై ఆశతో మళ్లీ కూటమి మారే ప్రయత్నం చేస్తారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఏ పార్టీతో జట్టుకట్టినా ముఖ్యమంత్రి స్థానం మాత్రం ఆయనదే. రాష్ట్రంలో ఈ రాజకీయాలతో కూటమిలో రెండోస్థానానికే పరిమితమైన బీజేపీ ఆయనన్ను గౌరవప్రదంగా పక్కన పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే సీఎం అభ్యర్థిగా ప్రకటించడానికి కూడా ఆసక్తి చూపడం లేదంటూ ఇటీవల ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు.

ఈ పరిణామాల మధ్య భాజపా నేత ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## రైతును ఏడిపిస్తున్న వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

మామిడి, నిమ్మ తోటలు ఈ భారీ వర్షం కారణంగా రైతన్నకు కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయని చెప్పకతప్పదు. హైదరాబాద్ నగరంలో ఉదయం నుంచే వాతావరణం చల్లబడింది. మధ్యాహ్నం చిరుజల్లు కురిసింది. మియాపూర్, గచ్చిబౌలి, మేడ్చల్, గాగిల్లాపూర్, ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జుబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులలతో కూడిన వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని తెలిపింది. పలు ప్రాంతాల్లో రెండు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని.. హైదరాబాద్ నగరంలో రానున్న 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు తదితర జిల్లాల్లో వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ కూడా జారీ చేసింది.

# రానున్నవన్నీ సైబర్ యుద్ధాలే

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలు, పరిస్థితులు సంప్రదాయ యుద్ధాలకు భిన్నంగా మారుతున్నాయని సింగ్ అన్నారు. 'కొత్త పుంతలు తొక్కుతున్న ఆధునిక సాంకేతికత మనిషితో అవసరం లేని వ్యవస్థలను సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలోనే భూమి, జల, వాయు మార్గాల్లో చేసే సంప్రదాయ యుద్ధాలకు కాలం చెల్లింది. ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది'' అని తెలిపారు. 'ప్రస్తుతం మనమంతా గ్రే జోన్, హైబ్రిడ్ యుద్ధ శకంలో ఉన్నాము. రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకోవడానికి కొందరు సైబర్ దాడులను వినియోగిస్తున్నారు. ఆర్థిక యుద్ధం అనేది ఒక్క తూటా కూడా పేల్చకుండా రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించగలవు. సైబర్, అంతరిక్షం, సమాచార యుద్ధాలు కూడా సంప్రదాయ యుద్ధాల్లాగా ఎంతో శక్తిమంతమైనవి. వీటితో పోరాడేందుకు బహుళ- డొమైన్ వాతావరణంలో సాయుధ దళాలు కలసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉంది'' అని రక్షణ మంత్రి చెప్పారు. 'పొరుగు ప్రాంతాల నుంచి మనపై పరోక్ష యుద్ధం జరుగుతోంది. అక్కడినుంచి ఉగ్రవాద ముప్పుతో ఇది మరింత తీవ్రమవుతోంది. సైబర్ దాడులకు బలికాకుండా ఉండాలంటే మనమంతా కలిసి పోరాడాలి'' అని ఆయన సూచించారు.

# దేశాన్ని ముక్కలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

ఆయనిక్కడి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ తెలంగాణను రాహుల్ గాంధీ పాదాల వద్ద తాకట్టు పెట్టారనీ, రాజ్యాంగేతర శక్తి మీనాక్షి నటరాజన్ సెక్రటేరియట్‌లో అడుగుపెట్టారని వ్యాఖ్యానించారు. సీఎం లేనప్పుడు అజ్ఞాత వ్యక్తి సెక్రటేరియట్‌లో రివ్యూ చేసిన చరిత్ర గతంలో ఎన్నడూ లేదని విమర్శించారు. ప్రధాని పదవి కోసం దేశాన్ని ముక్కలు చేసి దేశ విభజనకు కారణమైన చరిత్ర కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. చరిత్రను రేవంత్ మర్చిపోయినా, దేశ ప్రజలు మర్చిపోలేదనీ, హామీలు అమలు చేయకుండా గొప్పలు చెప్తావా? దమ్ముంటే హెచ్‌సీయూలో అడుగు పెడతావా? రేవంత్ ఇచ్చిన హామీలు నెరవేర్చారనే నమ్మకం ఉంటే రాజీనామా చేసి ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలకు వెళ్లే దమ్ముందా? అని ఏలేటి ప్రశ్నించారు.

**దొంగే దొంగ అన్నట్లుగా బీఆర్ఎస్ నేతల వ్యవహారం ? ఎంపీ రఘునందన్**

హెచ్‌సీయూలో భూముల వ్యవహారంపై దొంగే దొంగ అన్నట్లుగా బీఆర్ఎస్ నేతల వ్యవహారం ఉందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. హెచ్‌సియు భూముల్లో రోడ్లు వేసినప్పుడు బావబామ్మర్దులు ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. ములుగులో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి భూమి పహాణీలో కేటాయించారనీ, కానీ, 1974లో ఇచ్చిన సెంట్రల్ వర్సిటీ భూములకు వర్సిటీ పేరుమీద కేటాయించలేదన్నారు. ఫాల్తుగాళ్లు మీడియా ముందుకు వచ్చి మేమే భూములను కాపాడే ప్రయత్నం చేశామని అంటున్నారనీ, కేసీఆర్ సీఎం ఆఫీసును కూడా రియల్ ఎస్టేట్ ఆఫీసుగా మార్చారని మండిపడ్డారు. హెచ్‌సీయూ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

**తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం నీవల్ల కాదు : ఎంపీ అర్వింద్**

తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం సీఎం రేవంత్ వల్ల కాదు కదా ఆయన బాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడమనే అంశం తమ పార్టీతో పాటు రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందన్నారు.

కేటీఆర్‌కు ఉన్న దమ్ము, ధైర్యం నీకు లేదా నిన్ను జైల్లో వేసిన వారిని ఎందుకు అడ్డుకోలేక పోతున్నావ్ అని సీఎం రేవంత్‌ను ప్రశ్నించారు. కేటీఆర్ ఓ బచ్చా అనీ, అతను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని పేర్కొన్నారు. హెచ్‌సియూ భూములను కబ్జా చేసిన ఎంపీ ఎవరో దమ్ముంటే కేటీఆర్ బయటపెట్టాలని సవాల్ విసిరారు.

# బీఆర్ఎస్ నేత షకీల్ అరెస్ట్

**హైదరాబాద్,** మనం ప్రతినిధి: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. దుబాయ్ నుంచి వచ్చిన ఆయనను విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకున్నారు. ఓ రోడ్డు ప్రమాదం కేసు నుంచి తన కుమారుడిని తప్పించే ప్రయత్నం చేసినందుకు షకీల్‌పై పోలీసులు గతంలోనే వారెంట్ జారీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న షకీల్ దుబాయ్ వెళ్లిపోయి కొంతకాలంగా అక్కడే ఉంటున్నారు. తల్లి మరణించడంతో ఆమె అంత్యక్రియల్లో పాల్గొనేందుకు గురువారం ఉదయం హైదరాబాద్ విమానాశ్రయంలో దిగారు. షకీల్ భారత్‌కు వస్తున్నారనే సమాచారంతో అప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

2023లో షకీల్ కుమారుడు రహేల్ వేగంగా కారు నడుపుతూ ప్రగతి భవన్ ముందు ప్రమాదానికి కారణమయ్యాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేయగా.. తన కుమారుడిని తప్పించేందుకు షకీల్ పోలీసులను తప్పుదోవ పట్టించారు. వెంటనే కొడుకును దుబాయ్ పంపించేశారు. కొడుకును తప్పించేందుకు, దుబాయ్ పారిపోయేందుకు షకీల్ సహకరించారని పోలీసుల దర్యాప్తులో తేలింది.

దీంతో షకీల్ పైనా పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. ఈ విషయం తెలిసి షకీల్ కూడా దుబాయ్ పారిపోయారు. గత కొంతకాలంగా అక్కడే ఉంటున్నారు. తల్లి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు షకీల్‌కు పోలీసులు అనుమతిచ్చారని, పోలీసుల సమక్షంలో ఆయన అంత్యక్రియలకు హాజరవుతారని సమాచారం. అంత్యక్రియలు పూర్తయ్యాక షకీల్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించనున్నట్లు తెలిసింది.

# యంగ్ ఇండియా.. ఈజ్ మై బ్రాండ్

(మొదటి పేజీ తరువాయి)

ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామన్నారు. పండిట్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయనీ, ఆయన దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందని వ్యాఖ్యానించారు. కొద్దిమంది ముఖ్యమంత్రులు తీసుకున్న నిర్ణయాలు దేశ చరిత్రను మలుపుతిప్పాయనీ, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబునాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారనీ, రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచుకుంటారన్నారు. అలాగే, తాను క్రియేట్ చేసిన బ్రాండ్ యంగ్ ఇండియాగా అభివర్ణించారు. మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందనీ, అందుకే ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని స్పష్టం చేశారు. నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఆనంద్ మహీంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామనీ, ఈ యూనివర్సిటీలో చేరిన ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ భద్రత ఉందని స్పష్టం చేశారు. దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామనీ, వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా ఇండియా స్పోర్ట్స్ అకాడమీ, యూనివర్సిటీని ఏర్పాటు చేసుకోబోతున్నామని వెల్లడించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామనీ, ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని పేర్కొన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులతో ప్రీ స్కూల్ విధానాన్ని తీసుకు రావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సైనిక్ స్కూల్స్‌కు ధీటుగా పోలీస్ స్కూల్స్‌ను తీర్చిదిద్దాలనీ ఇందుకు కావాల్సిన నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సామాజిక బాధ్యతగా ప్రైవేట్ కంపెనీలు పోలీస్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించాలని పిలుపునిచ్చారు. పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలనీ, ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజాకోణంలో సంస్కరణలు

(మొదటి పేజీ తరువాయి)

అమలులోకి వచ్చింది. రెవెన్యూ విభాగంలో ఏ సంస్కరణ చేపట్టినా, ఏ విధానపరమైన నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలోనే ఉండాలని సూచించారు. తొలిరోజు స్లాట్ బుకింగ్ అమలు ప్రజల నుంచి వస్తున్న స్పందనను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌పై ప్రజల్లో అవగాహన కలిగించాలని అధికారులకు సూచించారు. రిజిస్ట్రేషన్‌కు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించి క్యూలైన్లలో నిల్చునే పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు సమయాన్ని ఆదా చేసేందుకు పారదర్శక విధానాన్ని తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో క్యూ లైన్లకు గుడ్‌బై చెప్పే రోజులు వస్తాయనీ, దళారుల ప్రమేయం కూడా ఉండబోదన్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుండటం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్‌సైట్ రిజిస్ట్రేషన్.

## అంబేద్కర్ వర్సిటీలో మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి

**హైదరాబాద్,** మనం ప్రతినిధి: డా. బీఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో మహనీయుల జన్మదినోత్సవాలను పురస్కరించుకుని సామాజిక సాధికారత వారోత్సవాలు నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. ఘంటా చక్రపాణి వెల్లడించారు. విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 5 నుండి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, శుక్రవారం నుంచి సోమవారం వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే ఏప్రిల్ 11న ఉదయం మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి సందర్భంగా 'బీసీ కులగణన, సాధికారత' అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం, మధ్యాహ్నం డా. అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశీలి అనే అంశంపై మహిళా ప్రముఖులతో సదస్సు, సాయంత్రం సాహిత్య సమ్మేళనం, ఏప్రిల్ 12న డా. బీఆర్ అంబేద్కర్ అండ్ ఇంటర్ సెక్షనాలిటీస్' అనే అంశంపై సదస్సు, సాయంత్రం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ గ్లోబల్ అలుమిని మీట్ (అంతర్జాల సమావేశం), ఏప్రిల్ 13న ఉదయం రాజ్యాంగ పీఠిక పఠనం, ఏప్రిల్ 14న భారతరత్న డా.బీఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఉదయం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి, ఆ తర్వాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ స్మారకోపన్యాసంలో ముఖ్యవక్తగా డా.కత్తి పద్మారావు ఉపన్యాసం చేస్తారన్నారు.

# కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి అత్యంత ప్రమాదకారి

- **హైదరాబాద్‌ను బేస్‌మెంట్‌తో సహా కూల్చివేస్తడు?**
- **రేవంత్‌కు రోషం, పౌరుషం లేదు...**
- **కేటీఆర్ ఓ బచ్చా: ధర్మపురి అర్వింద్**
- **హెచ్‌సీయూ భూములను కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలి?**
- **తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం రాహుల్ వల్ల కాదన్న అర్వింద్**
- **కేటీఆర్ ఏం మాట్లాడతాడో ఆయనకే తెలియదని ఎద్దేవా**

**హైదరాబాద్,** మనం ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం రేవంత్ వల్లే కాదు? ఆయన బాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదన్నారు. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వం అనేది అంత ఈజీ కాదని... తెలంగాణలో బీజేపీ రావడం అనేది తమ చేతుల్లో ఉందని చెప్పారు. కేటీఆర్‌కు ఉన్నంత దమ్ము, ధైర్యం కూడా నీకు లేదని... నిన్ను జైల్లో వేసిన వారిని ఎందుకు జైలుకు పంపలేకపోతున్నావని రేవంత్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్‌కు రోషం, పౌరుషం లేదని అన్నారు. కేటీఆర్ ఓ బచ్చా అని... ఏం మాట్లాడతాడో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. హెచ్‌సీయూ భూములను కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలని సవాల్ విసిరారు. కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి అత్యంత ప్రమాదకారి అని... హైదరాబాద్‌ను బేస్ మెంట్‌తో సహా కూల్చివేయడం ఖాయమని అన్నారు.

# కేంద్ర కమిటీకి ప్రభుత్వ నివేదిక

**హైదరాబాద్,మనం బ్యూరో:** గత కొద్ది రోజులుగా తెలంగాణలో చర్చనీయాంశంగా మారిన కంచ గచ్చిబౌలి భూమి వివాదంపై సుప్రీం కోర్టు ఆదేశాలతో ఏర్పాటైన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ గురువారం ఆ భూములను పరిశీలించింది. కంచ గచ్చిబౌలిలోని సర్వే నం.25లో ఉన్న 400 ఎకరాల స్థలాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. అనంతరం 3 గంటల పాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. ఈ కమిటీలోని సభ్యులైన మాజీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ చంద్రప్రకాశ్ గోయల్, మాజీ మహారాష్ట్ర చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ సునీల్ లిమయే సీఎస్ శాంతికుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీజీఐఐసీ ఎండి విష్ణువర్ధన్‌రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటు చేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీకి నివేదిక సమర్పించారు. ఆ స్థలంలోని వృక్ష సంపద, వన్యప్రాణుల పరిస్థితిని తెలుసుకున్నారు. ఆ భూములు డీమ్డ్ ఫారెస్ట్ కిందకు వస్తాయా? లేదా? అనే అంశంపై ఆరా తీసినట్లు సమాచారం. అలాగే, ఈ ప్రాంతంలో విభిన్న రకాల చెట్లు, జంతువులు, పక్షులు, పర్యావరణ వ్యవస్థ, జీవ వైవిధ్యం ఏర్పడిందనే విషయంతో పాటు ఇటీవల చెట్ల కూల్చివేతలు, క్లియరెన్స్ నియమనిబంధనలకు అనుగుణంగానే జరిగిందా? లేదా అనే అంశాలపై సైతం ఎంపవర్డ్ కమిటీ అధికారులతో ఆరా తీసినట్లు తెలిసింది. సుప్రీం కోర్టు కమిటీని కలిసేందుకు విద్యార్థులకు అవకాశం ఇవ్వలేదు. కాగా, సుమారు గంట పాటు హెచ్‌సీయూలో ఉన్న కమిటీ అక్కడి నుంచి జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రానికి వెళ్లి అక్కడే హెచ్‌సీయూ విద్యార్థులు ఐదుగురిని అక్కడికి వచ్చి కలిసి తమ అభిప్రాయాలు చెప్పాలని కమిటీకి సూచించింది. ఈ నేపథ్యంలో కమిటీ సభ్యులు బస చేసిన తాజ్ కృష్ణ హోటల్‌కు మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం వెళ్లింది. అలాగే, ఎంపీ ఈటల రాజేందర్ కూడా ఎంపవర్డ్ కమిటీని కలిసి హెచ్‌సియూ భూముల్లో చేపట్టిన అభివృద్ధి పనుల కారణంగా జరిగిన పర్యావరణ విధ్వంసంపై వివరాలు అందజేశారు. ఈ సందర్భంగా భూముల వ్యవహారంలో డాక్యుమెంట్లు, విజువల్స్‌తో కూడిన నివేదికను అందజేసింది. ఇదిలా ఉండగా, ఈ కమిటీ చేసిన అధ్యయనం ఆధారంగా వాస్తవాలతో కూడిన నివేదికను ఈనెల 16న సుప్రీం అందజేయనుంది.

# వరిధాన్యం కొనుగోలుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల ఏప్రిల్ 10 మనం ప్రతినిధిః రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 321 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఎ రకం ధాన్యానికి2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నబియ్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని,ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలునిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈసారి 3 లక్షల 41 వేల 795 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, స్థానిక అవసరాలు, విత్తనాలు, రైస్ మిల్లర్ల కొనుగోలు పోను పౌర సరఫరాల సంస్థ ద్వారా 3 లక్షల 31 వేల 395 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఐ.కె.పి. సంఘాల ద్వారా 194,మెప్మా ద్వారా 6 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 121కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో 82 లక్షల 98 వేల 375 గోనె సంచులుఅవసరం కాగా ప్రస్తుతం అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని, మిగిలినవి త్వరలో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు కలిగిన అర్హులైన లబ్దిదారులకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2 లక్షల 19 వేల 106 రేషన్ కార్డులు ఉన్నాయని, 4 వేల 143 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ కొరకు కేటాయించగా ఇప్పటి వరకు 82.05 శాతంతో 3 వేల 400 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సన్నబియ్యంను విక్రయించడం, కొనుగోలు చేయడం చేయరాదని, రేషన్కార్డులు వారికి వచ్చిన సన్నబియ్యంను విక్రయించినట్లయితే సంబంధిత రేషన్కార్డు రద్దు చేయడమే కాకుండా తెలంగాణ ప్రజాపంపిణీవ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వుల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు తమ పరిధిలోని అర్హులైన రేషన్కార్డులకు సన్నబియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్స్ రద్దు చేయడమేకాకుండా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలపై సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన, వినియోగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ విత్తనాల రవాణాను నియంత్రించేందుకు సరిహద్దులలోని చెకోపోస్టుల వద్ద విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలనుఅరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**రంగారెడ్డి, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః** హనుమాన్ శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హనుమాన్ యువసేన అధ్యక్షుడు బోల్గం యశ్పాల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ లో హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర పోస్టర్ ను నిర్వాహకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బోల్గం యశ్పాల్ గౌడ్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 12వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు పూజా కార్యక్రమం 6 గంటలకు హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు. శోభాయాత్ర బాలాజీ నగర్ కాలనీ నుండి మోహన్ నగర్ చౌరస్తా మీదుగా కొత్తపేట గ్రామం హరిజన్ బస్తి, ఓల్ మారుతి నగర్ చౌరస్తా, జైన్ మందర్, హనుమాన్ టెంపుల్, బాబు కాంప్లెక్స్, చైతన్యపురి రామాలయం వరకు కొనసాగుతుందన్నారు. ఈ శోభయాత్రలో యువకులు, మహిళలు, యువజన సంఘాలు, సీనియర్ సిటిజన్స్, కాలనీ సంక్షేమ సంఘాలు అధిక సంఖ్యలో విచ్చేసి శోభయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, వినోద్ కుమార్, వెంకటేష్, సంప్రీత్, విష్ణు, భావన్, వరుణ్ తరుణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**చేవెళ్ల, ఏప్రిల్ 10(మనం న్యూస్ ):** ఈనెల 12న చేవెళ్ల పట్టణంలో నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్రకు హిందువులు పెద్ద ఎత్తున తరలిరావాలని డీలర్ మైపాల్ రెడ్డి కోరారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు .ఈ కార్యక్రమానికి హాజరైన డీలర్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నిష్ఠతో ధర్మం కోసం పనిచేయాలని హిందూ సంఘటితం కోసం నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్రలో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ శక్తిని చాటాలన్నారు . పేద, ధనిక, నిమ్న, అగ్రవర్ణాల భేదం లేకుండా హిందువులంతా సంఘటితమై నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు పలువుట నరసింహారెడ్డి, కురువ నరసింహులు, అల్లం అనిల్, నరసింహులు, రుక్కాయ, రాములు, సత్తయ్య, లింగం గౌడ్, మున్నూరు శ్రీకాంత్, కందికొండమహేందర్, బేకరీ శ్రీకాంత్, తాటికొండ కర్ణాకర్, శ్రీకాంత్ (చింటు) నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందటమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**తుర్కయంజాల్, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః** అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించటమే, ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని పరిణయ ఫంక్షన్ హాల్ లో పురపాలక సంఘ పరిధిలోని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలు పేద ప్రజలకు చేరాలని, అర్హులందరిని ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, గృహ జ్యోతి, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక కొరకు వార్డువారిగా, వార్డు అధికారి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇతర అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఒక వార్డులో ప్రభుత్వ పథకాలు అమలు చేయు బాధ్యత వార్డు అధికారిది అన్నారు. లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు. పురపాలక సంఘ పరిధిలోని కోహెడ వార్డులో, నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఎండాకాలం అయిపోయేంత వరకు నీటి కొరత లేకుండా చూడాలని పురపరిధిలోని హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ ట్యాంక్ లలో నీటి సామర్థ్యాన్ని పెంచాలని, అధికారులను ఆదేశించారు. మౌళిక వసతులైన త్రాగునీరు, రోడ్ల డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం ప్రజలందరికీ కల్పించాలని ఆదేశించారు. ఇది ప్రజా పాలనలో ప్రభుత్వ పథకం ప్రతి ఇంటికి చేరాలని, ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ సుదర్శన్ రెడ్డి, ఆర్ఐ ఎండి నిజాం, డిపిఓ అధికారి దినేష్, హెచ్ఎండబ్ల్యూఎస్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, వైద్య అధికారులు పురపాలక అన్ని విభాగ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, టిపిసిసి సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ , మాజీ వైస్ చైర్మన్ గుంతపల్లి హరిత ధనరాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య, మాజీ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, కంబాలపల్లి ధనరాజ్, మెతరి అనురాధా దర్శన్ నారని కవిత శేఖర్ గౌడ్, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, బండారి బాలరాజు, కొండ్రు మల్లేష్, గుండా భాగ్యమ్మ ధనరాజ్, నాయకులు సామా భీమారెడ్డి, బొక్క వంశీధర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసు ప్రారంభం



**రంగారెడ్డి, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః** కుంట్లూరు నుంచి జేబీఎస్ వరకు నూతన బస్ ప్రారంభించడం పట్ల నాగోల్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు పంగా శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. కుంట్లూరు జేబీఎస్ బస్ నడిపించాలని కోరుతూ మార్చి 24వ తేదీన శ్రీకాంత్, చరణ్ రెడ్డిలు బండ్లగూడ బస్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లుకి వినతి పత్రాన్ని సమర్పించారు. వారి వినతి మేరకు గురువారం నూతన బస్సును 90ఆ/కే కుంట్లూర్ నుంచి జేబీఎస్ బస్ స్టేషన్ వరకు నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యెల్ల పంతుల చంద్రశేఖర్, కాలం శెట్టి లయ, ఎడ్ల రాజేష్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉస్మానియా అరుణతార, యువ మేధావి కామ్రేడ్ జార్జిరెడ్డి

- 53వ వర్ధంతి మహాసభలను విజయవంతం చేయాలి
- చేవెళ్లలో జార్జి రెడ్డి మహా సభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**చేవెళ్ల , ఏప్రిల్ 10(మనం న్యూస్):** ఉస్మానియా అరుణతార , యువ మేధావి కామ్రేడ్ జార్జి రెడ్డి స్ఫూర్తితో విద్యారంగంలో మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలని పి. డి. ఎస్. యూ జిల్లా కార్యదర్శి కానాపురం రాజేష్ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా 10 నుండి 14 వరకు సభలు నిర్వహించి విజయవంతం చేయాలని పిడిఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జార్జి రెడ్డి వర్ధంతి మహా సభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆహారం దుస్తులు వైద్యం విద్య అందరికీ అందాలనేదే జార్జిరెడ్డి ఆకాంక్ష అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్, గుండాల దాడులకు వ్యతిరేకంగా జార్జి రెడ్డి గళం విప్పి పోరాడిన విద్యార్థి నాయకుడన్నారు. ఉస్మానియా విద్యార్థి సంఘంతో మొదలైనా జార్జి రెడ్డి విప్లవం పిడిఎస్ గా నిర్మితమై, జార్జి రెడ్డి మరణానంతరం అది పిడిఎస్ యూ గా మారిందని వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు అశోక్, మండల కార్యదర్శి అశోక్ , తదితరులున్నారు .

## భక్తిశ్రద్ధలతో మహాలక్ష్మి యాగం



**రంగారెడ్డి, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః** ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో గత నాలుగు రోజులుగా శ్రీ మహాలక్ష్మి యాగం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా బుధవారం ప్రాణవేష్టి యజ్ఞం లోకంలో పాడిపంటల సమృద్ధి కోసం శ్రీ లక్ష్మీనారాయణ లక్ష తులసి అర్చనలు ప్రధాన యాగశాలలో శ్రీ మహాలక్ష్మి యాగ నిత్య పూర్ణాహుతి శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం తదితర కార్యక్రమాలు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణం మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ త్రిదండి శ్రీ అహోబిల రామానుజర స్వామి, పలువురు స్వాములు భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారు

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిట్టింగ్ అభ్యర్థిని కూడా గెలిపించలేకపోయారు
- తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే
- ఎమ్మెల్సీ గోదావరి అంజిరెడ్డి



**సంగారెడ్డి, ఏప్రిల్ 10 మనం న్యూస్ ప్రతినిధిః** తెలంగాణ రాష్ట్ర ప్రజలు గడచిన 15 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ పాలన లో పూర్తి విశ్వాసాన్ని కోల్పోయారని ఎమ్మెల్సీ గోదావరి అంజిరెడ్డి అన్నారు. గురువారం నాడు సంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ . రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం ఎన్ని సీట్లకే పరిమితం కావడం వారి అసమర్థతకు నిదర్శనమని రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసిన ఎక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించలేక పోయిందని అన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిట్టింగ్ అభ్యర్థిని కూడా గెలిపించుకోలేని పరిస్థితి కాంగ్రెస్ పార్టీ తయారైందని ఆయన అన్నారు ఇన్ని పరాజయాలు తర్వాత తన నాయకత్వాన్ని నైపుణ్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి బీజేపీపై విమర్శలు చేయడం తగదని అన్నారు. బిజెపి అభివృద్ధి దిశగా నడుస్తున్న విశ్వపూరిత ప్రభుత్వం తెలంగాణలో బిజెపిపై ప్రజల మద్దతు రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. భవిష్యత్తు తెలంగాణ బిజెపి దే ప్రజలు గత పది ఏళ్లలో బిజెపి పాలనలో దేశ అభివృద్ధి చూశారని తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిజెపికి పూర్తి మద్దతు ఇవ్వడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే రాజశేఖర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంకట్ నర్సింహారెడ్డి మల్లికార్జున్ పార్టీ మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ మీనా గౌడ్, యువ మోర్చా ప్రెసిడెంట్ ప్రవీణ్ జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ పట్టణ అధ్యక్షుడు ద్వారక రవి తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు

- సెక్షన్ 164 అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ



**తుర్కయంజాల్, ఏప్రిల్ 10( మనం న్యూస్)ః** ఇరు వర్గాల ఘర్షణతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నటువంటి కమ్మగూడలోని, తుర్కయంజాల్ రెవెన్యూ సర్వే నెంబర్లు 240 లోని 10.09 ఎకరాల భూమికి సెక్షన్ 164 బిఎన్ఎస్ఎస్ ఉత్తర్వులను ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కె. అనంత్ రెడ్డి, జారీ చేసినట్లు అబ్దుల్లాపూర్ మెట్ తహశీల్దార్ సుదర్శన్ రెడ్డి, ప్రకటించారు. గురువారం కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సర్వే నెంబర్లు 240, 241, 242లోని 10.09 ఎకరాల భూమి తమదంటే తమదేనని ఇరు వర్గాలు వరుసగా గొడవలకు దిగుతుండటం, బుధవారం జరిగిన సంఘటనతో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పినట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి చోటు చేసుకునే ప్రమాదం పొంచి ఉండటంతో, శాంతి భద్రతల పరిరక్షణకై, ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పాట్లు, భూమి యజమానులతో పాటు, కోర్టు నుంచి ఆర్డర్ పొందిన వారు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదని హెచ్చరించారు. దీన్ని ఉల్లఘించిన వారిపై చట్టరిత్యా చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# జైభీమ్ ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**రంగారెడ్డి ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః** అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎల్బీ నగర్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు జరుగు జై భీమ్ ర్యాలీ పోస్టర్ ను నాగోల్ లోని ఉప్పల క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్, పర్యాటక శాఖ రాష్ట్ర మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆవిష్కరించారు.ఈ సందర్భగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీ నీ ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ప్రపంచ మేధావి, సామాజిక, రాజకీయ విప్లవకారుడు, మానవ హక్కుల ప్రదాత, మహోన్నత రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రి, కుల నిర్మూలన సిద్ధాంతకర్త , స్వేచ్ఛ, సమానత్వం, సమ సమాజ స్వాప్నికుడు బాబాసాహెబ్ డా.బీ.ఆర్.అంబేడ్కర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క మహేష్ మాదిగ, జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం కొటేష్ మాదిగ, జేఏసీ రాష్ట్ర నాయకులు మేడి ప్రసాద్ మాదిగ, జేఏసీ యువజన రాష్ట్ర నాయకులు కొత్తపల్లి అన్వేష్ మాదిగ, జేఏసీ యువజన రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లో వోల్టేజీ సమస్యను తీర్చండి



**గండిపేట, ఏప్రిల్ 10(మనంన్యూస్)ః** లోవోల్టేజి సమస్యను పరిష్కరించాలని మణికొండ మున్సిపాలిటి శివాజీనగర్ కాలనీ 41వ వార్డులోని సభ్యులు మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్ ఎఈని కోరారు. ఈసందర్భంగా వినతిపత్రాన్ని అందజేసి సమస్యను వివరించారు. ట్రాన్స్ఫార్మర్ 100కేవీ నుంచి 160కేవీ మార్చాలన్నారు. వైర్లు లూస్ అవ్వడంతో గాలి వీచినప్పుడు తెగిపోయి విద్యుత్ అంతరాయం కలుగుతుందని, అంతేకాకుండా వైర్లు తెగి కింద పడిపోవడంతో దారి వెంట వెళ్లే వారు విద్యుత్ ప్రమాదానికి గురయ్యే ప్రమాదం ఉందని ఎఈకి వివరించారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట వార్డు అధ్యక్షులు రమేష్, చైర్మన్ దేవేందర్, వైస్ చైర్మన్ కుమార్, శ్రీనివాస్, జగయ్య, జైరాం, రాజు, ప్రభులున్నారు.

# చలివేంద్రం దాహార్తిని తీరుస్తుంది

- బిళ్ళకంటి కిరణ్ గుప్తా



**రంగారెడ్డి, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః** చలివేంద్రం పాదాచారుల, వాహనదారుల దాహార్తిని తీరుస్తుందని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బిల్లు కంటి కిరణ్ గుప్తా అన్నారు. గురువారం ఆర్యవైశ్య సంఘం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాలాపూర్ క్రాస్ రోడ్స్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిదిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఉపయోగర్థం చలివేంద్రం ను ప్రారంభమించడం జరిగింది అని అన్నారు. మీర్పేట్ ఇన్స్పెక్టర్, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు దుద్దెళ్ల రమాదేవి , అదనపు కోశాధికారి తేరెట్ పల్లి శ్రీనివాస్ గుప్త, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ల శ్రీనివాస్ గుప్త , దేవస్థానం ప్రధాన కార్యదర్శి ఇరువెంటి సురేష్ గుప్త, దేవస్థానం కోశాధికారి గందె వెంకటేశ్వర్లు గుప్త , మీర్పేట్ ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు గందె వనజ, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మాజేటి మురళీధర్ గుప్త, బాల జంగయ్య గుప్త , మీర్పేట్ ఆర్యవైశ్య సంఘం కోర్ కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు .

# బీజేపీ పల్లెకు పోదాం కార్యక్రమం



**గండిపేట, ఏప్రిల్ 10(మనంన్యూస్)ః** బీజేపీ దేశ వ్యాప్తంగా వక్ఫ్ బిల్లుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పల్లెకు పోదాం కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా మణికొండ మున్సిపాటిలిలోని 13,14, 15,16వార్డులలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆన్నమ్మార్గడ్, మున్సిపాలిటి మాజీ వైస్ చైర్మన్ కొండకళానరేందర్ల ఆధ్వర్యంలో గావ్చలో బస్తీ కార్యక్రమం నిర్వహించారు. వక్ఫ్ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి జరగనున్న మేలుతో పాటు భవిష్యత్ లో జరగనున్న ప్రయోజనాలు వివరించారు. బీజేపీ నేతలు గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న ప్రతి బస్తీల్లో పర్యటించి వారికి అవగాహన కల్పించారు. వక్ఫ్ సవరణ బిల్లుతో ప్రయోజనాలే తప్ప నష్టాలేమీ లేవని ప్రజలకు వివరించే ప్రయత్నాన్ని కమలనాధులు చేపట్టారు. అలాగే వార్డుల్లోని సమస్యలను కూడా తెలుసుకున్నారు. వార్డుల్లోని దవాఖానల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు బి రవి కాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, మాజీ ఎంపిటిసి ఎం రాఘవరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఏ అనిత దేవి, మాజీ కౌన్సిలర్ వందన నాగేష్, ఆప్షన్ నెంబర్ జై . లక్ష్మి, సిహెచ్. ఇందిరా, పి. సత్యనారాయణ, శంకర్ సింగ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు జీ. వినోద్, వినోద్, ఏ. రాములు, ఆనంద్ రావు, బస్తీ దావాఖాన సిబ్బంది, యాదమ్మ, దీపిక, రంజిత, సుశీల, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విచిత్రం!

వాళ్ళు ఎప్పుడూ అంతే అబ్బా
యుద్ధం లేనిదే పొద్దు గడవదు
పొద్దున్నే లేస్తే ముద్ద దిగదు!
కయ్యానికి కాలు దువ్వే వారి
కాళ్లకు కత్తులు కడతారు
గెలుపు ఎవరిదైనా కత్తి మాత్రం వాళ్లదే!
ఆదిపత్యం ఒకటే కాదు
వారికి అహంకారం కూడా ఆకాశమంత
ఎవరు స్వేచ్ఛగా ప్రశాంతంగా
తలెత్తుకుని తిరిగినా
వైట్ హౌస్ కు నిద్ర పట్టదు!
మన అవసరాన్నో మన బలహీనతనో
పసిగట్టి దోస్తానం చేస్తుంది!
వలలో పడ్డామా
దుఃఖం వెన్నంటి ప్రవహిస్తుంది
ప్రపంచాన్ని స్మశానం చేసి
భస్మ సింహాసనం మీద
రాజ్యమేలాలనుకోవడం
వారి చివరి స్వప్నం!
అంత పెద్ద ప్రజాస్వామ్య దేశం
పిచ్చివాడికి రాయిచ్చి
అద్దాల మేడలో నివసించడం
మనం చూస్తున్న ఈ కాలపు విచిత్రం!!

**- కోట్ల వెంకటేశ్వర రెడ్డి**
9440233261

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**
**- ఎడిటర్**


# సామాజిక విప్లవ 'జ్యోతిపూలే'



పందొమ్మిదవ శతాబ్దపు గొప్ప సంఘసంస్కర్తల్లో అగ్రణ్యుడు మహాత్మ జ్యోతిరావు పూలే. ఆ రోజుల్లో అట్టడుగు కులాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చదువు లేదు. మహిళలు సైతం చదువుకు నోచుకోక సామాజిక బంధనంలో ఇరుక్కున్నారు. బ్రాహ్మణ, అగ్రవర్ణ ఆధిపత్య కులాలే విద్యనభ్యసించేవారు. అలాంటి యుగంలో జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో 1827, ఏప్రిల్ 11న వెనుకబడిన మాలి కులంలో జన్మించారు. 1841లో పుణెలోని మిషన్ పాఠశాలలో విద్యనభ్యసించాడు.శివాజీ, జార్జ్ వాషింగ్టన్‌ల జీవిత విశేషాలు, తామస్ పెయిన్ రాసిన 'రైట్స్ ఆఫ్ మ్యాన్' అనే పుస్తకం ఆయనను ఎంతగానో ప్రభావితం చేశాయి. 1848లో పూలే స్నేహితుని వివాహ సందర్భంలో సనాతన బ్రాహ్మణులచే పరాభవించబడ్డాడు. ఈ సంఘటన ఆయన జీవితాన్ని మార్చింది. అప్పటి నుంచి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని సంకల్పించాడు. ఆ వర్గాలకు చదువు అందించడం ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మాడు. అతని భార్య సావిత్రి బాయి సహకారంతో బాలికలు, స్త్రీల విద్య వ్యాప్తికి కృషి చేశాడు. మొదట1848లో బాలికల పాఠశాలలు ఏర్పాటుచేశారు. తన భార్యకు విద్య నేర్పించి ఉపాధ్యాయురాలుగా మలిచాడు. ఆమె అనాడు మహిళలకు విద్య నేర్పించి దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా నిలిచింది. నిచ్చేన మెట్ల కుల వ్యవస్థలో దాగివున్నా మర్మాన్ని శోధించడానికి 1873లో 'సత్యశోధక సమాజాన్ని' స్థాపించాడు. ఈ సంస్థ ద్వారా అట్టడుగు కులాల సామాజిక, సాంస్కృతిక చరిత్రను వివరించాడు. తద్వారా వారిలోని మానసిక బానిసత్వాన్ని తొలగించి, సామాజిక చైతన్యానికి శ్రీకారం చుట్టాడు. ఇదీ భారతదేశంలో తొలి సంస్కరణోద్యమం.

**అసమానతలపై పోరు**

బాల్య వివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపారు. వితంతు పునర్వివాహల కోసం కృషి చేశారు. వితంతువులకు జన్మించిన పిల్లల కొరకు ఒక శరణాలయాన్ని స్థాపించాడు. పూలే దంపతులు వాళ్లకి పురుళ్లు పోసి కన్న బిడ్డల వలె సాకారు. అందులోని ఒక అనాధ బాలున్ని పెంచుకున్నారు. పురోహితులు లేని పెళ్లిళ్లు జరిపి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాడు. మద్యపానాన్ని ప్రోత్సహించే ప్రభుత్వ విధానాన్ని నిరసించాడు.1880 లో అప్పటి బ్రిటిష్ గవర్నరు జనరల్ లార్డ్ లిట్టన్ పూనా వచ్చినప్పుడు పేద ప్రజల పన్నుల డబ్బుని వారి విద్యాబోధనకి ఖర్చుచేయా లని డిమాండ్ చేశాడు. అంతేకాకుండా ప్రతి కులానికీ జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వానికి సూచించాడు. అంటే సాంఘిక అసమానతలకీ, అవకాశాల లేమికి రిజర్వేషన్లు అవసరమని ఆనాడే గ్రహించిన గొప్ప మేధావి. భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించి తొలి దార్శనికుడు పూలే. ఆయన ఆలోచనలకు 'గులాంగిరి' అద్దం పడుతుంది. మానసిక బానిసత్వం నుంచి అట్టడుగు కులాలను విముక్తి చేయాలనే ఉద్దేశంతో 'తృతీయ రత్న' అనే నాటకాన్ని ముద్రించి పంచిపెట్టాడు. ఇందులో కాలం చెల్లిన కట్టుబాట్లు, మూఢాచారాలను దూషించాడు.1888 మే 11న 'మహాత్మా' బిరుదును ప్రజలచేత పొందాడు. ఈ దేశంలో నిజమైన మహాత్ముడు పూలేనే. ఆయన 1890 నవంబర్ 28న తుది శ్వాస విడిచారు. భారతదేశంలో మొట్ట మొదట చదువు అనే ఆయుధాన్ని అట్టడుగు వర్గాలకు పంచి, సంఘసంస్కర్తలుగా నిలిచిన సామాజిక విప్లవ జ్యోతులు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు. కానీ చరిత్రలో వీరికి సరైన గుర్తింపు లభించలేదు. ఇటీవల ఈ దంపతులకు భారతరత్న అవార్డు ఇవ్వాలని మహారాష్ట్ర ప్రభుత్వం తీర్మానించడం అభినందనీయం. తెలంగాణ ప్రభుత్వం గతేడాది ప్రగతి భవన్‌గా ఉన్న సీఎం క్యాంపు కార్యాలయాన్ని 'మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్'గా మార్చారు. ఇదీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికగా నిలిచింది.



**పూలే స్ఫూర్తి కొనసాగింపు**

ఈ దేశంలో మొట్టమొదట అట్టడుగు, అణగారిన వర్గాల విముక్తికి జీవితకాలం పోరాటం చేసిన వ్యక్తి పూలే. మనందరికీ మానవ హక్కులు కల్పించిన మహాత్ముడు. సామాజిక సమానత్వం కోసం యుద్ధం చేసిన వైతాళికుడు. సమాజాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసిన తొలి సామాజిక తత్వవేత్త. అయినా నేటికి ఆయన పరిచయం అంతంత మాత్రమే. సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన మేధావి డా. బి.ఆర్.అంబేద్కర్ గారు తన గురువుగా పూలేను ప్రకటించుకున్నాడు. ఆయన ఆశయాలను రాజ్యాంగంలో ఇమిడింపచేశాడు. మరి నేడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ఎందరు నడుస్తున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆనాడు పూలే దంపతులు పిల్లలు కనకుండా తమ జీవితాలను త్యాగం చేసి మనందరి పిల్లలకు వెలుగునిచ్చారు. ఈ దేశంలోని మహిళల, బాలికల చదువుకు పునాది వేశారు. పూలే నిచ్చేన మెట్ల కుల వ్యవస్థను కూల్చే ప్రయత్నం చేశాడు. ఆయన సామాజిక, రాజకీయ పోరాటం,తాత్విక ఆలోచన విముక్తి కోరుకునే ప్రతి ఒక్కరికి ప్రేరణ కావాలి.'కడపటి వాడే ఈ దేశ మొట్టమొదట పాలకుడు' అని మరుగున పడిన సత్యాన్ని బోధించిన తొలి వ్యక్తి పూలే. అనగా నేడు ఊరు బయట ఉన్న మాదిగలే ఒకప్పుడు ఈ దేశాన్ని పరిపాలించిన మహారాజులని అర్థం. ఈ సత్యాన్ని ఐదేళ్ల క్రితం తెలంగాణ రాష్ట్రంలో 'దళిత శక్తి ప్రోగ్రాం' ద్వారా డాక్టర్ విశారదన్ మహారాజ్ గారు మాదిగ కాలనీలలో అయిదు వేల కిలోమీటర్ల పాదయాత్రతో పరిచయం చేసాడు. తద్వారా వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించి పూలే వారసత్వాన్ని కొనసాగించారు.

ఇటీవల విశారదన్ మహారాజు గారి చొరవతోనే సామాజిక న్యాయం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కుల మరియు రాజ్యాధికార సాధన జేఏసీ ఏర్పడింది. ఇది తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలను ఏకం చేస్తూ అంబేద్కర్, పూలే పోరాట కొనసాగింపుగా తమ రాజ్యం కోసం ముందుకుసాగనుంది. ఇలా మరెన్నో వేదికల ద్వారా పూలే ఆలోచన విధానం విశ్వవ్యాప్తం కావాలి. ప్రభుత్వాల సైతం పూలే స్ఫూర్తిని కొనసాగించాలి. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల బీసీలకు స్థానిక సంస్థల్లో మరియు విద్య, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభలో బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. ఇది సాకరమైతే వెనకబడిన వర్గాల అభివృద్ధికి పునాది పడనుంది. ఇది పూలే ఆశయ సాధనలో గొప్ప ముందడుగు. ఇప్పటికీ మెజార్టీ కులాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ స్రవంతికి దూరంగానే ఉన్నాయి. రాజ్యాంగానుసారం వారి అభివృద్ధికి మరింత కృషి జరగాలి. అప్పుడే సమసమాజ స్థాపన జరుగుతుంది.

**(ఏప్రిల్ 11న జ్యోతిరావు పూలే జయంతి)**

**- సంపతి రమేష్ మహారాజ్**
7989579428

# చరిత్ర మరువని మారణ హోమం జలియన్ వాలాభాగ్




జలియన్ వాలాభాగ్ భారత దేశ చరిత్రను రక్తంతో లిఖించ బడిన ప్రాంతం. చరిత్ర మరువని సత్యం. నేటికి అక్కడి గోడలపై ఉన్న బుల్లెట్ల గుర్తులు, భారత ప్రజల రక్తపు మరకలు జనరల్ డయ్యర్ సృష్టించిన మారణ హోమానికి సజీవ సాక్ష్యాలు.ఇంతకీ జలియన్ వాలాభాగ్ ఘటనకు ముందు ఏం జరిగింది? అందుకు దారి తీసిన పరిస్థితులు ఏంటి? వాటి పూర్వాపరాలను ఇక్కడ తెలుసుకుందాం.

బ్రిటిష్ ఇండియాలో మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో డిఫెన్స్ యాక్ట్ ఆఫ్ ఇండియా-1917 చట్టం అమల్లో ఉంది. ఈ చట్టం ప్రకారం అనుమానం ఉన్న ఎవరినైనా అరెస్ట్ చెయ్యొచ్చు. ఎంత కాలమైనా నిర్బంధించవచ్చు. విచారణ ఉండదు. యుద్ధం అనంతరం ఈ చట్టాన్ని కొనసాగించాలా? వద్దా? అనే విషయం పైన బ్రిటిష్ ప్రభుత్వం జస్టిస్ సిడ్నీ రౌలత్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. భారత్ లో జాతీయోధ్యమాన్ని ఉక్కుపాదంతో అణచి వేయడానికి జస్టిస్ రౌలాత్ ఈ చట్టాన్ని సమర్థించాడు.

దీనికి కొనసాగింపుగా జస్టిస్ సిడ్నీ రౌలత్ ఒక బిల్లుని రూపొందించాడు. ఈ బిల్లుని 1919 మార్చి 10 న ఇంపీరియల్ శాసన మండలిలో భారతీయ సభ్యులు వ్యతిరేకిస్తున్న, ఇంగ్లీష్ సభ్యుల ఆమోదంతో ఈ బిల్లు చట్టంగా మారింది. రౌలత్ పేరున ఈ చట్టాన్ని రౌలత్ చట్టంగా పిలుస్తున్నాం కానీ ఈ చట్టం అసలు పేరు అనర్కికల్ అండ్ రెవల్యూషనరీ క్రైమ్స్ యాక్ట్. 1917 లో మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో రూపొందించిన భారత రక్షణ చట్టానికి కొనసాగింపుగా ఈ రౌలత్ చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ఏ వారెంట్ లేకుండా వ్యక్తులని అరెస్ట్ చెయ్యవచ్చు. ఒక వ్యక్తిని ఎలాంటి విచారణ లేకుండా 2 సంవత్సరాల వరకు జైల్లో నిర్బంధించవచ్చు.

1919 ఏప్రిల్ 06 న గాంధీజీ రౌలత్ చట్టాన్ని నల్ల చట్టంగా పేర్కొంటూ దేశ వ్యాప్త సమ్మెకి పిలుపునిచ్చారు. ఇదే సమయంలో ఈ చట్టం వల్ల బెంగాల్, పంజాబ్‌లలో బాగా అలజడులు రేగాయి. ఈ అలజడులకి మూలాలు రష్యలోని బోల్విక్ విప్లవకారులకి, జర్మనీ తిరుగుబాటు దారులకి, భారత విప్లవకారులకి ఏదో సంబంధం ఉందని, వీళ్ళ సహకారంతో భారత్ లో పెద్ద తిరుగుబాటు జరగబోతోంది అని నిఘా వర్గాలు బ్రిటిష్ ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. నిఘా వర్గాల



సూచన మేరకు ఆ తిరుగుబాటు మే నెలలో జరగబోతోంది. అప్పుడే ఎందుకు జరగబోతోంది అంటే మే నెలలో ఎండలు ఎక్కువ కనుక సైన్యంలోని ఉన్నతాధికారులు సేద తీరడానికి హిల్ స్టేషన్స్ కి వెళతారు.

ఆ సమయంలోనే తిరుగుబాటు జరగబోతోంది అని నిఘా వర్గాల సూచన. దీనితో బ్రిటిష్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అది ఏప్రిల్ మాసం. బ్రిటిష్ ప్రభుత్వం అనుకొన్న తిరుగుబాటు ఇంకొన్ని రోజుల్లో వచ్చే అవకాశం ఉంది. గద్దర్ పార్టీ లాంటి ఆక్టివిటీస్ మళ్ళీ పంజాబ్ లో వచ్చే అవకాశం ఉంది అని బ్రిటిష్ ప్రభుత్వం అనుమాన పడింది. దీనితో ఏప్రిల్ లోనే కఠినమైన చర్యలకి దిగింది బ్రిటిష్ ప్రభుత్వం. ఆ చర్యే జలియన్ వాలాభాగ్ ఉదంతం.

సత్యపాల్, సైపుద్దీన్ కిచ్లు వీళ్ళు అమృత్సర్ లో స్థానిక నాయకులు. వీళ్ళు గాంధీని అనుసరిస్తూ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. వీరిని ప్రభుత్వం అరెస్ట్ చేసి, ఎక్కడ నిర్బంధించారో తెలియదు. అప్పటి పంజాబ్ గవర్నర్ జనరల్ ఓ డయ్యర్. ఇతను అమృత్సర్ రక్షణ బాధ్యతలని బ్రిటిష్ సైన్యంలో కల్నల్ ర్యాంక్ అధికారి అయిన రెజినాల్ ఎడ్వర్డ్ హ్యారి డయ్యర్ కు అప్పగించాడు. ఇతను అమృత్సర్ లో అలజడులు రేగకుండా కర్ఫ్యూ విధించాడు. అది 1919 ఏప్రిల్ 13 కాల భైశాఖీ పండుగ రోజున ఈ కర్ఫ్యూ గురించి తెలియని ప్రజలు అమృత్సర్ లోని జలియన్ వాలాభాగ్ లో శాంతియుతంగా సమావేశమయ్యారు. ఈ సమావేశ ప్రాంగణం చుట్టూ ఎత్తయిన గోడలతో కేవలం ఒక వైపు మాత్రమే ప్రవేశ ద్వారం కలదు. మధ్యలో బావి ఉంది.

ఈ సమావేశం అయిన ప్రజలలో ఒక వర్గం సత్యపాల్, సైపుద్దీన్ కిచ్లు అరెస్ట్ అయి ఎక్కడ ఉన్నారో తెలుసుకోవడానికి సమావేశం అయ్యారు. హన్సరాజ్ అనే యువకుడు తమ కార్యాచరణ ప్రణాళికను వివరిస్తూ ఉండగా జనరల్ డయ్యర్ తన సైన్యంతో దిగి ప్రజలని బయటకు రానీయకుండా ప్రవేశ ద్వారం వద్ద నిలబడ్డాడు. ప్రజలకు ఎలాంటి హెచ్చరిక చెయ్యకుండా సైన్యానికి తుపాకుల్లో బుల్లెట్లు అయిపోయే వరకు కాల్పులు ఆపరాదని ఆదేశించాడు. కల్నల్ ఆదేశాలను సిపాయిలు పాటిస్తూ ఏకబిగిన 10 నిముషాల పాటు 1650 రౌండ్ల కాల్పులు జరిపారు. కాల్పులు ఎందుకు జరుగుతున్నాయో తెలియని ప్రజలు ఎత్తయిన ఆ గోడలని ఎక్కలేక, ప్రవేశ ద్వారం వైపు రాలేక, అక్కడ ఉన్న బావిలోకి దూకైనా ప్రాణాలు రక్షించుకుందాం అని బావిలోకి దూకి ఊపిరి ఆడక చాలా మంది ప్రజలు చనిపోయారు. బయట ఉన్న వాళ్ళు తూటాలకి బలై పోయారు. మృతుల్లో పసిపిల్లలు, మహిళలు, వృద్ధులు ఎక్కువగా ఉన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం 379 మంది మరణించినట్లు, 1200 మందికి పైగా గాయపడ్డట్లు పేర్కొన్నారు. వాస్తవానికి 1000 మందికి పైగా మరణించారని అంచనా. గాయ పడిన వారికి చికిత్స చేసిన అమృత్సర్ లోని బ్రిటిష్ డాక్టర్ సివిల్ సర్జన్ అయిన డాక్టర్ స్మిత్ 1200 మంది దాక చనిపోయారు తాను కళ్ళారా చూశానని పేర్కొన్నాడు.

ఈ ఘటనపై బ్రిటిష్ ప్రభుత్వం హంటర్ కమీషన్ ను నియమించింది. కమీషన్ తన రిపోర్ట్ లో జలియన్ వాలాభాగ్ ఘటన పొరపాటు వల్ల జరిగింది అని పేర్కొంది. లండన్ లోని పెద్దల సభ అయిన హౌస్ ఆఫ్ లార్డ్స్ డయ్యర్ చర్యను సమర్థించింది. ఇంతటి మారణ హోమాన్ని సృష్టించిన జనరల్ డయ్యర్ ను బలవంతంగా పదవి నుంచి అయితే తొలగించారు కానీ ఎలాంటి శిక్ష విధంచబడలేదు. ఈ చర్య వలన రవీంద్రనాథ్ ఠాగూర్ తన సర్ నైట్ హుడ్ బిరుదును త్యజించాడు.

జలియన్ వాలాభాగ్ ఘటన అనుకోకుండా జరిగిన సంఘటన కాదు. నిఘా వర్గాల సూచనల మేరకు ఒక పథకం ప్రకారం జరిగింది. ఈ ఘటన వెనుక అప్పటి బ్రిటిష్ ప్రభుత్వ హస్తం ఉంది. ప్రభుత్వ అండ లేనిదే సైన్యంలో పని చేసే ఒక అధికారి అంత మంది అమాయకులైన ప్రజలను ఎలా హతమార్చగలిగాడు. ఈ ఘటన జరిగి 2025 ఏప్రిల్ 13 నాటికి 107 ఏళ్ళు పూర్తి కావస్తున్నాయి. కానీ నేటికీ ఈ ఘటనపై బ్రిటిష్ ప్రభుత్వం భారత్ కు అధికారికంగా క్షమాపణ చెప్పలేదు. గతంలో కొంతమంది బ్రిటిష్ నాయకులు 2013 లో డేవిడ్ కామెరూన్, 2019 లో థెరిస్సా మే ఈ ఘటపై విచారం వ్యక్తం చేశారు కానీ ఎవరు అధికారికంగా క్షమించమని భారత్ ని కోరలేదు.

**- కోనేటి నరేష్**
8499847863

# ఆరోగ్యానికి సహజ శక్తి విటమిన్ డి

మన దేశంలో విటమిన్ డి లోపం గణనీయంగా పెరిగిపోయింది. ప్రతి ఐదుగురిలో ఒకరికి ఈ ముఖ్యమైన పోషక పదార్థం తీవ్రంగా తక్కువ స్థాయిలో ఉంది. ఈ లోపం వల్ల ఆరోగ్య సమస్యలు పెద్ద సంఖ్యలో ప్రజల జీవనాన్ని ప్రభావితం చేస్తున్నా, దీని పట్ల అంతగా శ్రద్ధ చూపడం లేదు. విటమిన్ డి లోపం శరీరంలో ఎముకలు బలహీనపడేలా చేస్తుంది. అలసట, శరీర నొప్పులు, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు రావచ్చు. దీన్ని వదిలి పోతే, గుండె జబ్బులు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీయవచ్చు.

విటమిన్ డి శరీరానికి సహజంగా సూర్యకాంతి ద్వారా లభిస్తుంది. ఉదయం ప్రాథమిక గంటల్లో సూర్యకాంతిని శరీరం గ్రహిస్తే, దీనిని సహజంగా ఉత్పత్తి చేయగలదు. కానీ ఆధునిక జీవనశైలిలో ఎక్కువ సమయం ఇళ్లలో గడిపే పరిస్థితుల వల్ల ఈ సౌకర్యం కరువైంది. ముఖ్యంగా పట్టణాలలో సూర్యకాంతి అందని జీవనశైలి ఏర్పడింది. ఎత్తైన భవనాల్లో నివాసం, సన్‌స్క్రీన్ వాడకాలు, కాలుష్య ప్రభావం కూడా దీనికి కారణాలు.

ఆహారం ద్వారా కూడా కొంతమేరకు విటమిన్ డిని పొందవచ్చు. చేపలు, గుడ్లు, పాలు, వెన్న వంటి పదార్థాల్లో ఇది ఉంటుంది. అయితే మన దేశంలో శాకాహార ప్రాధాన్యం ఎక్కువగా ఉండటం వల్ల ఆహారంలో విటమిన్ డి అందే అవకాశాలు తగ్గిపోతున్నాయి. కొంతకాలంగా కొన్ని పాల ఉత్పత్తుల్లో, నూనెల్లో విటమిన్ డిని కలిపే ప్రయత్నాలు మొదలయ్యాయి. అయినా ఇవి పరిమిత ప్రాంతాల్లోనే ఉన్నందున అందరికీ లభించడం కష్టమే.

ఈ విటమిన్ లోపాన్ని గుర్తించేందుకు అవసరమైన పరీక్షలు చాలా మందికి అందుబాటులో లేవు. వాటి ధరలు పెరిగిపోవడం, అందుబాటులో ఉన్న సప్లిమెంట్లపై ఎక్కువ ధరలతో పాటు జీఎస్టీ భారం ఉండడం వల్ల మధ్యతరగతి, పేదవర్గాలకు ఇది భారంగా మారుతోంది. ఇది కేవలం ఆరోగ్య సమస్యే కాదు, కుటుంబానికి ఆర్థికంగా కూడ భారమవుతోంది.

ఇటీవల జరిగిన కొన్ని పరిశోధనల్లో తూర్పు భారతదేశంలో విటమిన్ డి లోపం అత్యధికంగా ఉన్నట్లు తేలింది. కొన్ని ప్రాంతాల్లో ఇది నలభై




శాతానికి మించి ఉండటం ఆందోళన కలిగించే విషయం. ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే దేశస్థాయి అవగాహన కార్యక్రమాలు అవసరం. చిన్న పిల్లలు, గర్భిణులు, వృద్ధులు వంటి వర్గాలకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. ప్రతీ ఇంటికి ఉదయపు సూర్యకాంతి తాకేలా చేసే జీవనపద్ధతులు కూడా అవసరం.

భారతదేశంలో విటమిన్ డి లోపం పెరుగుతున్నప్పటికీ, ఇది నివారించదగిన సమస్య. దేశవ్యాప్తంగా ఈ అంశంపై అవగాహన పెంచే అవసరం ఉంది. ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకున్నాయి. ఆరోగ్యశాఖ నూతన పోషకాహార విధానాలు ప్రవేశపెట్టింది, ఇందులో విటమిన్ డి యుక్త ఆహారాలుగా కలిపేందుకు బిస్కెట్లు, పాలు, నూనెలు మొదలైన వాటిలో విటమిన్ డి మిశ్రమం చేయడం ప్రారంభించారు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (ృ ఖి) లో కూడా, ప్రభుత్వ ఆధ్వర్యంలో బియ్యం, గోధుమలలో పోషకాహార పూరకాలను కలిపే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా ముందుకు సాగుతున్నాయి.

అయితే, వీటి పరిమితులు ఉన్నప్పటికీ, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు అవగాహన కార్యక్రమాలు, మరింత విస్తృతమైన ఆహార ఫోర్టిఫికేషన్, అందుబాటులో ఉన్న సప్లిమెంట్ల ధరలను తగ్గించడం వంటి చర్యలు చాలా ముఖ్యమైనవి. సరైన అవగాహన, మారిన జీవనశైలి, ఆరోగ్యవంతమైన ఆహార అలవాట్లతో విటమిన్ డి లోపాన్ని సమర్థంగా ఎదుర్కొనవచ్చు. మన ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమం, దేశ ఆర్థిక స్థిరత్వం కోసం ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకూడదు.

**- డా. వేపకొమ్మ కృష్ణ కుమార్**

# అమరావతిని ఆదర్శంగా తీర్చిదిద్దాలి!

మన రాష్ట్ర రాజధాని అమరావతి చంద్రబాబు కలల పంట.తర తరాల తెలుగు రాజధాని అమరావతి ని అందమైన అపురూప రాజధాని గా తెలుగింటి పర్యాటక కేంద్రంగా, తీర్చి దిద్దడానికి చంద్రన్న చేస్తున్న కృషి గొప్పది. ఇక్కడ పర్యాటక ప్రదేశం గా తీర్చిదిద్దాలి. తెలుగు సంస్కృతి కి ధీటుగా అలనాటి మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసి, చెట్లు నాటాలి. పార్కు సదుపాయం, అలనాటి అపురూపమైన చరిత్ర వివరాలు తెలియజేసే గ్రంధాలయంను సైతం అక్కడ ఆధునిక రీతిలో ఏర్పాటు చేయాలి.భావి తరాలకు స్ఫూర్తి నిచ్చే



రాజధాని గా అమరావతిని రూపు దిద్దాలి. అమరావతి అంటే తెలుగు వారి అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోవాలి!అందుకు అందరూ సహకరించాలి. మన రాజధాని నగరం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి మరువలేనిది. తెలుగు దేశం తర తరాల చరిత్ర లో అమరావతి ఒక ఆదర్శ రాజధాని గా ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలి. ఈ విషయం లో ప్రతి పక్షాల విమర్శలు తిప్పి కొట్టాలి మన తెలుగు సంస్కృతి కి దర్పణం ఈ అమరావతి.ఆధునిక రంగంలో మనకున్న విలువలు కాపాడేలా ఈ అమరావతి రాజధాని అందరికీ ఆదర్శం గా ఉండేలా తీర్చి దిద్దాలి. తెలుగు వారి ప్రత్యేక పర్యాటక కేంద్రం గా అమరావతి ప్రగతి కీర్తి చాటాలి.తెలుగింట, తెలుగు నాట, తెలుగు నోట కళ కళ లాడే కళా వైభవం ఈ అమరావతి రాజధాని అద్భుతమైన నగరం గా దీనిని తీర్చి దిద్దాలని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్య. మంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యం లో కృషి చేయడం జరుగుతోంది.అభివృద్ధి పురోగతి కి అందరూ సహకరించాలి.తెలుగు వారి రస వైభవం చాటే రీతిలో అమరావతి స్వాగత తోరణం ఏర్పాటు చేయాలి. అందరి హృదయాలలో నిలిచి పోవాలి.అందుకు అందరూ తమ వంతు కృషి చేయాలి.

**- ఎల్. ప్రఫుల్ల చంద్ర**
6300546700

# తోబుట్టువులు - ఆత్మీయ సంబంధీకులు

డిజిటల్ యుగంలో మానవ సంబంధాలు పునర్నిర్వహించ బడుతున్నాయి. న్యూక్లియర్ ఫ్యామిలీ కల్చర్ పెరుగుతున్నది. నాడు ఇద్దరు లేదా ముగ్గురు బిడ్డలను కనండి అన్న కుటుంబ నియంత్రణ నినాదం నేడు ఒక్కరు లేదా అసలే వద్దు అనే దుస్థితికి చేరడం చూస్తున్నాం. సింగిల్ పేరెంట్ సంస్కృతి ఫ్యాషన్ అయిపోతున్నది. నేడు తోబుట్టువులు ఉన్న కుటుంబాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. తోబుట్టువులు ఉన్న కుటుంబాలు పిల్లల ఆటపాటలతో ఉల్లాసంగా ఉండడం, తోబుట్టువుల మధ్య రక్త సంబంధం పెనవేసుకుపోవడం, ఒకరినొకరు ప్రాణాలకు మిన్నగా జీవించడం చూస్తున్నాం.

తోబుట్టువుల మధ్య రక్త సంబంధం ఉండడం, ఒకరినొకరు ప్రేమగా చూసుకోవడం, సోదరికి సోదరుడు జీవిత కాల రక్షకుడిగా ఉండడం లాంటి విషయాలను అవగాహన పర్చడానికి ప్రతి ఏటా ఏప్రిల్ 10న అంతర్జాతీయ లేదా ప్రపంచ లేదా జాతీయ తోబుట్టువుల దినం (నేషనల్ లేదా వరల్ సిబ్లింగ్స్ డే)ను పాటించుట ఆనవాయితీగా మారింది.

ప్రతి ఒక్కరి జీవితంలో అమ్మ నాన్న తర్వాత అతి ప్రేమ కలిగిన ఆత్మీయ బంధువులుగా తోబుట్టువులు నిలుస్తున్నారు. చిన్నతనంలో సోదరి సున్నితమైన ప్రేమను రుచి చూడని సోదరుడు, నేనున్నాననే ధైర్యం చెప్పే సోదరుడి తెగువ చూడని సోదరి ఉండదు.

1995లో తన సోదరుడు, సోదరిని చిన్న వయస్సులోనే కోల్పోయిన అమెరికన్ క్లాడియా ఇవర్ట్ తన సోదరి లిసెట్టె పుట్టిన రోజున 10 ఏప్రిల్‌న తోబుట్టువుల దినం ఫౌండేషన్ ఏర్పరిచి తోబుట్టువుల దినం జరుపుకోవడం ప్రారంభించాడు. అనంతరం అమెరికాలో ఒబామా చొరవతో జాతీయ తోబుట్టువుల దినం, తర్వాత 1998 నుంచి ఐరాస నేతృత్వంలో అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం పాటించడం కొనసాగుతున్నది. వయస్సు పెరగడంతో పాటు ప్రాధాన్యాలు, చదువుల మార్గాలు, వివాహాలు జరగడం, ఉద్యోగ ఉపాధుల పేరుతో విడివిడిగా వేరు వేరు ప్రాంతాల్లో జీవించ



డం కొనసాగుతూనే అనువంశిక ఆస్తి తగాదాలతో గొడవలు పడడం లాంటి అవాంఛనీయ విభేదాలు కూడా పొడచూపడం తరుచుగా గమనిస్తున్నాం.

శరీరంలో కాళ్లు సోదరులను, చేతులు సోదరీమణులను పోలి ఉంటాయి. అమితమైన ప్రేమలు కలిగిన తోబుట్టువులు ఉన్న ఇల్లు బలమైన మానవ సంబంధాలు కొలువైన కోవెలగా నిలుస్తున్నది. మన మనస్తత్వం అణువణువున తెలిసిన వ్యక్తులుగా తోబుట్టువులు నిలుస్తారు. భార్యాభర్తల బంధాలను పోలిన బంధాలుగా తోబుట్టువుల సంబంధాలు నిలుస్తున్నాయి. మనం ఏ వయస్సులో ఉన్నా చిన్నతనపు రోజులను గుర్తు చేసే వారు తోబుట్టువులు మాత్రమే. జీవితాంతం మన గురించి మంచిని ఆలోచించే వ్యక్తులుగా తోబుట్టువులు మాత్రమే నిలుస్తారు. సోదరుడికి చిన్న నొప్పి తగిలినా సోదరి కళ్లు కుళాయి వలె కన్నీళ్ల వరదలు పారిస్తుంది. తోబుట్టువులు అత్యుత్తమ స్నేహితులుగా లేదా శత్రువులుగా ఉండడం చూస్తున్నాం.

అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల్లో ప్రతి కుటుంబంలో సోదరసోదరీమణులు కలిసి సంతోషంగా గడపడం, వారి మధ్య పవిత్ర బంధాన్ని వ్యక్తం చేసుకోవడం, స్వల్ప విభేధాలను పరిష్కరించుకోవడం, రక్త సంబంధాల విలువను అవగాహన పర్చడం, తోబుట్టువులు అందరు కలిసి తమ వయస్సును మరిచి బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో సరదాగా గడపడం, కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వెళ్లి గడపడం లాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు.

జన్యువులను పంచుకొని పుట్టిన తోబుట్టువులు జీవితకాల ప్రేమలను పంచుకోవడానికి ప్రయత్నాలు చేయాలి. పొడ చూపిన స్వల్ప విభేదాలను పరిష్కరించుకుంటూ రక్త సంబంధ బలాన్ని ప్రదర్శించాలి. తోబుట్టువుల దినం ఆనందాల విందులు పంచి పెట్టే వేడుకలుగా మారాలి.

**- డా. బుర్ర మధుసూదన్ రెడ్డి**
9949700037

# వంద శాతం టీకాలు పూర్తి చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్



మంచిర్యాల, ఏప్రిల్ 10(మనం న్యూస్)ః ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో వైద్య సిబ్బంది ముందు ఉండాలని, జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్త పడాలని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు . గురువారం మంచిర్యాల జిల్లా తాళ్ల పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వైద్య సిబ్బంది కి తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఆరోగ్య కార్యకర్తలు, వైద్యులతో సమీక్షను నిర్వహించార ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, అసంక్రమణ వ్యాధుల గుర్తింప లో అదేవిధంగా మందులను అందుబాటులో ఉంచడం రక్త పోటు మధుమేహం క్యాన్సర్లకు అందిస్తున్న వైద్య సేవల పైన సంతృప్తి వ్యక్తం చేశారు . 30 సంవత్సరాల పైబడిన 11,540 మంది కి పరీక్షలు చేయడం వారి వివరములను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని, అదేవిధంగా మాతా శిశు సంరక్షణలో భాగంగా వంద శాతం గర్భవతుల పేర్లను నమోదు చేయాలని, సాధారణ ప్రసవాలకు అవగాహన కలిగించాలని, సాధారణ ప్రసవాలే ముద్దు సిజేరియన్లు వద్దు అనే నినాదంతో ప్రచారం చేయాలని అన్నారు.ప్రైవేటు ఆసుపత్రులలో ఎవరైనా ప్రసవాలు చేయిస్తున్నారని తెలుసుకున్నారు. వంద శాతం టీకాలు పూర్తి చేయాలని. వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు . ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు దగ్గర ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని. అదేవిధంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని గ్రామాల్లో జాతీయ కార్యక్రమాలు అన్ని అంది విధంగా చర్యలు చేపట్టాలని, సుప్రవేజర్లు అడ్వాన్స్ టూర్ ప్రోగ్రాం ప్రకారం ఉపకేంద్రాలను గ్రామాలను సందర్శించాలని, ఉపకేంద్రముకు వెళ్ళినప్పుడు అన్ని కార్యక్రమాలను పర్యవేక్షించాలని, సికిల్ సెల్ తలసీమియా పరీక్షలు పూర్తి చేయాలని, క్షయ నియంత్రణలో భాగంగా ముందస్తుగా వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, హై రిస్క్ గర్భవతులను గుర్తించి వివరాలను వైద్యాధికారికా అందజేయాలన్నారు . 108 మరియు 102 సర్వీస్ లను ఉపయోగించుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పచ్చదనం పరిశుభ్రత పాటించాలని, అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి సౌకర్యం ఉన్నందున మొక్కలు నాటాలని ఆదేశించారు . కొత్తగా ఇక్కడ మొక్కలను నాటడం జరిగింది. అదేవిధంగా వైద్యులు వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని ఆదేశించాలన్నారు . కార్యక్రమంలో డాక్టర్ అప్పల ప్రసాద్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ క్రాంతి కుమార్ బుక్ వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి వెంకట సాయి పాల్గొన్నారు.

## ఆటోలో అక్రమ జిలెటిన్ స్టిక్స్ తరలింపు

- ఆటో ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో బయటపడ్డ వైనం



గంగాధర, ఏప్రిల్ 10( మనం న్యూస్) ప్రమాదకరమైన జిలెటిన్ స్టిక్స్ పేలుడు పదార్థాలను అక్రమంగా ఆటోలో తరలిస్తున్న సంఘటన గంగాధర మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్.ఐ వంశీ కృష్ణ వివరాల ప్రకారం కరీంనగర్ నుండి జగిత్యాలకు వెళ్తున్న టిజి02టి1770 నంబరు గల ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు, జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఎపి36టిబి5246, ఎపి36డబ్ల్యూ6231ముందు, వెనుక రెండు వేర్వేరు ఫేక్ నంబరు గల ఆటో మధురానగర్ చౌరస్తా సమీపంలో ఢీకొన్నాయి. ఆర్టీసీ బస్సుకు ముందు భాగంలో డామేజ్ కావడంతో బస్ డ్రైవర్ మెరుగు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆటోని తనికి చేయగా ఆటోలో ఒక కాటన్ బాక్స్ లో 200 జిలిటన్ స్టిక్స్, రెండు సంచులలో మరో 200 జిలెటిన్ స్టిక్స్, మొత్తం 400 జిలెటిన్ స్టిక్స్ ఉన్నాయని, వీటి విలువ సుమారు 8,000 రూపాయలు ఉంటుందని, వీటితో పాటు ఒక డీ కార్డు వైరు బెండల్ ఉన్నదని, దీని విలువ సుమారు 4,500 రూపాయలు ఉంటుందని, మొత్తం ప్రేలుడు పదార్థాల విలువ 12,500 రూపాయల వరకు ఉంటుందని అన్నారు. అక్రమంగా అజాగ్రత్తగా ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న గుర్తు తెలియని ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేసి, పేలుడు పదార్థాలను స్వాధీన పర్చుకోవడం జరిగిందని అన్నారు. ఇవి ఎక్కడనుండి వస్తున్నాయి ఎక్కడికి చేరవేస్తున్నారు దీనిలో ఎవరెవరు ఉన్నారు అనే విషయాల దిశగా దర్యాప్తు కొనసాగుతున్నదని ఎస్.ఐ పేర్కొన్నారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

- రూ.25 లక్షల విలువగల 28.6 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం
- వేసవిలో దొంగతనాలపై జిల్లా పోలీసుల ప్రత్యేక దృష్టి
- అనుమానిత వ్యక్తుల సంచారంపై పోలీసులకు సమాచారం ఇవ్వాలి
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 10(మనం న్యూస్) : జగిత్యాల పట్టణ పోలీస్ వారు కొత్త బస్టాండ్ లో చౌరస్తా ఏరియాలో వాహన తనిఖీ చేస్తుండగా అనుమానస్పద స్థితిలో తిరుగుతున్న బక్క శెట్టి కొమరయ్య అలియాస్ రేగుల అజయ్ కుమార్ అనే నేరస్తున్ని పట్టుకుని విచారించగా అతని వద్ద బంగారు నగలు పట్టుబడగా పూర్తి విచారణ చేసి అనంతరం అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతను మొదటగా హైదరాబాద్ లోని కోటి లో గల కింగ్ లారీ ట్రాన్స్‌పోర్టులో పనిచేసి అతని యజమాని జీతం ఇవ్వడం లేదని మొట్టమొదటగా లారీలోని పాటలు పాడె డెక్కును దొంగతనం చేసి పోలీసు వారికి దొరికి జైలుకు వెళ్లి వచ్చాడు. మరల హైదరాబాద్ లో పలు దొంగతనాలు చేసి పోలీసువారికి దొరికి చంచల్ గుడా జైలుకు వెళ్లి వచ్చినాడు బయటకు వచ్చిన తర్వాత దొంగతనాన్ని తన వృత్తిగా ఎంచుకొని వివిధ ప్రాంతాల్లో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినాడు. 2018-2021 వరకు వరంగల్ సెంటర్ జైల్లో ఉండి వచ్చినాడు ఇట్టి నేరస్థుడు ఇప్పటి వరకు 25 దొంగతనాల కు చేయడా జరిగింది. జగిత్యాల పట్టణం లో ని పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసి బుధవారం సాయంత్రం అనుమానస్పద స్థితిలో తిరుగుతున్న బక్క శెట్టి కొమరయ్య అలియాస్ రేగుల అజయ్ కుమార్ అనే నేరస్తున్ని పట్టుకుని విచారించగా అతని వద్ద బంగారు నగలు పట్టుబడగా పూర్తి విచారణ చేసి అనంతరం అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు. నేరస్థుడు ప్రత్యేకించి దొంగతనాలు చేయడానికి అతని వద్ద ఎలాంటి వస్తువులను తీసుకునిపోడు అతిగా మద్యం తాగి దొంగతనానికి వెళ్ళిన ప్రాంతంలో దొరికిన వస్తువులతోనే తలుపుల యొక్క తాళాలు గొల్లంలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతుంటాడని తెలిపారు. ఇటీవల జగిత్యాలలో పలు ప్రాంతాలలో పలు దొంగతనలకు పాల్పడి బంగారు ఆభరణాలు మరియు నగదు ఎత్తుకెళ్లినాడని అన్ని కేసులలో రికవరీ అయిన 28.6 తులాల విలువ సుమారు రూ.25,00,000 ఉంటుందని తెలిపారు. దొంగను పట్టుకొని అతని వద్ద నుండి దొంగ సొత్తును రికవరీ చేయడానికి ప్రతిభ కనబరిచిన జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ గారు ఎస్.ఐ లు కిరణ్, గీత సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ లు విశాల్, జీవన్, మల్లేష్ ,గంగాధర్, సంతోష్, రాజిరెడ్డిలను ఎస్పీ అశోక్ కుమార్ రివార్డు అందజేసి అభినందించారు. అలాగే వేసవి లో జరిగే దొంగతనాలు దృష్ట్యా పోలీస్ శాఖ వారి పలు సూచనలు చేశారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. వేసవి దృష్ట్యా ఇంటి బయట నిద్రించే సమయంలో విలువైన బంగారు ఆభరణాలు లేకుండా చూసుకోవాలి అదేవిధంగా ఆదమరచి నిద్రపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలన్నారు. అనుమా నాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు.

## సన్న బియ్యం పథకానికి పెరుగుతున్న ఆదరణ



- పేదింట్లో భోజనం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

శంకరపట్నం, ఏప్రిల్ 10(మనం న్యూస్)ః సన్న బియ్యం పథకానికి పేదల నుంచి ఆదరణ పెరుగుతోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో చలిగంటి మమత-గణేష్ దంపతుల ఇంట్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణలతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. సన్న బియ్యం పథకంపై ఆ దంపతుల అభియాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు చౌకధరల దుకాణాల్లో దొడ్డు బియ్యం పొందిన రేషన్ దారులు ఇప్పుడు సన్న బియ్యంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పథకంపై ఆదరణ లభిస్తోందన్నారు. ప్రతి నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని చేపట్టిందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే సదరు లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఇద్దరు అదనపు కలెక్టర్లు తమ ఇంట్లో భోజనం చేయడంపై మమత-గణేశ్ దంపతులు సంతోషంలో మునిగి తిలారు.

## త్రాగునీటికి ఎక్కడ ఇబ్బంది కాకుండా చూస్తాం



- ప్రభుత్వ విప్ లక్ష్మణకుమార్

ధర్మపురి, ఏప్రిల్ 10(మనంన్యూస్)ః పట్టణంలోని మున్సిపాలిటీ ఆవరణలో నూతన నీటి ట్యాంకర్లను ప్రారంభించిన ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనంతరం వారు మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని తాగునీరుకు ఎక్కడ ఇబ్బంది లేకుండా చూస్తామని గత ప్రభుత్వంలో తలాపున గోదారి ఉన్న ధర్మపురి మున్సిపాలిటీలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ధర్మపురి మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాకు ఎక్కడో ఉన్న డబ్బా నుండి పైప్లైన్ ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని నేను గెలిచిన వెంటనే జిల్లా కలెక్టర్ మరియు అధికారులతో ధర్మపురి మున్సిపల్ లో తాగునీటి శాశ్వత పరిష్కారం కోసం సమావేశమై చర్చించడం జరిగిందని డబ్బాలో మోటార్ల నిర్వహణ సరిగ్గా లేక నీటి సరఫరా ఆగిపోతే మొదట ఇబ్బంది జరిగేది ధర్మపురి పట్టణ నిర్వహణకు కొత్త మోటార్లు కొనుగోలుకు కోటి రూపాయల ప్రపోజల్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలిపారు

### దివంగత మాజీ మంత్రి ముందుచూపు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి రత్నాకర్ రావు ధర్మపురి పట్టణ సమీపం లోని బోలి చెరువు నుంచి శాశ్వత పరిష్కారానికై ఫిల్టర్ బెడ్డు ఏర్పాటు చేసినప్పటికీ తర్వాత ప్రభుత్వం దానిని పక్కకు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు ధర్మపురి మున్సిపల్ లో కానీ నియోజకవర్గంలో గాని తాగునీటి ఇబ్బంది ఎక్కడ తలెత్తకుండా చూస్తామని వారు తెలిపారు.

# సింగరేణి క్వార్టర్లకు మరమ్మతులు చేపట్టాలి

- మంచిర్యాల జిల్లా మాజీ బిజెపి అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



మంచిర్యాల, ఏప్రిల్10(మనం న్యూస్)ః శిథిలావస్థలో ఉన్న సింగరేణి క్వార్టర్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మంచిర్యాల జిల్లా మాజీ బిజెపి అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి కోరారు. బీజేపీ పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పార్టీ పిలుపు మేరకు బస్తీ ఛలో కార్యక్రమలో భాగంగా గురువారం శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-6 కాలనీ లో చేపట్టిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రఘునాథ్ వెరబెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ లో రఘునాథ్, బీజేపీ నాయకులు బస్తీ ఛలో కార్యక్రమం చేపట్టి ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు సింగరేణి క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నాయని చాలా ఇబ్బందులు పడుతున్నామని రఘునాథ్ దృష్టికి తీసుకవెళ్లడంతో వారు ఈ విషయాన్ని శ్రీరాంపూర్ సింగరేణి జీఎం ను కలసి దృష్టికి తీసుకువెళ్లి క్వార్టర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు .ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, బీజేపీ పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి బస్తీ ఛలో కార్యక్రమం చేపట్టి ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని, శ్రీరాంపూర్, నస్పూర్,ప్రాంతంలో ఉన్న సింగరేణి క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వాటిని మరమ్మతులు చేయకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చి కార్మికులను మోసం చేసిందని, ముఖ్యంగా రిటైర్డ్ కార్మికులకు రెండు గుంటల భూమి ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఆ హామీని అమలు చేసే దిశంగా ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని, సింగరేణి ప్రాంతంలో అనేక సమస్యలు నెలకొన్నాయని శాశ్వత డంపింగ్ యార్డ్, సరైన రోడ్లు, డ్రైనేజీలు లేవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న సింగరేణి ప్రాంతం నుంఛి ఇక్కడి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని అదే విధంగా సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో ఆకుల అశోక్ వర్ధన్, సత్రం రమేష్, మిట్టపల్లి మొగిలి, పిట్టల రవి, ఈర్ల సదానందం , కుర్రే చక్రవర్తి, పానుగంటి మధు, మద్ది సుమన్, ఆకుల నరేందర్, కట్కూరి సతీష్, గొల్ల మహేందర్, బుద్దే రాజన్న, బద్రి శ్రీకాంత్, రాగిడి రవి, మామిడిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిబాపూలేకు భారతరత్న ప్రకటించాలి

మంచిర్యాల, ఏప్రిల్10 (మనం న్యూస్)ః మహాత్మ జ్యోతిబాపూలే కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా మంచిర్యాల జిల్లా నాయకులు కోరారు . గురువారం సమసమాజ స్థాపకుడు జ్యోతిబాపూలే కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేస్తు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ ( రెవిన్యూ ) సభావత్ మోతిలాల్‌ను కల్లెక్టరేట్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. దేశ స్వతంత్రానికి ముందే సమాజంలో అంటరానితనం నిర్మూలన కుల వివక్ష పై పోరాటం చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని, మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్న ఆ రోజుల్లో మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యవంతుడు చేశారని, సతీసహగమనం, బాల్యవివాహాలు, వితంతు వివాహాల నిర్మూలనకు పాటుపడి తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త అయిన మహాత్మ జ్యోతిబాపూలే కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరైన గుర్తింపు ఇవ్వకపోవడం అంటే ఇది బీసీలపై వివక్షగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా జ్యోతిబాపూలే జయంతిని వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో 10 ఎకరాల స్థలంలో శృతి వనం ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని, అలాగే పార్లమెంటు ప్రాంగణంలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు చెలిమెల అంజన్న, బండా సతీష్, బోడంకి కుమార్ గోలివాడ వంశీ, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



మెట్‌పల్లి, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః ఐకెపి ప్యాక్స్ వారి వరిధాన్య కొనుగోలు కేంద్రాలను. రైతులు సద్వినియోగం చేసుకోవా లని. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం మండలంలోని రామలచ్చక్కపేట, ఆత్మనగర్, ఆత్మకూర్,మెట్లచిట్టాపూర్, ఏయస్ఆర్ తండా గ్రామాల్లో ఐకెపీ ప్యాక్స్ వారి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నన్ను మాట్లాడుతూ.రైతులు శ్రమించి పండించిన పంటలను దళారులకు అమ్మినష్ట పోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్, ఏఓ దీపిక, ఏపిఎం , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మెట్ల చిట్టపూర్ ప్యాక్స్ చైర్మన్ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

శంకరపట్నం, ఏప్రిల్ 10(మనం న్యూస్)ః శంకరపట్నం మండల కేంద్రంలోని మాధవ సాయి గార్డెన్స్ లో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. మండలానికి చెందిన 50 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 11,56,500 రూపాయల విలువ గల చెక్కులతోపాటు 105 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందించే సహాయాలతో లబ్ధిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో కృష్ణప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు టి.పద్మ, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, కేశవపట్నం గ్రామశాఖ అధ్యక్షుడు సదానందంతో పాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలి

- కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్, 10 ఏప్రిల్, (మనం బ్యూరో):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు మన ఇసుక వాహనం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తహశీల్దార్, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు ఇసుక సరఫరా,రెండు పడక గదుల లబ్ధిదారులకు కేటాయింపు,రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్, సి.ఎం.ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామం లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు లబ్దిదారులకు కావలసిన ఉచిత ఇసుక సరఫరా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించి తహశీల్దార్ కు ఇసుక సరఫరా కేటాయింపు కు పంపించాలని అన్నారు.జిల్లాలో మన ఇసుక వాహనం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు ఉచిత ఇసుక సరఫరా ప్రధానంగా సి.సి.కుంట మండలం నెల్లికొండి,చిన్న వడ్డే మాన్, అప్పంపల్లి, గూడూరు, మూసా పేట మండలం పోల్కం పల్లి, అడ్డాకుల మండలం కన్మ నూరు,ఫోన్ కల్,రాచర్ల రీచ్ ల నుండి ఉచిత ఇసుక సరఫరా చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు రెవెన్యూ,పోలీస్ అధికారులు సమన్వయం తో పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా ఫిల్టర్ ఇసుక తయారీ అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో రేషన్ కార్డుల కు వచ్చిన దరఖాస్తులను వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు. డబుల్ బెడ్ రూం లు ఇంకా కేటాయించని వాటికి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని తహశీల్దార్ల కు సూచించారు. సి.ఎం.ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అదనపు ఎస్.పి.రాములు, గనుల శాఖ సహాయ సంచాలకులు జి.సంజయ్ కుమార్, గద్వాల గనుల శాఖ సహాయ సంచాలకులు బి.వెంకట రమణ, అర్.డి. ఓ నవీన్,గృహ నిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్ పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేయండి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్, ఏప్రిల్ 10 (మనం బ్యూరో):** 2024-2025 రబి (యాసంగి) సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కు సంబంధించి ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం వ్యవసాయ, సహకార శాఖల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు,హార్వెస్టింగ్ యజమానులతో జరిగిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదముఖ్య అతిధిగా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో రబి 2024- 25 (యాసంగి ) సీజన్ లో సుమారు 2.57 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం రానున్నౌదున, ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా సుమారు 182 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.దశలవారీగా నియంత్రణకు సంబంధిత అధికారులందరూ ముందస్తు చర్యలు చేపట్టాలని, కోతలను దశలవారీగా చేపడితే కొనుగోలు కేంద్రాలకు ధాన్యం దశలవారీగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వరి పంటను చేతికి అందకముందే కోయడం ద్వారా , తాలు శాతం ఎక్కువగా వస్తుందని పచ్చి పంటను కోయడం నేరంగా పరిగణించబడుతుందని , దాని కొరకు హార్వెస్టర్ యజమానులు తగు చర్యలు తీసుకొని కేవలం పూర్తిగా ఎండిన పంటను మాత్రమే కోతలు చేపట్టాలన్నారు. హార్వెస్టర్ మిషిన్లు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 18 - 20 ఆర్ .పి. ఎం వద్ద నడిస్తే మరియు బెల్టును టైట్ చేసి సరియైన గేర్ లో నడిపితే కొంతమేరకు తాలును నివారించవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏఈవోలు , ఏవోలు వరి కోతలను నియంత్రించాలని కోరారు. క్రాప్ బుకింగ్ డేటా ఆధారంగా ఏ పంట ఎన్ని రోజులకు కోత దశకు వస్తుందో వ్యవసాయ శాఖ అధికారులకు పూర్తి అవగాహన ఉన్నందున దానికి తగినట్లుగా కోతలను నిర్వహించాలని కోరారు. ఏఈఓ లు రైతులకు ముందస్తుగా మరియు ఒకేసారి కోయవద్దని అవగాహన కల్పించాలని, క్లస్టర్ స్థాయిలో దశలవారీగా కోత కోయమని అవగాహన కల్పించాలని అన్నారు. రాకపోకలను సరిగ్గా అంచనా వేయాలని, పిపిసిఎస్ వద్ద తొందర పడకుండా పిపిసి లకు ధాన్యం తీసుకురావడానికి ముందస్తుగా తేదీ మరియు సమయాన్ని సూచిస్తూ రైతులకు టోకెన్లను జారీ చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి రాజమణి, జిల్లా రవాణా అధికారి శోభన్ బాబు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఎం ఈ ఓ లు, ఏఈఓ లు, హార్వెస్టర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి
- ఐకేపీ కొనుగోలు కేంద్రం పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి



**సిద్దిపేట, ఏప్రిల్ 10, మనం న్యూస్ ప్రతినిధి:** రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షానికి తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. గురువారం మద్దూరు మండలం నరసాయపల్లి గ్రామంలో గల ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్ సిబ్బందితో మాట్లాడి అకాల వర్షాలు వస్తే రైతులు ఇబ్బంది పడతారని, మండల కేంద్రం నుండి టార్పాలిన్ కవర్ లు తెచ్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బోనస్ కూడా ప్రకటించినందున సన్న బియ్యం ఎవరు కూడా దళారుల చేతికి వెళ్లకుండా ప్రభుత్వ వరిధాన్య కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధరతో పాటు బోనస్ సైతం పొందాలని రైతులకు తెలిపారు. సెంటర్ చుట్టుపక్కల హార్వెస్టింగ్ అవుతున్న వరిధాన్య వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. తేమ శాతం రాగానే సన్న, దొడ్డు రకం వరి ధాన్యం లోడ్ చేసేటప్పుడు వేరువేరుగా ఏలాంటి పొరపాట్లకు తావివ్వకుండా వరి ధాన్యం సాధ్యమైనంత వరకు ఇతర వాహనంలోనే లోడ్ చెయ్యాలని సూచించారు. మిల్లర్ సైడ్ నుండి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ధాన్యం తూకంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, తాలు తీసే యంత్రంలో క్లీనింగ్ చేశాకే లోడ్ చెయ్యాలని ఆదేశించారు. సెంటర్లో గన్ని బ్యాగ్ లు, సుతిల్ దారాలు, వేయింగ్ మిషన్స్, వేసవికాలం దృష్ట్యా తాగునీటి వసతి ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అకాల వర్షం, వడగండ్ల వాన వల్ల నష్టపోయిన పంటల ప్రాథమిక వివరాలను అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎంపీడీవో, సెంటర్ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## ఈవియం గోడౌన్ పరిశీలన

**సిద్దిపేట, ఏప్రిల్ 10, మనం న్యూస్ ప్రతినిధి:** గురువారం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలిస్ అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు, అలాగే రెవెన్యూ అధికారులు తరుచూ గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని అధికారులకు సూచించారు.



# సమస్యల పరిష్కారమే లక్ష్యం

- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు



**మిరుదొడ్డి, ఏప్రిల్ 10, మనం న్యూస్:** అభివృద్దే లక్ష్యంగా తాను ముందుకెళ్లడం జరుగుతుందని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల కేంద్రంలో గ్రామానికి చెందిన సంపత్ ప్రోద్భలంతో నాగయ్య వాగుపై గెయిల్ పరిశ్రమ రూ. 1 కోటి ఆర్థిక సహకారంతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా పరిశ్రమకు వచ్చిన లాభంలో నుంచి గెయిల్ పరిశ్రమ రూ.1 కోటి ఆర్థిక సహాయం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమానికి సంస్థ చేసిన సహాయం మరువలేమన్నారు. రైతుల శ్రేయస్సు కోసం రాజకీయ పార్టీలు అన్ని వర్గాల సంస్థలు ముందుకు రావాలన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని 9 గ్రామాల సర్పంచుల విన్నపం మేరకు 44వ జాతీయ రహదారిపై మెదక్ జిల్లా చేగుంటలో 169 మంది చనిపోయారనే ఉద్దేశంతో ప్రమాదాల నివారణకు వంతెన నిర్మాణం పూర్తి చేసిన విధంగానే రైతుల కోసం శంకుస్థాపన చేస్తున్నటువంటి నాగయ్య వాగు బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కేంద్రీయ విశ్వ విద్యాలయంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను ఉన్నప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని గుర్తు చేశారు. అదే విషయాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తాను అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ప్రధాన రహదారికి రూ. 4 కోట్ల నిధులతో మెరుగైన రవాణా వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. పలు అభివృద్ధి పనులను చేపడితే గత ప్రభుత్వం అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్నారు. తాను చేసిన అభివృద్ధి పనులను అప్పటి అధికార బి.ఆర్.ఎస్. పార్టీ చేసిందని గొప్పలు చెప్పుకోవడం జరిగిందని ఎద్దేవా చేశారు. మిరుదొడ్డిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. లక్ష్మీనగర్ నుండి హబ్షిపూర్ వరకు, అందె గ్రామ రహదారి నిర్మాణానికి రోడ్డు నిర్మాణం కోసం చొరవ చూపుతానన్నారు. భాజపా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి రైతన్నలు సహకరించాలని కోరారు.

### వినతి పత్రం అందజేత

మిరుదొడ్డి నుండి అందె గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల పార్టీ అధ్యక్షులు అమర్, జిల్లా అధ్యక్షులు శంకర్, కౌన్సిల్ మెంబర్ దేవరాజు, బీజేపి నాయకులు భిక్షపతి, మల్లేశం, శ్రీనివాస్, రోశయ్య తోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడగండ్ల బాధిత రైతులను ఆదుకోవాలి

- ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట, ఏప్రిల్ 10, మనం న్యూస్ ప్రతినిధి:** ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో వడగండ్ల మూలంగా రైతులకు అపార నష్టం కలిగిందని, వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ.20 వేల పరిహారం అందించాలన్నారు. వడగండ్ల మూలంగా నష్టపోయిన రైతుల వివరాలను వెనువెంటనే నమోదు చేసి జాబితా రూపొందించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులకు సూచించారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఏ ఒక్క రైతు నష్టపోకుండా నష్ట పోయిన రైతుల వివరాలు సేకరించాలన్నారు. అన్నదాతలు వడగండ్ల మూలంగా తీవ్రంగా నష్టపోవడం బాధిస్తుందని, అధైర్యవడొద్దని, రైతుల పక్షాన ప్రభుత్వంతో మాట్లాడి పరిహారం అందించే విధంగా కృషి చేస్తానన్నారు.

## పాత జీపీఏ విధానంలోనే పది ఫలితాలు ఇవ్వాలి




- డిఈఓను కోరిన బిస్మాట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 10, మనం న్యూస్:** పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను మార్కుల విధానంలో ఇవ్వడం ద్వారా కార్పోరేట్ పాఠశాలలకు మాత్రమే లాభం జరుగుతుందని, ప్రభుత్వం వెంటనే నిర్ణయం మార్చుకొని పాత జీపీఏ పద్ధతిలోనే ఫలితాలు విడుదల చేయాలని బిస్మాట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి కోరారు. గురువారం రోజున సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డిని కలిసి మెమోరండం సమర్పించారు. అనంతరం జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం నుండి పదవ తరగతి విద్యార్థులకు జీపీఏ పద్ధతి ద్వారా విద్యాబోధన జరిగిందనీ, కానీ ప్రభుత్వం విద్యా సంవత్సరం చివరలో జిపిఏ పద్ధతి రద్దు చేస్తూ, మార్కుల విధానంలో ఫలితాలను ఇస్తామని జీవో జారీ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. మార్కుల విధానం వల్ల కార్పొరేట్ పాఠశాలలకు లాభం చేకూరుతుందన్నారు. దీని ద్వారా స్థానికంగా ఉండే చిన్న చిన్న పాఠశాలలకు ఇబ్బంది ఎదురవుతుందని పేర్కొన్నారు. కాబట్టి మార్కుల విధానం రద్దుచేసి పాత జిపిఏ విధానంలోనే ఎస్.ఎస్.సీ ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు పరీక్ష ఫలితాల కోసం మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండడానికి జీపీఏ విధానంలో ఫలితాలు ఇవ్వాలని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి, సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిస్మాట్ జిల్లా ప్రతినిధులు సంపత్ కుమార్, భగవాన్ రెడ్డి, బాలకృష్ణ, సికిందర్, షేక్ సయ్యద్ పాల్గొన్నారు.

# తల్లి పాలు శ్రేష్టమైనవి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ 10ఏప్రిల్, (మనం బ్యూరో):** తల్లి పాలు శ్రేష్టమైనవి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సుషీనా హెల్త్ ఫౌండేషన్ (షఫ్) ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా జనరల్ ఆసుపత్రి లో ల్యాక్టేషన్ నిర్వాహణ కేంద్రం మరియు మదర్స్ మిల్క్ బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ల్యాక్టేషన్ నిర్వాహణ కేంద్రం మరియు మదర్స్ మిల్క్ బ్యాంకు ను ప్రారంభించి మాట్లాడుతూ, పుట్టిన పిల్లలకు తల్లి పాలు చాలా ముఖ్యం అని, బెస్ట్ ఫీడింగ్ లేకపోవడం వలన చిన్నారులు రోగనిరోధక శక్తిని కోల్పోతున్నారని భవిష్యత్తు లో ఆరోగ్య సమస్యలు కూడా చాలా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు , బరువు తక్కువగా పుట్టిన పిల్లలకు, నెలలు నిండకుండానే పుట్టిన పిల్లలకు ఈ మదర్స్ మిల్క్ బ్యాంకు ఓ వరం అని ఆయన చెప్పారు . ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని మిగతా జనరల్ ఆసుపత్రులలో కూడా ఈ కార్యక్రమం చేపట్టాలని సుషీన హెల్త్ ఫౌండేషన్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, డాక్టర్ సామ్యూల్, పెగ విశ్వేశ్వరయ్య, పెగ ధరణి కోట, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**రాజన్న సిరిసిల్ల ఏప్రిల్ 10 (మనం ప్రతినిధి) :** ఏప్రిల్ 20న నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఇంటర్, పదో తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 4 సెంటర్లు (సిరిసిల్ల 2, వేములవాడ 2) ఏర్పాటు చేస్తున్నామని, 995 మంది అభ్యర్థులు, 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 1 సెంటర్ సిరిసిల్ల లో ఏర్పాటు చేస్తున్నామని, 264 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని అన్నారు.వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి జనార్ధన్ రావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి , పోలీసు, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాళ్ల వానతో పంట నేలపాలు

- వరి, మిర్చి, మామిడి రైతులకు నష్ట పరిహారం అందించాలి
- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్




**చిన్నకోడూరు, ఏప్రిల్ 10, మనం న్యూస్:** చేతికందొచ్చిన పంట రైతన్న కళ్ల ముందే నేలపాలవుతే ఆ బాధ వర్ణనాతీతం. గురువారం తెల్లవారుజామున కురిసిన వడగండ్ల వర్షం రైతులకు కడగండ్లు మిగల్చాయి. మరో మూడు నాలుగు రోజులలో పంట కోసుకుందామనుకుంటే దేవుడు తమపై కన్నెర్ర చేసి అన్యాయం చేసాడంటూ బాధితులు కన్నీటిపర్యంతమయ్యారు. మండల పరిధి ఇబ్రహీం నగర్, చౌడారం, సలేంద్రి, మెట్పల్లి, మాచాపూర్, ఎల్లాయిపల్లి, కొత్తపల్లి, చెల్కలపల్లి తోపాటు తదితర గ్రామాలలో వడగండ్ల వర్షం దంచి కొట్టింది. దీంతో వరి, దోస, మామిడి, మిరప పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. మాచాపూర్ లో వర్షానికి ఎకరంనర మిర్చి పంట దెబ్బ తినడంతో పంట చేలలోనే రైతన్న కుమిలి కుమిలి ఏడ్చాడు. కొత్తపల్లి గ్రామంలో వరి, మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇబ్రహీంనగర్ గ్రామంలో సుగుణవ్వకు చెందిన రెండెకరాల పంట, ఎల్లాయపల్లిలో నిమ్మల కనకయ్య నాలుగెకరాలు , ఉడుత రాజయ్య ఆరెకరాలతోపాటు మిగతా రైతుల పంటలు పూర్తిగా నేల రాలాయి. వ్యవసాయ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 1230 మంది రైతులకు సంబంధించిన 2010 ఎకరాలలో వరి పంట నేల రాలింది. దెబ్బతిన్న పంటలను డి.ఏ.ఓ రాధిక, ఏడి పద్మ, ఏఓ జయంత్ కుమార్ లు పరిశీలించారు. త్వరితగతిన నివేదికలు తయారు చేసి జిల్లా కలెక్టర్ కు అందిస్తామని తెలిపారు.

# బాబోయ్ ఇదేం కొలు(పు)వు

**నిధులు లేక నీరసం • సొంత నగదుతో పంచాయతీల నిర్వహణ • అప్పుల పాలవుతున్న కార్యదర్శులు • పనులు చేయడం లేదంటూ ప్రజాగ్రహం**




**చర్ల, ఏప్రిల్ 10 (మనం న్యూస్) :** ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందన్న చందంగా మారింది గ్రామ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి. సర్పంచ్ ల పదవీకాలం ముగియడం వారికి తిప్పలు తెచ్చిపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సి నిదులు ఆర్థిక పరిస్థితుల కారణంగా రెండున్నరేల్ల క్రితమే నిలిచిపోయింది. దీంతో కొద్దిరోజులు కేంద్ర నిదులతో పంచాయతీల నిర్వహణ కొనసాగించారు. ఈలోగా పాలకవర్గం పదవీకాలం ముగిసి 14 నెలలు గడిచినా నేటికీ పంచాయతీ ఎన్నికలను నిర్వహించకపోవడంతో కేంద్రం నుండి రావాల్సిన నిధులు సైతం నిలిచిపోయాయి. దీంతో పంచాయతీ కార్యదర్శులకు తిప్పలు మొదలయ్యాయి. అదిక వడ్డీలకు డబ్బుతెచ్చి పంచాయతీల నిర్వహణకు ఖర్చు చేయడంతో వారికి తలకు మించిన భారమవుతోంది. చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక లబోదిబోమంటున్నారు. బాబోయ్ ఇదేం కొలు(పు)వు రా బాబూ అంటూ తలలు పట్టుకొంటున్నారు.దేశ సౌభాగ్యానికి పల్లెలు పట్టుగొమ్మలని అంటారు. అటువంటి పల్లెలకు పాలకుల తీరుతో కష్టాలు వచ్చిపడ్డాయి. గ్రామ పంచాయతీల నిర్వహణకు ప్రభుత్వం నుండి చిల్లిగవ్వ కూడా రాకపోవడంతో పల్లెల సౌభాగ్యం బక్కచిక్కుతోంది. గ్రామ పంచాయతీల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నుండి స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నిదులు, కేంద్ర ప్రభుత్వం నుండి 15 వ ఆర్థిక సంఘం నిదులు వస్తుంటాయి. ఈ నిధులు పంచాయతీల నిర్వహణకు ప్రతినెలా జనాభా ప్రాతిపదికన ట్రెజరరీల ద్వారా విడుదల అవుతుంటాయి. దీనికి తోడు స్థానికంగా ఇంటి పన్నుల వసూల్ల ద్వారా ఆదాయం వస్తుంది. అయితే ఈ నగదు నేరుగా పంచాయతీలు వాడుకునే వెసులుబాటు ఉండదు. వచ్చిన నగదును పంచాయతీ బ్యాంక్ ఖాతాలో ట్రెజరీల ద్వారా జమ చేయాల్సి ఉంటుంది. ఈ మూడు రకాల నిదులతో గ్రామ పంచాయతీల నిర్వహణ, వీది దీపాల ఏర్పాటు, నిర్వహణ, శానిటేషన్ పనులు, బ్లీచింగ్, సున్నం కొనుగోలు, త్రాగునీటి సరఫరా, పైప్ లైన్ల మరమ్మత్తులు, నిర్వహణ తదితర పనులను చేయాల్సి ఉంటుంది. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా దివాలా తీయడంతో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయం నుండే గత రెండున్నర సంవత్సరాల నుండి పంచాయతీలకు రావాల్సిన స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రావాల్సిన నిదులను ఆపేసారు. దీంతో గత 2024 ఫిబ్రవరిలో పంచాయతీల పాలకవర్గం పదవీ కాలం ముగిసే వరకు కేంద్ర ప్రభుత్వ నుండి వచ్చే 15 వ ఆర్థిక సంఘం నిదులతో పంచాయతీల నిర్వహణను నెట్టుకొచ్చారు. ఆ తర్వాత పాలక వర్గానికి ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుండి వచ్చే నిదులు నిలిచిపోయాయి. అప్పటి నుండి పంచాయతీలకు కష్టాలు మొదలయ్యాయి. కేవలం కార్మికుల జీత భత్యాలకు మాత్రమే ప్రభుత్వం నిదులు విడుదల చేస్తోంది. మిగిలిన నిర్వహణకు నిదులు ఇవ్వడం లేదు. గత 14 నెలలుగా ఇరు ప్రభుత్వాల నుండి ఒక్క పైసా రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శుల పైనే నిర్వహణ భారం పడింది. దీంతో నాటి నుండి కార్యదర్శులు అప్పులు చేసి పంచాయతీలను నిర్వహిస్తున్నారు. ఇలా మేజర్ పంచాయతీల కార్యదర్శులు 12 నుండి 15 లక్షలు అప్పుల పాలవ్వగా మైనర్ పంచాయతీ కార్యదర్శులు 3 నుండి 5 లక్షల వరకు అప్పులు చేసారు. వీదిలైట్లు, ఫ్లమ్మింగ్, బ్లీచింగ్, సున్నం తదితర వస్తువులు, సరుకులను కొంత అప్పులు చేసి. మరికొంత అరువులు పెట్టి కొనుగోలు చేసారు. నెలలు గడుస్తున్నా కార్యదర్శులు చేసిన అప్పుకు, అరువుకు డబ్బు చెల్లించకపోవడంతో ఫైనాన్సియర్స్, దుకాణ దారులు కార్యదర్శులపై ఒత్తిడి చేస్తున్నారు. ఒత్తుడిని తట్టుకోలేక కొంతమంది తమ బార్యల బంగారం తాకట్టుపెట్టి అప్పులు కట్టాల్సిన దుస్థితి నెలకొంది. అసలే అంతంత మాత్రం జీతంతో జీవితాన్ని గడిపే కార్యదర్శులు అప్పుల కారణంగా అనారోగ్యంకు గురయి హాస్పిటల్స్ లో చేరుతున్నారు. ఇదిలా ఉండగా ట్రాన్స్ కోకు వీదిదీపాలు, పంచాయతీ కార్యాలయాల విద్యుత్ బిల్లుల చెల్లింపు నిలిచిపోయాయి. దీంతో వారు దీంతో వీధి దీపాల సప్లయ్ ఏక్షణమైనా ఆగిపోయే ప్రమాదం పొంచి ఉంది. మరో వైపు గ్రామస్తులు తమ సమస్యలను పట్టించుకోవడం లేదని వారిపై గుర్రుగా ఉన్నారు. అధికారులు, పత్రికా విలేఖరులు గ్రామ సందర్శనకు వెల్లిన సందర్భంలో తమ కార్యదర్శి సరిగా పనిచేయడం లేదంటూ పిర్యాదు చేయడం సర్వ సాదారణంగా మారింది. ఇలా అనేక సమస్యల నడుమ అబ్బా అసలు ఇదేం ఉద్యోగంరా బాబూ అంటూ కార్యదర్శులు నెత్తీనోరు కొట్టుకుంటున్నారు.

కార్యదర్శులలో 90 శాతం మంది కొత్తగా కొలువులలో చేరిన వారు కావడంతో ఏదయినా మరో ఉద్యోగం వస్తే వెల్లిపోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

## పోక్సో కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10 (మనంప్రతినిధి):** పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదును విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పును వెల్లడించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..ఇల్లందు మండలం తంగెళ్లగడ్డకు చెందిన భూక్యా నాగేశ్వరరావు అలియాస్ నగేష్ తన బంధువు కుమార్తెలైన ఆరు సంవత్సరాల బాలికను, నాలుగు సంవత్సరాల బాలిక చెల్లెలు ఇద్దరిని చాక్లెట్ ఇస్తానని చెప్పి 2024 జూలై 4 న తేదీన తన ఇంట్లోకి తీసుకొని వెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. వారి అరుపులకు నాగేశ్వరరావు పారిపోయాడు. ఈ విషయమై బాలిక తండ్రి 2024 జూలై 5న ఇల్లందు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేశారు. అప్పుడు ఇల్లందు డిఎస్పి ఇన్చార్జిగా వ్యవహారిస్తున్న కొత్తగూడెం డిఎస్పి ఎస్కే.అబ్దుల్ రెహమాన్ విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను ధర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసారు. ప్రాసెక్యూషన్ తరఫున కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం జడ్జి భూక్యా నాగేశ్వరరావు పై నేరం రుజువు అయినందున అతనికి జీవిత ఖైదు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషిచేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, ఇల్లందు సీఐ సత్యనారాయణ, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి, భరోసా సెంటర్ కొత్తగూడెం లీగల్ ఆఫీసర్ గద్దాడ శిరీష, కోర్ట్ నోడల్ ఆఫీసర్ ఎస్సు జి.ప్రవీణ్ కుమార్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని, కోర్టు డ్యూటీ ఆఫీసర్ తాళ్లూరి శ్రీనివాసరావులను ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం



- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య
- సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం

**ఖమ్మం, ఏప్రిల్ 10(మనం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు. సన్నబియ్యం సంబరాల్లో భాగంగా ఖమ్మం నగరంలో 32వ డివిజన్లో సన్నబియ్యం లబ్ధిదారు రత్నావత్ వీరమ్మ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా పెద్దలందరూ కడుపు నిండా తినాలనే ఒక మంచి నిర్ణయంతో సన్నబియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకమన్నారు. ఈ పథకంపై ప్రభుత్వం 13500 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దయానియంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలకు శత విధాల ప్రయత్నిస్తోంది తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేదల కండల్లో ఆనందాలు, హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ కంటెస్టెంట్స్ కార్పొరేటర్ దివ్య శంకర్ నాయక్, ఏలూరి రజినీ, బిక్కసాని స్వరూప, ఊరుకొండ చంద్రిక తడితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ సాగు ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వారంలోగా రైతులకు మామిడి పండ్ల విక్రయానికి తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు
- మామిడి పండ్ల కొనుగోలుదారుల, అమ్మకందార్ల సమావేశంలో కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 10(మనం బ్యూరో):** సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేసిన పంట ఉత్పత్తుల వినియోగం వల్ల మనకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం స్థానిక గ్రాండ్ గాయత్రి హోటల్ లో జరిగిన మామిడి పండ్ల కొనుగోలు, అమ్మకందారుల సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశంలో కూడా లాభదాయక వ్యవసాయం నడవడం లేదని, అమెరికా, ఇంగ్లాండ్, రష్యా, యూరోప్ లాంటి దేశాలలో కూడా ప్రభుత్వ సబ్సిడీ 90 శాతం వరకు ఉంటేనే వ్యవసాయం చేయగలుగుతున్నారని, నేటికీ వారి ఆహారం కూడా చాలా వరకు మన దేశం నుంచి వెళుతుందని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు, ఉత్పత్తి రంగాలు మాత్రమే కాదని, మనమంతా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చామని, వ్యవసాయాన్ని మరిచిపోతే మన అస్తిత్వం కోల్పోతామని అన్నారు. వ్యవసాయం ఉంటేనే మనకు ఆహార భద్రత ఉంటుందని, 50 సంవత్సరాల క్రితం దేశంలో ఆహార సంక్షోభం ఉండేదని, అమెరికా వంటి దేశాలు అందించే ధాన్యంపై ఆధార పడ్డామని, హరిత విప్లవం తర్వాత దేశం ఆహార స్వాలంభన సాధించిందని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యంగా కూడా మన దేశం ఎదగాలని, మన పూర్వీకులు చాలా ఆరోగ్యంగా ఉన్నారని, మన జనరేషన్ లో మాత్రం ఆరోగ్యం తగ్గిపోతుందని అన్నారు. సేంద్రీయ వ్యవసాయం ప్రస్తుతం చాలా అవసరమని అన్నారు. ఎరువులు, మందులు వాడకుండా పండించిన వ్యవసాయ పంటలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. మార్కెట్ లో రైతులకు మంచి రేటు అందించాలని,





రైతులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని, రైతు ఒత్తిడితో తన పంట అమ్మకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో వారం రోజులలో మామిడి పండ్ల అమ్మకం కోసం తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేస్తామని, రైతులు నేరుగా వినియోగదారులకు పండ్లు అమ్ముకోవచ్చని అన్నారు. రాబోయే సంవత్సరంలో మార్కెటింగ్ సీజన్ సమయానికి జిల్లా మంత్రి వర్యులతో చర్చించి శాశ్వతంగా మామిడి పండ్ల మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. మధ్యవర్తులను వీలైనంత మేరకు తగ్గిస్తూ అధిక లాభం రైతులకు చేకూరేలా కృషి చేస్తామని అన్నారు. రైతులకు అర్థమయ్యేలా వ్యవసాయ అధికారులు సూచనలు జారీ చేయాల్సి ఉంటుందని, ప్రతి నెలా జిల్లాలో రైతు సదస్సులు పొలాల్లో పెట్టుకోవాలని, బాగా పంటలు పండిస్తున్న రైతుల దగ్గరకు ఇతర రైతులను తీసుకుని వెళ్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సమావేశానికి సంబంధించి బ్రోచర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. అధికారులు మామిడి సాగు, కోతలు, సస్యరక్షణ, మార్కెటింగ్ పై అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, హార్టికల్చర్ జెడి బాబు, ఆపేడ మేనేజర్ నాయుడు, యూనివర్సిటీ డైరెక్టర్ కిరణ్, రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వర్లు, గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, హార్టికల్చర్ అధికారులు వేణు, నగేష్, విష్ణు, అపర్ణ, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక దృష్టి

**ఖమ్మం, ఏప్రిల్ 10(మనం న్యూస్):** మైనర్ డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థుల వేసవి సెలవులు దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన తనిఖీలో ర్యాష్ డ్రైవింగ్ అదేవిధంగా మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ పట్టుబడ్డుతున్నారని తెలిపారు. గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని, ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటినిఅమర్చుతూ.. పాదచారులను భయభ్రంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వాన్ని బదనాం చేస్తే సహించేది లేదు

- ఎమ్మెల్యే కోరం కనకయ్య
- ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన
- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- 97 లబ్ధిదారులకు సిఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**గార్ల, ఏప్రిల్ 10(మనం న్యూస్):** నిరుపేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని బధనామ్ చేసేలా అధికారులు ప్రవర్తిస్తే సహించేదిలేదని ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సును కాంక్షించి అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మండల పరిధిలో కాంగ్రెస్ శ్రేణులతో సమన్వయంతో గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనుకయ్య శ్రీకారం చుట్టి శంకుస్థాపన చేశారు.మండల పరిధిలో బి.ఆర్.ఎన్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన, స్థానిక పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్లో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన రూ.35 లక్షల వ్యయంతో కూడిన సైడ్ డ్రైనేజీ పనులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో ఏర్పాటుచేసిన సమావేశంలో 97 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పి.ఎస్.సి.ఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్యక్షతన ఎమ్మెల్యే అశోక్ పంపిణీ చేశారు.అనంతరం సత్యనారాయణపురం రోడ్ లో గల తిరుపతమ్మ తల్లి ఆలయ పరిధి పరిసరాల్లో యాసంగి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, ముల్కనూర్ గ్రామపంచాయతీలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన రూ.35 లక్షల వ్యయంతో కూడిన సైడ్ డ్రయిన్స్, సీసీ రోడ్లకు కాంగ్రెస్ శ్రేణులతో పాటుగా ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, మాజీ జెడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి, డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీలు వెంకట్ లాల్, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండ రాము గౌడ్, డిపిఓ హరిప్రసాద్, ఎమ్మార్వో క్రిష్ణవేణి, ఎంపీడీవో మంగమ్మ, హౌసింగ్ పీడీ రాజయ్య, సీఐ రవికుమార్, ఏఓ రామారావు, ఎంఈఓ వీరభద్రరావు, ఎస్సు ఎస్.కే రియాజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాగరాజు, భూక్య నాగేశ్వరరావు, రామ్ సింగ్ నాయక్, సిహెచ్ కోటేష్, వెంకట్ ,హరి ,రవి ,రమేష్ ,మోతిలాల్, అశోక్, సుందర్, చిలక బాబు, కట్ట శ్రీను, లెనిన్ ,పాషా, బన్సీలాల్, హాథిరాం, శ్రీను, వెంకయ్య వెంకటరెడ్డి ,పి.కిషన్ ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యతోనే మన జీవితాలలో వెలుగులు

- ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

**ఖమ్మం, ఏప్రిల్ 10(మనం న్యూస్):** చీకటిలో, దారిద్యంలో, ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా అణగారిన మన బ్రతుకులువిద్యతోనే బాగుపడతాయని, మన జీవితాలలో వెలుగులు నింపుతాయని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మహనీయుల జయంతి మాసోత్సవాలను పురస్కరించుకొని మహిళలు విద్య, చట్టాలు పరిష్కార మార్గాలు అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్రం సిద్ధించి అనేక దశాబ్దాలు గడిచిన దళిత వర్గాలు అంటే సమాజంలో చిన్న చూపు , వివక్షత ఇంకా సమస్య పోలేదని ఫాదర్ ప్రవీణ్ కుమార్ హత్య ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. దేశంలో బహుజనులైన వారు పాలకులుగా ఉండాల్సి ఉండగా కేవలం కొద్ది శాతం మంది మాత్రమే పాలించడం వెనుక విద్య ముఖ్య కారణంగా అభివర్ణించారు. దేశానికి స్వాతంత్రం రాకముందు దేశంలోని బడుగు బలహీన అణగారిన వర్గాల దీనస్థితి లో మార్పులు తీసుకుని వచ్చేందుకు మహాత్మ జ్యోతిబా పూలే చేసిన కృషి , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో మనకు పొందుపరిచిన హక్కులు వల్లనే నేడు మనం ఈమాత్రమైన జీవితాలను అనుభవిస్తున్నామన్నారు. గుడిసె కూడా లేని



కేవలం పశువుల పాకలో తాను తన తల్లిదండ్రులు జీవించిన ఆనాటి పరిస్థితులను వివరిస్తూ పూలే , అంబేద్కర్ తమ జీవితాలను త్యాగం చేసి తమలాంటి వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం చేసిన అనేక చట్టాలు ,నిర్మించిన పాఠశాలలు, ఏర్పాటుచేసిన హాస్టళ్ళు, పూలే ,అంబేద్కర్ లా ఉద్యమాలు తనలాంటి వాడిని దేశ విదేశాలలోపాఠాలు ,ప్రసంగాలు చేసే స్థాయికి తీసుకెళ్లాయన్నారు. కాబట్టి విద్య అవశ్యకతను గుర్తించి, తమ పిల్లలను మాత్రమే కాకుండా తాము కూడా చదువుకొని, సమాజం, రాజ్యాంగం గురించి అవగాహన చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న రోజులలో మీరు బాగుపడటమే కాకుండా సమాజాన్ని కూడా బాగు చేసే ప్రయత్నాలను ఇప్పటినుండే ప్రారంభించాలని సూచించారు. ఎస్బిఐ టి విద్యా సస్థల డైరెక్టర్ ధాత్రి మాట్లాడుతూ పూలే వంటి మహనీయుల జీవిత చరిత్రలను విస్తృత పర్చాలని సూచిస్తూ పూలే ,అంబేద్కర్ వంటి వారి కృషితోనే ప్రస్తుతం తాను ఈ స్టేజి పై నిలబడి మాట్లాడుతున్నానని తెలిపారు. ఆదివాసి మహిళ పారిశ్రామికవేత్త బిఎన్ .రత్న మాట్లాడుతూ విద్య తోపాటు మహిళలకుస్వాలంబన ముఖ్యమైన అవసరమన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త శ్రీకళ మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను ఒక అభ్యాసనగా మాత్రమే కాకుండా వారి ఆశయాలను ముందుకు తీసుకునే వెళ్లే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. లెక్చరర్ విజయ్ కుమారి మాట్లాడుతూ మన అణగారిన వర్గాల అభ్యున్నతికి సమాజంలోని వెళ్ళుని పోయిన రుగ్మతలను రూపుమాపే క్రమంలో తొలి సామాజిక ఇంజనీర్లుగా బుద్ధుడు, పూలే మొదటి వరుసలో ఉన్నారని, వారి ఆశలు, ఆశయాలకు అనుగుణంగా ఈనాటి నుండి మనం మన జీవితాలను అంకితంమొనర్చాలనిసూచించారు. తొలుత మహనీయులు, వీరనారీమణుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాయకులు ఫక్రుద్దీన్, కొమ్ము రమ, విజయ్ ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. అనంతరం రాజ్యాంగ పీఠిక పై ప్రమాణం చేయించారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, సామాజిక ఉద్యమకారులు, గిరిజన నాయకులు సురేష్ నాయక్, వీరన్న నాయక్ , మీగడ రామారావు ,పగిడిపల్లి నాగేశ్వరరావు , నకిరీ కంటి సంజీవరావు ,రవీందర్ నాయక్ , శివ , రమేష్,మేఘన, సుజాత ,రమణి, అఖిల్, నాగలక్ష్మి, జగదీష్ ,మురళి ,సత్యనారాయణ ,సమితి నాయకులు త్రివేణి , జ్యోతి , విజయ, సుశీల, కవిత, రమా , కల్పన ,చందు ,లక్ష్మి ,నాగేంద్ర ,ఝాన్సీ ,ప్రమీల ,పూజ శ్రీ ,సుభద్ర, భవాని ,ఉషా, లలిత, సునీత, శ్రీదేవి ,స్వాతి, చంద్ర శ్రీ ,తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకం ఎంతో గొప్పది

- జూమ్ మీటింగ్‌లో ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం, ఏప్రిల్ 10(మనం న్యూస్):** రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో బువ్వ పెట్టే పథకం ఎంతో గొప్పదని.. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మంత్రి ఉత్తమ్ నిర్వహించిన జూమ్ మీటింగ్ లో ఎంపీ రఘురాం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కారు దొడ్డు బియ్యం సరఫరా చేసిందని.. వాటిని పేదోళ్లు తినలేక ఇబ్బంది పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.13 వేల కోట్లు వెచ్చించి.. పేదలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తోందని చెప్పారు. ఇటీవల ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఏన్కూరులో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ ప్రస్తావించారు. ఎంపీ మాదిరిగానే.. పార్టీ ఎమ్మెల్యేలు వారివారి నియోజకవర్గాల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించారు. ఖమ్మం జిల్లా అంశాలపై ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న, మరమ్మతులు అవసరమైన నీటిపారుదల శాఖకు సంబంధించిన చిన్న తరహా ప్రాజెక్టుల గురించి వివరించారు. పనులు పూర్తి చేయించాలని కోరారు.



# రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు


- ఐకెపి సెంటర్లు 70, మెప్మా సెంటర్లు 4,పీఎసీఎస్ సెంటర్లు160,
- రబీలో 2,87,297, మెట్రిక్ టన్నుల వరి ధాన్యం అంచనా
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ , ఏప్రిల్10( మనంప్రతినిధి):** గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో రబీ 2024 - 25 , వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల అవగాహన సదస్సు లో పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి అదనపు కలెక్టర్ అమరేందర్, ఆయా శాఖల అధికారుల, రైస్ మిల్లర్లతో, కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25, రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు పగడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లను చేయాలన్నారు. జిల్లా నుండి ఈ సీజన్లో (2,87,297, ) రెండు లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల తొంభై ఏడు, మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ అధికారులు వేశారని తెలిపారు. జిల్లాలో 234,( ఐకెపి సెంటర్లు 70, మెప్మా సెంటర్లు 4,(అఇఖి సెంటర్లు160, ) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం వరి ధాన్యం క్వింటాల్ కు రూ 2320/-, సాధారణ వరి రకంనకు రూ. 2300/- లు, సన్న రకం ధాన్యాన్ని కి అదనంగా 500 రూ.లు బోనస్ చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 15, లోగా 234 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించా లని, కోనుగొలు కేంద్రానికి



ధాన్యం తీసుకువచ్చిన నాటి నుండి మిల్లులకు తరలించే వరకు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సన్నబియ్యానికి దొడ్డు బియ్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు, ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని త్రాగునీరు, షామియానా, కుర్చీలు ఏర్పాటు చేయాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం సేకరణ కు సంబంధించిన వివరాలను ట్యాబ్ లో ఎంట్రి ఎరోజు కారోజు పూర్తిచేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎవైన సంఘటనలు సంబంవించి నట్లయితే వెంటనే పై అధికారుల దృష్టికి వెంటనే తీసుకువేళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి దాన్యం తరలింపునకు , లారీల కొరత ఏర్పడకుండా చూడాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడిక్లినర్లు, తేమశాతం కొలుచు మిషన్ లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చె ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తూకాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరిగిన బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ



**కరీంనగర్ టౌన్,ఏప్రిల్10( మనంన్యూస్):** హౌసింగ్ బోర్డ్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాపు వాడ ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి కేంద్రం లో గురువారం జరుగుతున్న ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంప్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పరిశీలించారు .అక్కడ వచ్చిన మహిళల కు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.తర్వాత కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరేపల్లి బస్తీ దావఖానలను తనిఖీ చేశారు. ఆయా ఆరోగ్య కేంద్రాలలోని హాజరు పట్టిక, రికార్డులను తనిఖీ చేసి ఫార్మసీ స్టోర్స్ లో మందుల నిల్వలను ,పేషెంట్లకు పంపిణీ చేస్తున్న మందులను పరిశీలించారు. ఎన్ సి డి క్లినిక్ లోని అధిక రక్తపోటు డయాబెటిస్ రోగుల వివరాలను వారికి అందుతున్న మందుల వివరాలు ఇతర రికార్డులను పరిశీలించి, మందుల నిల్వలను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి ప్రసాద్ , ఎన్ హెచ్ఎం డిపిఓ స్వామి , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ పక్షం పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ఏప్రిల్ 10 మనం ప్రతినిధి:** జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఇన్చార్జ్ జిల్లా సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్రావులతో కలిసి సి.డి.పి.ఓ.లు, సమన్వయకర్తలు, సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు అంగన్వాడి కేంద్రాలలో కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. మహిళ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డకు 2 సంవత్సరాల వయసు వచ్చే వరకు గడిచే బిడ్డ ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోషణ్ ట్రాకర్ యాప్ వినియోగం, పోషకాహార లోపాన్ని నివారించడం, పిల్లలలో



ఊబకాయాన్ని అరికట్టేందుకు ఆరోగ్యకరమైన జీవశైలిని రూపొందించడంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు ప్రతినెలా బరువు పరిశీలించుకోవాలని, సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. పిల్లలలో మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పిల్లల బరువు, ఎత్తు, చుట్టుకొలతలు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో పౌష్టిక ఆహారం, మందులు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్ కొరకు సంబంధిత కేంద్రం అంగన్వాడీ టీచర్ గుర్తింపు కార్డు అందించాలని తెలిపారు. ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అంగన్వాడీల ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ.లు విజయలక్ష్మి, రేష్మ, మనోరమ, జిల్లా సమన్వయకర్త రజిత, ప్రాజెక్టు సహాయకురాలు శ్యామల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మిత్రుడి జ్ఞాపకార్థం వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

**చిగురుమామిడి, ఏప్రిల్ 10 (మనం న్యూస్):** తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతడి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ ను గురువారం అందజేసి శభాష్ అనిపించుకున్నారు. చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం చెందిన 2003-04 పదవ తరగతికి చెందిన పత్తెం సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతడి జ్ఞాపకార్థం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సహాయం చేయాలని స్నేహితులంతా నిర్ణయించుకొని రూ.20వేల రూపాయల విలువ చేసే వాటర్ ప్యూరిఫైయర్ తోపాటు వాటర్ సప్లై,పవర్ సప్లై అందేలా ఏర్పాటుచేసి సంతోష్ తల్లి భారతవ్వ చేతుల మీదుగా పాఠశాల హెచ్ఎం గోనె శివరాం, కార్యదర్శి సంపత్ సమక్షంలో వాటర్ ప్యూరిఫైయర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యదర్శి సంపత్ మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితుని జ్ఞాపకార్థం ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయ విషయమన్నారు. కార్యక్రమంలో సంతోష్ కుటుంబ సభ్యులు స్వప్న,విష్ణు తేజ,పూర్వ విద్యార్థులు సుంకరి శ్రీనివాస్,శ్రీమూర్తి శ్రీనివాస్, పత్తెం రమేష్(పీఆర్పీ న్యూస్), మేడబోయిన రాజు, గైని శ్రీనివాస్, చిలుమోజు శ్రీకాంత్, బత్తిని రవిందర్, బేడిగం రమేష్, పెసరి శ్రీనివాస్, శ్రీమూర్తి చిన్న శ్రీనివాస్, జీల రమేష్, జీల రాజు, గైని శ్రీకాంత్, దారబోయిన మహికాంత్, శ్రీమూర్తి పెద్ద శ్రీనివాస్,బొల్లి రమేష్,శనిగరం విజయ్, గంధం శ్రీధర్, శనిగరం రాజు,నాగరాణి,కనకలక్ష్మి, ప్రణిత,స్వప్న,రేణుక, సునీత, స్రవంతి,లత, ప్రవళిక, శ్రీలత, మిగతా విద్యార్థులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో తరుగు విధించొద్దు



- చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

**కరీంనగర్, ఏప్రిల్10(మనం బ్యూరో):** రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంలో ఎలాంటి తరుగు, కోతలు విధించవద్దని, ధాన్యం కల్లాల వద్ద రైతులకు అన్ని వసతులు కల్పించాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల శాఖ అధికారులతో, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ప్రభుత్వం ఎటువంటి లోటూ రానివ్వడం లేదని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గంలో ఒక్క గుంట భూమి కూడా ఎండిపోకుండా చివరి ఆయకట్టు వరకు సాగు నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. గత కొనుగోళ్లలో రైతుకు 48 గంటల్లోగా ధాన్యం విక్రయ సొమ్ము చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు.యాసంగి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుకు కావలసిన అన్ని వసతులు, సౌకర్యాలను కల్పించాలని సూచించారు. తేమ, తాలు పేరిట ధాన్యంలో కోతలు, కటింగ్ వంటివి చేయరాదని అన్నారు. రైతులు ఎక్కువ కాలం కల్లాల వద్ద నిరీక్షించకుండా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా చేసే లారీలు వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లరకు తరలించాలని అన్నారు. రైస్ మిల్లర్ల సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో గత పంట సీజన్లలో ఎలాంటి కోతలూ లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుత యాసంగిలోనూ అదే తరహాలో కొనుగోళ్లు జరపాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కట్టింగ్ విధించవద్దని మిల్లర్లను ఆదేశించారు. రైతులు శుభ్రమైన, పక్వానికి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా గతంలోనే హార్వెస్టర్లకు సమావేశం నిర్వహించామని తెలిపారు. షెడ్యూల్ హార్వెస్టింగ్ పై కూడా అవగాహన కల్పించామని అన్నారు. కాబట్టి ఈసారి మిల్లర్లకు ఇబ్బందులు ఉండవని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు పాల్గొన్నారు.

## నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో

# శ్రీ చైతన్య విద్యార్థి ప్రతిభ

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 10(మనం న్యూస్):** నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025 లో శ్రీ చైతన్య స్కూల్ వరుసగా 13వ సారి విజయ దుందుభి మోగించిందని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ డైరెక్టర్ శ్రీధర్ శ్రీవిద్య వెల్లడించారు. 25 దేశాలు పాల్గొన్న ఈ పోటీలో భారత్ కి మొత్తం 60 అవార్డులు రాగా, అందులో సగం తమకే వచ్చినట్లు పేర్కొన్నారు. అయితే 30 అవార్డు విన్నింగ్ ప్రాజెక్టులో 369 మంది విద్యార్థులు పాల్గొన్నారని, అందులో ఒక ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి చెందిన కరీంనగర్ జోన్ కు సంబంధించి బోయవాడ శ్రీ చైతన్య పాఠశాల 9వ తరగతి చదువుతున్న మిథున్ పటేల్ ప్రాజెక్ట్ ఓసిరీస్ కు ఈ అవార్డు రావడం విశేషమని పాఠశాల ప్రిన్సిపల్ న్యాలకొండ పద్మజ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల ఏజీఎం ఎస్ రాజు కోఆర్డినేటర్ ప్రవీణ్ అభిందించారు. ఈ



కార్యక్రమం లో డీన్ విజయకృష్ణ, నాసా ఇంచార్జ్ రంజిత్, రమేష్ , జోనల్ పీ ఈ టీ శ్రీకాంత్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ (నరేగ) పనుల పరిశీలన

**నవాబుపేట, 10 ఏప్రిల్ (మనం న్యూస్ ):** మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఎన్ఆర్ఈజీఎస్( నరేగ)పనులను ఎంపీడీవో జయరాం నాయక్ ఏపీవో జ్యోతి, పంచాయతీ కార్యదర్శి, ఫీల్ అసిస్టెంట్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఉపాధి హామీ పనుల పారదర్శకత ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పారదర్శకంగా చేపట్టి పూర్తి చేయాలని ఎంపీడీవో జయరాం నాయక్ ఆదేశించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడాలన్నారు. మస్టర్రోల్ను పరిశీలించి అన్ని రిజిస్టర్లు స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, పనుల



పురోగతికి చెందిన వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఫీల్ అసిస్టెంట్ ను ఆదేశించారు. అనంతరం కామారం గ్రామంలోని నర్సరీని సందర్శించి, ప్రతిరోజు మూడు పూటలా మొక్కలకు నీరు పోయాలని వేతన దారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జ్యోతి, ఫీల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, ఎన్ఆర్ఈజీఎస్ వేతనదారులు తదితరులు పాల్గొన్నారు..

# చోరీ చేసిన మొబైల్ ఫోన్ల అందజేత





**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10 (మనం ప్రతినిధి) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆధ్వర్యంలో గురువారం రోజున సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన,చోరీకి గురైన సుమారు 10లక్షల రూపాయల విలువ గల 100 ఫోన్ ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ ల యజమనులకి అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వరడ్స్ వంటివి మొబైలో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వరడ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందని అన్నారు.సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సీఈఐఆర్ పోర్టల్ ను 17-మే-2023 లో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని,ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్పీ వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.జిల్లాలో ఇప్పటి వరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 1887 ఫోన్ లు గుర్తించి 1587 ఫోన్లను సబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందించడం జరిగిందని,జిల్లాలో ఫోన్ల 84.1శాతం తో రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందన్నారు. జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ రాజా తిరుమలేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించరు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, ఐ టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి, ఎస్.ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

**జిల్లా కేంద్రంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో..**

**మహబూబ్ నగర్, 10 ఏప్రిల్ (మనం న్యూస్):** జిల్లా కేంద్రంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవలి కాలంలో దొంగతనానికి గురైన మొత్తం 100 మొబైల్ ఫోన్లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి, వాటిని బాధితులకు స్వయంగా జిల్లా ఎస్పీ డి. జానకి అందజేశారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన పోలీసు కార్యాలయం కవాతు మైదానంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంలో ఎస్పీ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్లు చోరీకి గురైన పౌరులు సిఈఐఆర్ (సెంట్రల్ ఈక్వాయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా తమ ఫోన్లను ట్రాక్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని వివరించారు. చోరీ జరిగిన వెంటనే సీఈఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం ద్వారా దొంగతనమైన మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించవచ్చని, ఇది ప్రభుత్వ ప్రవేశపెట్టిన ప్రగతిశీల టెక్నాలజీపై ఆధారపడిన ఒక గొప్ప సాధనమని చెప్పారు. సైబర్ క్రైమ్ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎస్పీ స్వయంగా సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఓటీపీ మోసాలు, బ్యాంకింగ్ మోసాలు వంటి అంశాలపై వివరణ ఇచ్చారు. ప్రజలలో ఉన్న అవగాహన స్థాయిని అంచనా వేయడానికి ఎస్పీ కొన్ని ప్రశ్నలు అడిగారు. ఈ ప్రశ్నలకు సరిగా సమాధానాలు ఇచ్చిన ఎలికిచర్ల గ్రామానికి చెందిన అడ్డకల శివుడు 'బెస్ట్ సిటిజన్' గా ఎంపికై ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నాడు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టూ టౌన్ పోలీస్ సిబ్బందిని అలాగే టెక్నికల్ ఇన్చార్జి ఎస్సై రాఘవేందర్ ఆధ్వర్యంలో సి ఈ ఐ ఆర్ ద్వారా ఫోన్లను గుర్తించి రికవరీ చేయడంలో విశేష కృషి చేశారు. వారి సేవలకు గుర్తింపుగా జిల్లా ఎస్పీ వారిని క్యాష్ రివార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ రాములు, సాయుధ రిజర్వ్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి సి ఆర్ బి డీఎస్పీ రమణా రెడ్డి, ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ఉద్దీన్, ఆర్ ఐ లు కృష్ణయ్య మరియు రవి, టూ టౌన్ ఎస్సై విజయ భాస్కర్, ఆర్ఎస్ఐ రవి, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు సైబర్ భద్రత, ప్రజల ఆస్తుల రక్షణపై ఎంతగానో కట్టుబడి ఉన్నారని, ప్రజలకు నమ్మకమైన శ్రేయోభిలాషులుగా నిలిచారని మరోసారి నిరూపించారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో సిబ్లింగ్స్ డే వేడుకలు

**కరీంనగర్ ఎడ్యూకేషన్, ఏప్రిల్10( మనంన్యూస్)** : స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ పాఠశాలలో జాతీయ సిబ్లింగ్స్‌డే (తోబుట్టువులు) వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విధ్యాసంస్థల ఛైర్మన్ నరేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోబుట్టువుల దినోత్సవం ద్వారా ఆనందాన్ని పెంపొందించ వచ్చని , కుటుంభం పట్ల భాద్యతాయుతంగా వ్యవహరింప చేయవచ్చని, గృహాలలో సంతోషాన్ని ఇచ్చేది తోబుట్టువులేనని తెలిపారు. వేడుకలలో బాగంగా చిన్నారులు ప్రదర్శించిన బాహి.. బహన్ హమారా బాహిబహన్, అన్నదమ్ముల ,అక్కాచెల్లెళ్ల అనుబంధం నృత్యాలు ఆలోచిపం చేశాయి .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.



# చేయూతను అందిపుచ్చుకుని గౌరవప్రదమైన జీవనాలు వెళ్లదీయాలి

- **జిల్లా జడ్జి సునీత కుంచాల హితవు**

**నిజామాబాద్, ఏప్రిల్ 10(మనం ప్రతినిధి:** వివిధ పరిస్థితుల కారణంగా సమాజంలో దుర్భర స్థితిలో జీవనాలు వెళ్లదీస్తున్న వారికి తోడ్పాటుగా నిలిచేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున అందిస్తున్న చేయూతను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని గౌరవప్రదమైన జీవనాలు వెళ్లదీయాలని జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల హితవు పలికారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మినీ మోడ్యూల్ క్యాంపు నిర్వహించారు. దాతల సహకారంతో పలువురికి కుట్టు మెషీన్లు, ప్రభుత్వ బాలికల పాఠశాలలు, డిచ్పల్లి మానవతా సదన్, కస్తూర్బా విద్యాలయాలకు సానిటరీ నాప్కిన్ వెండింగ్ మెషీన్లు పంపిణీ చేశారు. లేబర్ డిపార్ట్మెంట్ తరపున అసంఘటిత రంగ కార్మికులకు గుర్తింపు కార్డులను, మెప్మా ఆధ్వర్యంలో 21 స్వయం సహాయక సంఘాలకు రూ. 2.50 కోట్ల విలువ గల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును అందజేశారు. జిల్లా జడ్జితో పాటు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ, ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు, అసంఘటితరంగ కార్మికులు వంటి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చి, సమాజంలోని పేదరిక నిర్మూలనకు పాటుపడాలనే జాతీయ న్యాయ సేవా సంస్థ లక్ష్యానికి అనుగుణంగా డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఈ మోడ్యూల్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదివరకు కూడా విద్యార్థినులు, యువతులకు స్వీయ రక్షణలో శిక్షణ కార్యక్రమాలను, పలువురికి అవుట్ సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగాలను కల్పించామని, అనాధ బాలికలను దత్తత తీసుకుని కార్పొరేట్ విద్య సంస్థలలో చదివించడం జరుగుతోందని, డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల విద్యార్థులకు అవగాహన వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. ఏకకాలంలో 14 వేల



మంది విద్యార్థినులు, యువతులకు కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదయ్యిందని హర్షం వెలిబుచ్చారు. జిల్లా యంత్రాంగంతో పాటు, అన్ని శాఖలు, అన్ని వర్గాల వారి సహకారంత్, తోడ్పాటుతోనే డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టగలిగామని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక తోడ్పాటును అందించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అందించిన సహకారం మరువలేనిదని జిల్లా జడ్జి డీఎల్ఎస్ఏ తరపున కృతజ్ఞతలు తెలిపారు. వివిధ వర్గాల వారికి అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఎంతగానో పని ఒత్తిడితో కూడుకుని ఉండే విధుల్లో కొనసాగుతున్నప్పటికీ జిల్లా జడ్జి విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం తరపున భాగస్వామ్యం అయ్యే అవకాశం లభించడం సంతోషాన్ని కలిగించిందని, ఇకముందు కూడా డీఎల్ఎస్ఏ కార్యక్రమాలకు తప్పనిసరిగా సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఆయా వర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందిస్తున్న తోడ్పాటును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకున్నప్పుడే నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలకు సార్థకత చేకూరుతుందని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, పేదరికం అంటే కేవలం ఆర్థికపరమైనది మాత్రమే కాదని, అందాల్సిన సేవలు అందకపోవడం, విద్య, వైద్య సేవలకు దూరంగా ఉండడం వంటివి కూడా పేదరికంగానే పరిగణించబడతాయని అన్నారు. ఎవరికి వారు తమ హక్కుల గురించి అవగాహన కలిగి ఉన్నప్పుడే, వాటిని పరిపూర్ణంగా పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఏదైనా విషయంలో హక్కులకు భంగం కలిగితే వాటి కోసం వివిధ మార్గాలలో కృషి చేయవచ్చని సూచించారు. వివిధ వర్గాల వారికి డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో తోడ్పాటును అందించేందుకు జిల్లా జడ్జి కనబరుస్తున్న చొరవ ఎంతో అభినందనీయమని ప్రశంసించారు. ఈ తరహా తోడ్పాటును సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలని పిలుపునిచ్చా రు. ఈ సందర్భంగా కుట్టు మెషీన్లు, సానిటరీ నాప్కిన్ వెండింగ్ మెషీన్లు సమకూర్చిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక కిడ్నాప్ కేసును 72 గంటల్లో చేదించారు

- **బిడ్డను తల్లి చెంతకు చేర్చిన పోలీసులు**
- **వివరాలు వెల్లడించిన ఏసిపి రాజా వెంకట్ రెడ్డి**

**నిజామాబాద్ క్రైమ్,ఏప్రిల్ 10(మనం న్యూస్):** ఈనెల ఆరవ తేదీన బాలిక కిడ్నాప్ కేసును పోలీసులు 72 గంటల్లో చేదించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఏసీపీ రాజా వెంకటరెడ్డి ఏసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.నిజామాబాద్ నగరంలోని గాంధీ చౌక్ లో అమ్మమ్మ వద్ద నిద్రిస్తున్న మూడు సంవత్సరాల బాలికను మీర్జాపూర్ గ్రామం మద్నూర్ మండలంకు చెందిన బాలాజీ గైక్వాడ్ అనే నేరస్థుడు బాలికను కిడ్నాప్ చేశాడు. అనంతరం నిద్రలేచిన అమ్మమ్మ మనుమరాలు కనిపించకపోవడంతో వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ ఫుటేజ్ ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. మహారాష్ట్రలోని ఉమ్రి తదితర ప్రాంతాల్లో రైలు మార్గం ద్వారా వెళ్లినట్లు గుర్తించి ఎత్తుకెళ్లిన నిందితుడి కోసం అన్వేషించారు. ఎట్టకేలకు నేరస్థుడు ఎత్తుకెళ్లిన బాలికను మద్నూర్ మండలం మిర్జాపూర్ గ్రామంలోని తన సోదరుడు గైక్వాయిడ్ సూర్యకాంత్ ఇంటిలో దాచి ఉంచినట్లు ఏసిపి వెల్లడించారు. కిడ్నాప్కు గురైన బాలికను సోదరులు



ఇద్దరు కలిసి బాలికను అమ్ముకునేందుకు ప్లాన్ వేశారని తెలిపారు. పోలీసు బృందాలు ఆ ఇంటిపై సోదాలు నిర్వహించి బాలికను సురక్షితంగా కిడ్నాపర్ల చేరనుండి విడిపించడం జరిగిందన్నారు. కిడ్నాప్ కు పాల్పడిన ప్రధాన సూత్రధారి బాలాజీ పరారీలో ఉండగా, అతని సోదరుడు సూర్యకాంత్ ను అదుపులోకి తీసుకొని అన్నారు. ప్రధాన సూత్రధారి బాలాజీ పై గతంలో బోధన్ లో హత్యకేసుతోపాటు బిచ్కుంద మండలంలో వాహనం చోరీ కేసు ఉన్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు కోసము ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు. బాలిక కిడ్నాప్ కేసుని చాకచక్యంగా చేదించిన వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి, ఎ ఎస్ ఐ షకీల్ , ఐదుగురు పోలీసు సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ క్యాష్ రివార్డ్ కోసం పోలీస్ కమిషనర్కు సిఫారసు చేశామన్నారు.

# అమృత్ - 2 పనులను త్వరతగతిన పూర్తి చేయాలి

- **అర్బన్ ఎమ్మెల్యే ధన్**

**నిజామాబాద్, ఏప్రిల్ 10(మనం న్యూస్):** సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఇందూర్ కార్పొరేషన్ కి అమృత్ -2 కింద జరుగుతున్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 162 కోట్లు,వాటర్ సప్లై 217 కోట్ల మంజూరు అయినా పనులపై సమీక్షా నిర్వహించడం జరిగిందన్నారు.నగరంలో 150 మాన్ హోల్స్ పునః నిర్మాణం చేసినట్లు అలాగే 45 కొత్తవి నిర్మాణం చేసినట్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేసినట్లు అలాగే వాటర్ సప్లై కొరకు రెండు కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పనులు జరుగుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యే కి నివేదిక ఇవ్వడం జరిగింది.వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని



ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరత గతిన పూర్తి చేయాలనీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. వేసవి కాలంలో నగర వాసులు మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు చర్యలు తీసుకోవాలని మంచినీటి ట్యాంక్ లు నాలా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతం చేసి వేసవిలోగ పూర్తి చేసి ప్రజా ఉపయోగంలో తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ తిరుపతి, డి ఈ నగేష్ రెడ్డి, మేఘ ఇంజినీర్ యువరాజ్, ఏ ఈ వినావాణి, సుకుమార్, సాయి చంద్, శివ కృష్ణ తదితరులు ఉన్నారు.

# పేద ప్రజలకు ఆపదలో ఆదుకోవడమే మా లక్ష్యం



- **మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**బాల్కొండ, ఏప్రిల్ 10(మనం న్యూస్):** ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఆదుకోవడమే తమ లక్ష్యమని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గురువారం బాల్కొండ నియోజకవర్గంలోని మెండోర మండలం దూదిగాం గ్రామనికి చెందిన షఫీ అనారోగ్యం కారణం గా నిమ్స్ ఆసుపత్రిలో చేరగా ఈ విషయం దూదిగాం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రావడంతో వారికి వైద్య ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 2 లక్షల ఎల్ ఓ సి నీ బాల్కొండ, ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అందజేశారు.

## జాతీయం- అంతర్జాతీయం

# రెచ్చగొడితే భయపడం: చైనా విదేశాంగ శాఖ

**బీజింగ్, ఏప్రిల్ 10:** అమెరికా విధించిన సుంకాలపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి మావో నింగ్ తీవ్రంగా స్పందించారు. ఈసందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్లపై ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ తీవ్రంగా స్పందించారు. తాము చైనీయులమని.. కవ్వింపు చర్యలకు భయపడమని పేర్కొంటూ ఒక పాత వీడియోను ఆమె పంచుకున్నారు. చైనా దిగుమతులపై 125 శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై నింగ్ ఎక్స్ వేదికగా ఒక పోస్టు చేశారు. 'మేము చైనీయులం. కవ్వింపు చర్యలకు భయపడం. టారిఫ్ల విషయంలో వెనక్కి తగ్గం' అని పేర్కొన్నారు. దీనికి ఆమె 1953 నాటి వీడియోను పంచుకున్నారు. నాడు కొరియా యుద్ధం నేపథ్యంలో చైనా నాయకుడు మావో జెడాంగ్ ప్రసంగించిన వీడియో అది. అందులో 'ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో మేము నిర్ణయించలేం.. అది అమెరికా ఇష్టం. ఇది ఎంతకాలం సాగినా మేము వెనక్కి తగ్గం. పూర్తిగా విజయం సాధించేవరకు పోరాడతాం' అని జెడాంగ్ పేర్కొన్నారు.అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతోంది. చైనా దిగుమతులపై ఉన్న 20 శాతం సుంకాలకు అదనంగా 34 శాతం విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. దీనిపై చైనా దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. బీజింగ్ చర్యపై ట్రంప్ భగ్గుమన్నారు. చైనాకు డెడ్లైన్ పెట్టి.. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేదంటే 104 శాతం టారిఫ్లు విధిస్తానని హెచ్చరించారు. ఈ బెదిరింపుల నేపథ్యంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం సుంకం విధిస్తున్నట్లు బీజింగ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో చైనాపై మరో 50 శాతం కలిపి మొత్తంగా 125 శాతం టారిఫ్‌ను విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇదిలాఉండగా.. ఇటీవల పలు దేశాలపై విధించిన సుంకాలపై ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. 90 రోజుల పాటు ఆయా టారిఫ్లను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అయితే, వాటిపై 10 శాతం సుంకాలు మాత్రం అమల్లో ఉంటాయన్నారు.

# సుంకాలపై 90 రోజుల బ్రేక్..

- **ట్రంప్ నిర్ణయానికి బాండ్లే కారణమా?**

**వాషింగ్టన్, ఏప్రిల్ 10:** టారిఫ్లపై 90 రోజుల ఊరట కల్పించారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్. మరి ఉన్నట్టుండి ఆయన ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణం ఏమై ఉండొచ్చు..!

ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలను వణికించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. చైనా మినహా అనేక దేశాలపై టారిఫ్ల అమలుకు 90 రోజుల విరామం ప్రకటించారు. సుంకాలపై ముందునుంచీ 'తగ్గేదేలే' అంటూ దూసుకెళ్లిన ట్రంప్.. ఇప్పుడు ఉన్నట్టుండి వాటిని ఎందుకు నిలిపివేశారన్నది చర్చనీయాంశంగా మారింది. దీనికి కారణం 'బాండ్ మార్కెటే' అంటున్నారు విశ్లేషకులు..!

ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై భారీస్థాయిలో ప్రతీకార సుంకాలతో విరుచుకుపడ్డారు ట్రంప్. దీంతో ప్రపంచ మార్కెట్లన్నీ భారీ ఒడుదొడుకులను చవిచూశాయి. అయితే, ఈ టారిఫ్ల కారణంగా వాణిజ్య యుద్ధ భయాలు నెలకొనడంతో పాటు అంతర్జాతీయ మాంద్యం రావొచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. ఇదే విషయాన్ని తోటి రిపబ్లికన్ నేతలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ పదేపదే హెచ్చరించారు కూడా..! అయినా అధ్యక్షుడు ట్రంప్ మాత్రం తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. 'ధనవంతులు అయ్యేందుకు ఇదే సరైన సమయం' అంటూ టారిఫ్లను సమర్థించుకున్నారు. ఈవిషయంలో తన నిర్ణయం ఎప్పటికీ మారదు అని గట్టిగా చెప్పారు. ఆయనకు సర్దిచెప్పేందుకు చేసిన ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి. అయితే, చివరి నిమిషంలో అనూహ్యంగా సుంకాలపై విరామం ప్రకటించడం గమనార్హం.

**ఆ ఒక్క కారణం వల్లేనా..?**

ట్రంప్ నిర్ణయం వెనక 'బాండ్ మార్కెట్ ' ఒక్కటే కారణమని తెలుస్తోంది. ఈ మార్కెట్లో నెలకొన్న పరిణామాలతో యూఎస్ ట్రెజరీ డిపార్ట్మెంట్లో మొదలైన ఆందోళనల వల్లే అధ్యక్షుడు వెనక్కి తగ్గినట్లు సమాచారం. ఈ ఆందోళనలను అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్.. ట్రంప్ దృష్టికి తీసుకెళ్లినట్లు కథనాలు వస్తున్నాయి.



అటు ట్రెజరీ మార్కెట్లో వేగంగా జరుగుతున్న అమ్మకాల గురించి వైట్‌హౌస్ ఆర్థిక సలహాదారులు కూడా అధ్యక్షుడికి వివరించారట..!

ఇదిలాఉండగా టారిఫ్లపై విరామం ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ బాండ్ మార్కెట్ గురించి ప్రస్తావించడం గమనార్హం. ''బాండ్ మార్కెట్ చాలా గమ్మత్తైనది. ప్రస్తుతం చాలా అద్భుతంగా ఉంది. దీని భవిష్యత్తు గురించి ప్రజలు ఇబ్బందిపడుతున్నారని అర్థమైంది. కొంతమంది కోపంగానూ ఉన్నారు'' అని ట్రంప్ అన్నారు.

**ఏంటీ బాండ్ మార్కెట్..**

కచ్చితమైన రాబడితో పాటు దీర్ఘకాలంలో నష్టభయం తక్కువగా ఉండే పెట్టుబడి సాధనం బాండ్లు. వీటిని జారీ చేసే సంస్థలు మదుపర్ల దగ్గరి నుంచి నిధులు సమీకరించి ఒక నిర్దిష్ట కాలంలో ముందుగా నిర్ణయించిన వడ్డీరేటు ప్రకారం తిరిగి పెట్టుబడిని చెల్లిస్తాయి. బాండ్లు, స్టాక్స్ మధ్య ప్రధాన వ్యత్యాసం ఏంటంటే.. కంపెనీలో స్టాక్ హోల్డర్లకు ఈక్విటీ వాటా ఉంటుంది. అదే బాండు హోల్డర్లకు కంపెనీలో క్రెడిటార్ వాటా దక్కుతుంది. చాలా దేశాల్లో ప్రభుత్వంతో పాటు పలు కార్పొరేట్ కంపెనీలు కూడా ఈ బాండ్లను జారీ చేస్తుంటాయి. ప్రభుత్వం జారీ చేసే బాండ్లకు సార్వభౌమ హామీ ఉంటుంది.

# జిన్పింగ్ చాలా స్మార్ట్.. సుంకాల నేపథ్యంలో ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు

**వాషింగ్టన్, ఏప్రిల్ 10:** చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఆ దేశ దిగుమతులపై 125 శాతం టారిఫ్లు విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో జిన్‌పింగ్‌పై ప్రశంసలు కురిపించడం గమనార్హం. ఈసందర్భంగా సుంకాలపై బీజింగ్ అమెరికాతో ఓ ఒప్పందం కుదుర్చుకోవాలని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లో విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఎప్పుడు ఏం చేయాలో బాగా తెలుసు. దేశం అంటే ఆయనకు ఎంతో ప్రేమ. ఆ విషయం నాకు బాగా తెలుసు. జిన్‌పింగ్ గురించి కూడా తెలుసు. ఈ సుంకాలపై ఒక ఒప్పందం కుదుర్చుకుంటారని నేను అనుకుంటున్నా. త్వరలోనే దీనిపై చర్చించేందుకు చైనా నుంచి మాకు ఫోన్ కాల్ వస్తోందని భావిస్తున్నా. దానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు. పలు దేశాలపై విధించిన సుంకాలపై ట్రంప్ వెనక్కి తగ్గిన విషయం తెలిసిందే. 90 రోజుల పాటు ఆయా టారిఫ్లను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఈక్రమంలో వాటిపై 10 శాతం సుంకాలు అమల్లో ఉంటాయన్నారు. ఈనేపథ్యంలోనే చైనాపై 125 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే చైనా దిగుమతులపై ఉన్న 20 శాతం సుంకాలకు అదనంగా 34 శాతం విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. దీనిపై చైనా దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. చైనా నిర్ణయంపై ట్రంప్ భగ్గుమన్నారు. ఆ దేశానికి డెడ్‌లైన్ పెట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేదంటే 104 శాతం టారిఫ్లు విధిస్తానని హెచ్చరించారు. దీంతో బీజింగ్ అమెరికా ఉత్పత్తులపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే చైనాపై మరో 50 శాతం కలిపి మొత్తంగా 125 శాతం టారిఫ్ను విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు.



# ఆయనది డేరింగ్ పర్సనాలిటీ.. నేనూ అలానే ఉంటా: ఢిల్లీ సీఎం రేఖాగుప్తా

**ఢిల్లీ, ఏప్రిల్ 10:** కేంద్రమంత్రి అమిత్ షా మాదిరి తాను ఉండాలని కోరుకుంటున్నట్లు ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రధాని నరేంద్ర




మోడీని, కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షాలను కొనియాడారు. మోడీని ఆమె సాధువు మనస్తత్వంతో పోల్చారు. అమిత్ షా మాదిరిగా తాను ఉండాలని కోరుకుంటున్నట్లు ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. ''ప్రధాని మోడీ సాధువు మనస్తత్వం కలవారుగా భావిస్తున్నా. సాధారణంగా కొందరు భగవంతుడి సేవకు తమ జీవితాన్ని అంకితం చేస్తారు. కానీ, దేశానికి సేవ చేసేందుకు ప్రధాని తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన బాటలో నడుస్తున్న వారు మా పార్టీలో చాలా మంది ఉన్నారు. వారిలో కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ కూడా ఉన్నారు'' అని పేర్కొన్నారు. ''కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డేరింగ్ పర్సనాలిటీ. ఎంత క్లిష్ట పరిస్థితులనైనా ఆయన ఎదుర్కోగలరు. ఆ సమయంలో కఠిన నిర్ణయాలు తీసుకుని చివరి వరకు వాటిని పాటిస్తారు. ఆ సామర్థ్యం ఆయనకుంది. ఆయన మాదిరి నేను ఉండాలని కోరుకుంటున్నాను. దేశం పట్ల బీజేపీ ఎంతో విధేయతతో ఉంటోంది' అని కొనియాడారు. కాగా.. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారం చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. మహిళా నాయకత్వానికి పెద్ద పీట వేసిన బీజేపీ.. రేఖా గుప్తాకు సీఎం పదవి కట్టపెట్టింది.

# అమెరికాలో వ్యభిచార గృహాలతో సంబంధాలు.. భారత సంతతి సీఈఓ అరెస్ట్

**న్యూయార్క్, ఏప్రిల్ 10:** వ్యభిచార గృహాలతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో అమెరికాలో భారత సంతతి సీఈఓను పోలీసులు అరెస్టు చేశారు. క్లీన్ వాటర్ స్టార్టప్ గ్రేడియంట్ సీఈఓగా పనిచేస్తోన్న అనురాగ్ బాజ్పాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు న్యూయార్క్ పోస్ట్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఆ వ్యభిచార గృహాల్లో గడిపి, ఎక్కువ మొత్తంలో చెల్లించిన క్లైంట్ల జాబితాలో ఆయన పేరు కూడా ఉందని బోస్టన్ ఏరియా కోర్టుకు సమర్పించిన పత్రాల్లో ఉన్నట్లు పేర్కొంది.

వైద్యులు, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లకు చెందిన ప్రత్యేక క్లైంట్ల గ్రూప్‌లో అనురాగ్ పేరు ఉందని విచారణాధికారులు వెల్లడించారు. వీరు గంటకు 600 డాలర్లు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. వీరు ఎంచుకునే వారిలో ఆసియా మహిళలు ఉంటారని తెలిపారు. ఆ మహిళలు మానవ అక్రమరవాణా కారణంగా ఈ ఊబిలో చిక్కుకున్నారని భావిస్తున్నారు. ఈ వ్యవహారంలో తమ బాస్ పేరు ఉండటంతో గ్రేడియంట్ సంస్థ సిబ్బంది ఆందోళన



వ్యక్తంచేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే సంస్థ మాత్రం అనురాగ్‌కు మద్దతు ప్రకటించడంతో పాటు న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని వ్యక్తంచేసింది.

ఎవరీ అనురాగ్ బాజ్‌పాయ్..?

బోస్టన్‌లో గ్రేడియంట్ సంస్థను స్థాపించిన వారిలో అనురాగ్ ఒకరు. ఈ సంస్థ మురుగునీటిని శుద్ధి చేస్తుంది. 25 దేశాల్లో ఫార్మా, సెమీకండక్టర్, మైనింగ్, ఫుడ్ అండ్ బేవరేజ్ సంస్థలకు సేవలు అందిస్తోంది. ఈ క్రమంలో ఆయన క్లీన్‌టెక్ రంగంలో మంచి పేరు సంపాదించుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో పాఠశాల విద్యను పూర్తి చేసిన ఆయన.. 2006లో యూనివర్సిటీ ఆఫ్ మిస్సౌరి-కొలంబియా నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా పొందారు. మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మాస్టర్స్ అనంతరం పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఉప్పు నీటిని తాగునీటిగా మార్చడం, మురుగునీటిని శుద్ధి చేయడంపైనే ఆయన పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే 2013లో గ్రేడియంట్ కంపెనీని స్థాపించి.. ఒక బిలియన్ డాలర్ల సంస్థగా తీర్చిదిద్దడంలో అనురాగ్ బాజ్‌పాయ్ కీలక పాత్ర పోషించారు.

# పైలాన్ కాలనీలో బస్తీ దవాఖాన.. పునరుద్ధరణ చేసిన ఎమ్మెల్యే



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 10(మనం న్యూస్):** నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను త్వరలోనే రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిని నాగార్జునసాగర్ నియోజకవర్గానికి తీసుకురానున్నట్లు నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ పైలాన్ కాలనిలో ఉన్న కమలానెహ్రూ ఆసుపత్రికి అనుసంధానంగా పైలాన్ కాలని బస్తీ దవఖాన పనిచేస్తుందని, ఈ దవఖాన పైలాన్ కాలనీ ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. పైలాన్ కాలనీ మాదిరిగానే హాలియాలో సైతం బస్తీ దాఖానను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడటం జరిగిందని, త్వరలోనే అక్కడ బస్తి దవాఖాన ఏర్పాటు చేస్తామని, అంతేకాక నియోజకవర్గం లోని నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రి, ఇతర ఆసుపత్రుల ద్వారా వైద్య సౌకర్యాలను మెరుగుపరిచి నాగార్జునసాగర్ ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను నియోజకవర్గానికి తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ ఆయా సబ్ సెంటర్ల పరిధిలో ఉన్న గృహస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏఎన్ఎంలు ,ఆశ కార్యకర్తలు ఇళ్లిళ్ళు తిరిగి వ్యాక్సినేషన్, ఇతర వైద్య సదుపాయాలను కల్పించే వారని, వారికి ఉన్న పనిభారాన్ని తగ్గించేందుకుగాను జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో బస్తీ దవాఖాన సౌకర్యం మంజూరు చేసిందని, ఈ బస్తీ దవాఖాన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఒక డాక్టర్, స్టాఫ్ నర్సులు, టెక్నీషియన్ లతో పనిచేస్తుందని, ఈ బస్తీ దవఖానలో టెస్టింగ్ ల్యాబ్ తో పాటు, సిబిపి ప్యాతలాజికల్, బయోలాజికల్ పరీక్షల ల్యాబ్ ఉంటాయని ,ఇక్కడ నిర్వహించే పరీక్షలకు సంబంధించిన రిపోర్టులను రోగుల మొబైల్ కు నేరుగా మెసేజ్ ద్వారా పంపించే ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఈ బస్తీ దవాఖాన నాగార్జునసాగర్ ఆసుపత్రికి అనుసంధానంగా ఉంటుందన్నారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ ,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దు



**పెన్ పహాడ్, ఏప్రిల్ 10 (మనం న్యూస్):** రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే తమధాన్యాన్ని విక్రయించుకోవాలని ఇన్చార్జి తహసిల్దార్ ధారావత్ లాలూ నాయక్ అన్నారు గురువారం మండల కేంద్రంలో చీదెళ్ళ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు ప్రభుత్వ ఉత్తర్వు మేరకు 17 శాతం లోపు తేమ ఉన్న ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2300, మద్దతు ధర లభిస్తుందని తెలిపారు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యాన్ని వెంట వెంటనే ప్రాంతాలు వేసి కేటాయించిన మిల్లులకు దిగుమతి కొరకు పంపించాలని నిర్వాహకులకు సూచించారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల మౌలిక వస్తువులు కల్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, సీఈవో సోమ్లా నాయక్,డైరెక్టర్ గూడేపూరి రవి,బీఆర్ఎస్ నాయకులు తూముల ఇంద్రసేనారావు, దాసరి శ్రీనివాస్,ఒగ్గు గోపి, రైతులు రంగినేని లక్ష్మీకాంతరావు,భూక్య జగపతి, ఒగ్గు జలంధర్, భూక్య పాండు,ఎర్రబోయిన సైదులు, బోల్లక సైదులు,జాను,కోట సైదులు, ఒగ్గు బక్కయ్య, వెంకన్న, ఉపేందర్, గంధం స్వామి, సిబ్బంది భూక్య రవీందర్,వగ్గుసైదులు,వగ్గు వెంకన్న, రైతులు, హమాలీలు,తదితరులు పాల్గొన్నారు.

## యువత బెట్టింగులు, అసాంఘిక కార్యకలాపాలకు బానిసలు కావొద్దు



- బెట్టింగ్ యాప్‌లపై పోలీసుల అవగాహన
- డీఎస్పీ పార్థసారథి

**తుంగతుర్తి, ఏప్రిల్ 10(మనం న్యూస్):** ఆన్‌లైన్ బెట్టింగ్ పాల్పడుతూ డబ్బులు పోగొట్టుకుంటున్నారని, ఆన్లైన్ బెట్టింగ్లకు, అసాంఘిక కార్యక్రమాలకు యువత బానిసలు కావద్దని పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినూత్న ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం రాత్రి పోలీసుల ఆధ్వర్యంలో రామాలయం సెంటర్ లో ఆటో డ్రైవర్ల తో పాటు గ్రామస్తులకు, యువకులకు సైబర్ నేరాలు బెట్టింగ్ ల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట డిఎస్పి పార్థసారథి మాట్లాడుతూ... యువత బెట్టింగు లు, ఆన్లైన్ యాప్ ల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.ఫేస్బుక్, ఇనిస్టాగ్రామ్ వంటి సామాజిక మధ్యమంలో వస్తున్నవ వాటిని నమ్మొద్దన్నారు. చాలామంది బెట్టింగ్లో డబ్బులు పోగొట్టుకొని ప్రాణాలను తీసుకుంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం చే రోడ్డు భద్రత, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు బెట్టింగ్ యాప్ లపై కళాకారుల ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది,వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విక్రమ్ రెడ్డి సేవలు మరువలేనివి

- వెంపటి, రామన్నగూడెం, దేవుని గుట్ట తండ గ్రామాల గడపగడపకు ఆయన సేవలు చిరస్మరణీయం
- దాయం విక్రమ్ రెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**తుంగతుర్తి, ఏప్రిల్ 10,(మనం న్యూస్):** వెంపటి గ్రామ భివృద్ధికి, ఈ ప్రాంత ప్రజల కోసం దాయం విక్రమ్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఇటీవల మరణించిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామ్రేడ్ దాయం విక్రమ్ రెడ్డి కుటుంబాన్నీ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, రాష్ట్ర నాయకులు యుగంధర్ రావు తో కలిసి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. అనంతరం ఆయన చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. వెంపటి గ్రామంలో నూతన ఎస్సీ కాలనీ ఏర్పాటుతోపాటు గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఆయన మరణం మీ గ్రామానికి తీరని లోటని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశ బోయిన హరీష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, గోపాల్ రెడ్డి,తునికి సాయిలు, గాజుల యాదగిరి, దుర్గయ్య, కొండగడుపుల నాగయ్య, తునికి లక్ష్మమ్మ, మల్యాల రాములు,గోపగాని రమేష్, వీరోజీ,జెక్కి సతీష్, రచ్చ నవీన్,అంబేద్కర్, తూము బిక్షం, తప్పట్ల ఎల్లయ్య, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విక్రమ్ రెడ్డికి నివాళులర్పించారు.

## ఉపాధి హామీ పనులను వాటర్ షెడ్ పద్ధతిలో గుర్తించాలి



- జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవర్

**సూర్యాపేట, ఏప్రిల్ 10 (మనం ప్రతినిధి):** యుక్తధార పోర్టల్ ద్వారా ఉపాధి హామీ పనులను వాటర్ షెడ్ పద్ధతిలో గుర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరం నందు 23 మండలాల ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ కు యుక్త ధార శిక్షణ తరగతులలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు తో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ...ఉపాధి హామీలో వివధ పనులు వాటర్ షెడ్ పద్ధతి లో ఎత్తు పల్లాల నుండి దిగువపల్లం వరకు సంబంధించిన పనులను, వాటర్ షెడ్ కాన్సెప్ట్ లో భాగంగా యుక్తధార పోర్టల్ లో గుర్తించవలసిందిగా, ఉపాధి హామీలో వాటర్ షెడ్ పద్ధతి ప్రకారం గా ఎన్ ఆర్ ఎం హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ను గుర్తించాలని తెలిపారు. అదే విధంగా ఇవే పనులనుజిల్లాలో, మండలాలలో, గ్రామాలలో అమలు చేసే విధముగా చూడాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో చనిపోయిన మహిళకు న్యాయం చేయాలని ధర్నా



**మోటకొండూర్, ఏప్రిల్ 10 (మనం న్యూస్):**మోటకొండూరు మండలంలోని కొండపురం గ్రామంలో గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. బుధవారం రాత్రి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో కొండాపురం గ్రామానికీ చెందిన గుడ్డేడి నరసమ్మ (60) మహిళ రోడ్డు దాటుతుండగా మారుతి బ్రీజా కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. ఆ మహిళకు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులు బంధువులు రాయగిరి మోత్కూర్ రహదారిలో కొండాపురం గ్రామ వద్ద రహదారి బయటయించి దాదాపు మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో భారీగా ట్రాఫిక్ జామైంది. ఘటన స్థలానికి చేరుకున్న భారీ పోలీసు బృందం ధర్నాని చెల్లాచెదురు చేసే ప్రయత్నం చేయగా గ్రామస్తుల నుండి వ్యతిరేకత రావడంతో ధర్నా రెండు గంటల పాటు పోలీసుల సమక్షంలో అలానే కొనసాగింది .చివరికి యాదాద్రి ఏసిపి రమేష్ రంగంలోకి దిగడంతో పోలీస్ సిబ్బంది అప్రమతమయ్యారు. గ్రామస్తులతో, స్థానికులతో మాట్లాడి ధర్నాలు విరమించేలా సామరస్యంగా ప్రయత్నం చేశారు.

దాదాపు మూడు గంటల తర్వాత ధర్నా గ్రామస్తులు విరమింప చేశారు.ఈ ధర్నా లో కాసేపు పోలీసులకు గ్రామస్తులకు మధ్య వాగ్వాదం నెలకొంది . స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ గ్రామస్తులతో బంధువులతో సామరస్యంగా మాట్లాడి ఉద్రిక్త వాతావరణాన్ని చల్లబరిచారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**తుంగతుర్తి, ఏప్రిల్ 10 (మనం న్యూస్ ):** గాందేయవాదుల మంటూ ఎన్నికల ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయకుండా అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య గురువారం తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన అందరికి అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లు ఇవ్వాలని. 6గ్యారంటీలు అమలు చేయాలని అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వాలని నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించి అమలు చేయాలని రిటైర్ ఉద్యోగులకు రావాల్సిన బకాయి నిధులన్నీ వెంటనే చెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని రమేష్, బర్ల సోమన్న, దూదిగాని లింగయ్,నాలి మురళి,సమ్మద్ పాషా, తాళ్ళపెల్లి యాకయ్య, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.



## దళారులను రైతులు ఆశ్రయించి మోసపోవద్దు



- మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి

**మర్రిగూడ, ఏప్రిల్ 10(మనం న్యూస్ ):** రైతులు దళారులు ఆశ్రయించి మోసపోవద్దన్ని మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి అన్నారు.మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం, కుదబాక్ష్ పల్లి గ్రామాలల్లో శివన్నగూడ ఎఫ్ఎస్సిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మర్రిగూడ తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎఫ్ఎస్సిఎస్ శివన్నగూడ సొసైటీ చైర్మన్ బాలెం నర్సింహ,మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ఆయన గురువారం రోజు ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తాలు మట్టి పెల్లలు లేకుండా వడ్లు ఆరబెట్టుకోని తీసుకువచ్చి ఏ గ్రేడ్ రకం 2320 రూపాయలు మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేష్, ఏఈఓ లు,కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు మాజీ జడ్పీటీసీ,మేతరీ యాదయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్ ,నీలకంఠ రామాస్వామి దేవస్థానం చైర్మన్ రాపోలు యాదగిరి,ఎఫ్ఎస్సిఎస్ డైరెక్టర్ లు సూర్యనాయక్ ,పొగాకు నర్సింహా, మాతంగి నర్సింహా, దామెర సత్తమ్మ, తోటకూర ఎల్లయ్య,మాజీ సర్పంచ్ చిట్యాల సబితా యాదగిరిరెడ్డి,వెన్నమళ్ళ నర్సింహా, మాజీ ఎంపీటీసీ దాసరి మమత గోపాల్,తుమ్మల వరప్రసాద్ ,గ్రామశాఖ అధ్యక్షులు,ఊరిపక్క జంగయ్య,ముడిగే నర్సింహా,మండల నాయకులు, మాతంగి నవీన్,పోతురాజు ఆంజనేయులు,మండల నాయకులు ఇరగదిండ్ల సత్తయ్య,బోయిని యాదయ్య,రామావత్ గణేష్, కొట్ట లింగం,మోర నర్సింహా, ఊరిపక్క మహేందర్,సిలువేరు యాదయ్య, గ్యార వెంకటేష్,జిలాగోని శివ, ఊరిపక్క లక్ష్మయ్య,సిరాగోని గణేష్ గ్రామ నాయకులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి



**తుంగతుర్తి, ఏప్రిల్ 10 (మనం న్యూస్):** తుంగతుర్తి మండలం పరిధిలోని గొట్టిపర్తి గ్రామం లో కేంద్ర బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై రూ.50 ల ధర పెంచడాన్ని గురువారం మహిళలు నిరసన తెలియ చేశారు .రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న సబ్సిడీ సరిగా ఇవ్వనందున ఇప్పటికే భాధపడుతున్న గ్యాస్ వినియోగదారులపై బీజేపీ మోడీ ప్రభుత్వం రూ. 50 లు పెంచడం వలన మరింత భారం పడ్డట్టు అయిందని నిరసన లో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య పత్రిక విలేకరుల సమావేశంలో అన్నారు. కేంద్రం పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గ్రంథాలయ మాజీ చైర్మన్ గోపగాని రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల సోమన్న, నాయకులు తెడ్డు హరిబాబు, దూదిగాని లింగయ్య, నాలి మురళి, తాళ్ళ పల్లి యాకయ్య, సమ్మడపాషా, చిట్టీ, సాలయ్య,నగేష్ మహిళలు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామికి వైభవంగా తిరుప్పావడ సేవ

- శోభాయమానంగా స్వర్ణగిరీశుని నిత్య కళ్యాణం
- స్వర్ణగిరిలో 3600 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరణ
- మాడ వీధుల్లో నేత్రపర్వంగా శ్రీనివాసుడి తిరువీధి ఉత్సవ సేవ



**భువనగిరి, ఏప్రిల్ 10 (మనం న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. గురువారం సందర్భంగా సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్న కూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరుగుతుంది. స్వర్ణగిరీశునికి సుమారు 450 కిలోల అన్న ప్రసాదం అనగా లడ్డు, వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో స్వామివారికి అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పిస్తారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

- శుభ్రపర్చిన ధాన్యం తెచ్చి,పూర్తి మద్దతు ధర పొందాలని రైతులకు సూచన



**నిజామాబాద్, ఏప్రిల్ 10(మనం ప్రతినిధి):** ఆర్మూర్ మండలం మంథని, జక్రాన్పల్లి మండలం కేశ్ పల్లి గ్రామాలతో పాటు మోర్తాడ్ మండల కేంద్రంలో ఐకెపి మహిళా సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యం తూకంలో ఏమైనా తేడాలు ఉంటున్నాయా అని ప్రశ్నించగా, ఒక్కో బస్తాకు 41.5 కిలోల చొప్పున తూకం జరుపుతున్నారని రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిలువ చేసిన ధాన్యం రాశులను సందర్శించి వాటి నాణ్యతను పరిశీలించారు. గ్రెయిన్ క్యాలిపర్ ద్వారా నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా సన్న ధాన్యం ఉందా లేదా అని కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపారు. మంథని గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న ధాన్యం అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని, సన్న ధాన్యానికి అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇసుక, మట్టి బెడ్డలు, సేంద్రీయ పదార్థాలు, పొట్టు, తాలు గింజలు వంటివి లేకుండా, తేమ 17 శాతానికి మించకుండా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా పూర్తిస్థాయిలో రైతులకు మద్దతు ధర అందడమే కాకుండా, రైస్ మిల్లుల వద్ద కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ హితవు పలికారు. కాగా, కొనుగోలు కేంద్రాల వద్ద మాయిశ్చర్ యంత్రాలు, టార్పాలిన్లు, వెయింగ్ మెషిన్లను సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉంచాలని అన్నారు. అకాల వర్షాలు కురిసేందుకు అవకాశాలు ఉన్నందున రైతుల నుండి వేగవంతంగా ధాన్యం సేకరిస్తూ, వెంటదివెంట నిర్దేశించిన రైస్ మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సన్నాలు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున గత సీజన్ తో పోలిస్తే ఈసారి యాసంగిలో 80 శాతానికి పైగా సన్న రకం ధాన్యం పండించారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కొనుగోళ్లను వేగవంతం చేస్తూ, నిర్దిష్ట గడువుకు ముందే ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల నుండి ఎప్పటికప్పుడు ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. రైతుల నుండి ధాన్యం కొన్న వెంటనే వారికి పూర్తి వివరాలతో కూడిన రసీదును తప్పనిసరిగా అందించాలని, ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను కూడా సంబంధిత రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇంచార్జ్ డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజాగౌడ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, ఏప్రిల్ 10 (మనం ప్రతినిధి):** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం కాటారం మండలం, కొత్తపల్లి చౌకదరల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసి లబ్ధిదారులతో ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాడే మాధవరెడ్డి, అసంపల్లి దుర్గమ్మ లబ్ధిదారులను ఎన్ని కేజీలు సన్న బియ్యం ఇస్తున్నారు అడిగి తెలుసుముకున్నారు. తాడే మాధవరెడ్డి నలుగురు కుటుంబ సభ్యులం ఉన్నామని, అందువల్ల తనకు 24 కేజీలు ఇచ్చారని తెలిపారు. అసంపల్లి దుర్గమ్మ ఇద్దరు ఉన్నందున తనకు 12 కేజీలు ఇచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కొక్కరికి 6 కేజీలు చొప్పున సన్నబియ్యం ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో అన్ని చౌక దుకాణాలకు సన్న బియ్యం స్టాకు చేరిందని లబ్ధిదారులు సన్నబియ్యం తీసుకోవాలని సూచించారు. ఈ రేషన్ దుకాణంలో దాదాపు 90 శాతం బియ్యం పంపిణీ జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 77 శాతం పంపిణీ జరిగినట్లు ఆయన తెలిపారు.బియ్యం తూకా వేసి లబ్ధిదారులకు అందచేశారు. తెల్లరేషన్ కార్డు దారులకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సన్నబియ్యం పంపిణీ పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం ద్వారా బియ్యం పంపిణీ వ్యవస్థ పకడ్బందీగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్నబియ్యం అందాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బయో మెట్రిక్ ద్వారా బియ్యం సరఫరా వివరాలు నమోదు పరికరాన్ని పరిశీలించారు. అనంతరం రేషన్ కార్డు దరఖాస్తులు విచారణ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిటి రామ్మోహన్, రేషన్ దుకాణ డీలరు బారిపాషా తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలకు పూర్వవైభవం తీసుకురావాలి



- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, ఏప్రిల్ 10 (మనం ప్రతినిధి):** సహకార సంఘ మార్గదర్శకాలు ప్రామాణికంగా సహకార సంఘాల పునర్విభజన చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో సహకార సంఘాలు పునర్విభజనపై రెవెన్యూ, సహకార, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, వరంగల్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం, ఎజిఎంలతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘం మార్గదర్శకాల. మేరకు 10 అంశాలను పరిగణనలోకి తీసుకుని10 నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. సహకార సంఘాలు ఏర్పాటు ద్వారా అన్ని గ్రామాల రైతులకు ప్రయోజనం కలగాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలు సుదూరం ఉన్నందున ప్రజలకు సేవలు అందించడానికి ఇబ్బందులు వస్తున్నాయని, అట్టి ఇబ్బందులు గమనంలోకి తీసుకుని నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నూతన సంఘాలు ఏర్పాటులో మూడు సంవత్సరాలు పాటు జరిగిన వ్యాపార లావాదేవీలు, ఆడిట్ నివేదికతో పాటు 9 అంశాలను తు.చ. తప్పక పరిగణలోకి తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ సూచించారు. సహకార సంఘాలు ఏర్పాటు ద్వారా రైతులకు ఇన్ పుట్ సబ్సిడీలు అందించి రైతుల ఆర్థికాభివృద్ధికి సహకారాన్ని అందించేందుకు బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు అవశ్యత అవసరమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార శాఖ అధికారి వాల్యానాయక్, పశుసంవర్ధక శాఖ అధికారి డా కుమారస్వామి, వ్యవసాయ శాఖ ఎడిఏ బాపు, ఉద్యాన అధికారి సునీల్, మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్, నాబార్డు డిడిఎం చైతన్యరవి, కరీంనగర్, వరంగల్ డిసిసిబి సీఈఓలు సత్యప్రసాద్, వజీర్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా విజయవంతానికి సమన్వయంతో పనిచేయండి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, ఏప్రిల్ 10 (మనం ప్రతినిధి):** జాబ్ మేళా విజయవంతానికి వివిధ విభాగాలు సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అభిప్రాయపడ్డారు.నేడు (శుక్రవారం) వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి లోని ఏం కే నాయుడు కన్వెన్షన్ హాల్ వరంగల్ లో నిర్వహించనున్న జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించి జాబ్ మేళా ను విజయవంతం చేయడం పై వివిధ విభాగాల ఉన్నతాధికారు లు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అధికారులు వాలంటీర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతిష్టాత్మకంగా టాస్క్ వారి సౌజన్యంతో సుమారు 65 మల్టీ నేషనల్ కంపెనీలను భాగస్వాములను చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు సుమారు 10 వేల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం బల్దియా సమన్వయంతో పనిచేసి జాబ్ మేళాను విజయవంతం చేయాల్సి ఉందని ఇందుకోసం ఫైర్ సేఫ్టీ కి, ఫస్ట్ ఎయిడ్, ఫుడ్ స్టాల్ ఏర్పాట్లతో పాటు మాతృమూర్తుల సౌకర్యార్థం ఫీడింగ్ రూము తో పాటు వయోవృద్ధులకు విశ్రాంతి కోసం ఏర్పాట్లు చేయాలని, బ్యాంక్ లింకేజీ రాజీవ్ యువ వికాసం సంబంధిత కేంద్రం ఐ సి డి ఎస్ వారికి సంబంధించిన ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. జాబ్ మేళా లో పాల్గొనే అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలుగా గ్రౌండ్ ఫ్లోర్ లో 20 హెల్ప్ డెస్కు స్టాళ్లను అలాగే రెండవ అంతస్తులో 30 హెల్ప్ డెస్క్ స్టాళ్లను ఏర్పాటు చేసి వివిధ జాబ్ లకు మెడికల్ ఐటి ఫార్మా అగ్రి ఇంజనీరింగ్ (ట్రేడ్స్) చెందిన అభ్యర్థుల కోసం వాలంటీర్స్ ద్వారా అవగాహన కలిగించి సంబంధిత డిపార్ట్మెంట్ కు చేరుకునేలా గైడ్ చేయాలని అన్నారు. డ్యూటీ నిర్వహించేవారికి, వాలంటీర్లకు, జాబ్ మేళా లకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రత్యేక పాస్ లు అందించాలని బందోబస్తు, పార్కింగ్ తో పాటు విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడడం, టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) కు చెందిన 15 మంది హెచ్ ఆర్ లు వచ్చే అవకాశం ఉన్నందున వారికి సరైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.బల్దియా కమిషనర్ మాట్లాడుతూ జీ డబ్ల్యు ఏం సి కి చెందిన ఉన్నతాధికారులు మిగతా విభాగాలను సమన్వయం చేసుకొంటూ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాలని ఆహారపు ఏర్పాట్లు మంచి నీటి వసతి నీడ ఉండేలా ఏర్పాట్ల ను పర్యవేక్షించి జాబ్ మేళా ను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖమంత్రుల ప్రత్యేక అధికారి శ్రీరాములు శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం నోడల్ అధికారి రామ్ రెడ్డి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఎల్డిఎం రాజు వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'పోషణ పక్షం' విజయవంతం చేయాలి

- ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి
- పోషణ పక్షం గోడ పత్రికల ఆవిష్కరణ
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు, ఏప్రిల్ 10(మనం ప్రతినిధి):** పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా పోషణ పక్షం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్షం-2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 8 నుండి 22 వరకు మహిలాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వివిధ శాఖల సమన్వయా తోఅంగన్వాడి కేంద్రం, ప్రాజెక్ట్ మరియు జిల్లా స్థాయిలో (4) రకాల ప్రతి పాదిత నేపద్యాలు(మొదటి 1000 రోజులపై దృష్టి, లబ్దిదారుల మాడ్యుల్ ను ప్రజాదరణ పెంపొందించడం, పిల్లల్లో ఉభకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి) పైన వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా వ్యాప్తం గా ఉన్న 4 ఐ సి డిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న 640 అంగన్వాడి కేంద్రంలలో ఆరు సంవత్సరంల లోపు చిన్నారులలో, గర్భిణులు, బాలింతలలో పోశాకాహారలోపంతో భాధ పడుతున్న వారిని గుర్తించి అంగన్వాడి కేంద్రాల ద్వార అందిస్తున్న పోషకాహారం ఇతర సేవలను పూర్తిగా వినియోగించుకోనేల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, డి పి ఆర్ ఓ రఫీక్, తహసీల్దార్ విజయ భాస్కర్, సూపర్ వైజర్, పోషణ్ అభియాన్ కో ఆర్డి నేటర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు, ఏప్రిల్ 10(మనంప్రతినిధి):** ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ సహకారంతో చేపట్టిన 80 రోజుల లెర్న్ టు రీడ్ (ఇంగ్లీష్ బోధన కార్యక్రమం) ముగిసిందనున జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లల్లో ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఇంగ్లీష్ మాట్లాడుటలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. వివిధ మండలాల నుండి వచ్చిన 1 నుండి 5 వ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీష్ లో వారి సెల్ఫ్ ఇంట్రడక్షన్, రోల్ ప్లే, సంభాషణ మొదలగు అంశాలను ప్రదర్శించగా కలెక్టర్ సంభ్రమాశ్చర్యానికి గురై పిల్లలను, ఉపాధ్యాయులను మరియు దిశా ఫౌండేషన్ వారి కృషిని కొనియాడారు. తదనంతరం ఉత్తమ ప్రతిబ కనపరిచిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ లను అందచేశారు. మొదటి దశలో తీసుకున్న 54 పాఠశాలల్లో ఈ సి ఐ ఎల్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం అయినందున మరో 54 పాఠశాలల్లో చేపట్టాలని మరియు లెవెల్ 1 లో ఉన్న పిల్లలను లెవెల్ 8 వరకు తీసుకెళ్లే వరకు ఈ కార్యక్రమం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ వారు మొదటగా గత నవంబర్ లో 54 ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వీడియో లెసన్స్ తో కూడిన డిజిటల్ మెటీరియల్ మరియు వర్క్బుక్‌లను సమకూర్చడం జరిగింది. ఈ మెటీరియల్ ను ఉపయోగించి ఉపాధ్యాయులు గత డిసెంబర్ నుండి పిల్లలకు బోధన చేయడం మరియు యాక్టివిటీ లు చేయించడం ద్వారా పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని ఇంగ్లీష్ పట్ల భయం పోయి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారు. గత నెలలో మంత్రి సీతక్క చల్వాయి పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు ఇంగ్లీష్ లో మాట్లాడడం చూసి మంత్ర ముగ్ధులయ్యారు. ఈ లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ బోధన కార్యక్రమం 80 రోజులు పూర్తి చేసుకొని విజయవంతం అయినందున ఈ రోజు కలెక్టర్ ఆడిటోరియం నందు ముగింపు కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి పాణిని, సెక్టోరల్ అధికారి అర్షం రాజు, సాంబయ్య, దిశా ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, వివిధ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు



**మంగపేట, ఏప్రిల్ 10 (మనం ప్రతినిధి):** ములుగు జిల్లా మంగపేట మండలంలో అంతర్గత రహదారి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి సీతక్క చొరవతో, శరవేగంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా గురువారం, పలు సిసి రోడ్లకు మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ, నాయకులు, మాజీ జెడ్పిటిసి సిద్ధం శెట్టి వైకుంఠం నూతన సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అంతర్గత సిసి రోడ్ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించడా, పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి అయిన సీతక్క ప్రత్యేక చొరవతో మంగపేట మండలానికి అంతర్గత సిసి రోడ్లు నిర్మాణానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించడంతో మంత్రి సీతక్కకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు, అంతర్గత సిసి రోడ్లు, పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మండల అధ్యక్షులు టీ వీ హిదయతుల్లా. మాజీ యం పి టీ సి మండవ రామకృష్ణ యస్ టీ. సెల్. చదము మహారాజన్, పూనం ప్రశాంత్, తోట తిరుపతి, సంగీం కోటి,సయ్యద్ హుస్సేన్, బేతం నరసింహ, మహబి రాకి ఖాన్ చామకూరి కృష్ణ ,పాల్గొన్నారు.

## యువ వికాసం పథకం దరఖాస్తుదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- వేసవి నేపథ్యంలో జిల్లాలో ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, ఏప్రిల్ 10 (మనం ప్రతినిధి):** గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తో కలిసి జిల్లాలో ఆకస్మిక పర్యటనలు చేశారు. నెల్లికుదురు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న రాజీవ్ యువ వికాసం పథకం₹ దరఖాస్తు దారుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారులకు కావలసిన అన్ని ఏర్పాట్లను సేవా కేంద్రంలో ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులకు ఈ పథకంలో వర్తించే అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు. నెల్లికుదురు మండలం రేషన్ దుకాణం నెంబర్ 1, ను తనిఖీ చేసి డీలర్ మద్ది బుజ్జమ్మ తో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అర్హులైన రేషన్ కార్డు దారులందరికి అందించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపట్టాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు ఎండాకాలం నేపథ్యంలో తగిన ఏర్పాట్లను రైతులకు కల్పించాలని సూచించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రస్తుత ఎండాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్స్ పరిధిలలో ముందస్తు వైద్య క్యాంపులు నిర్వహించాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆరోగ్యపరంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ మండలం, జరుపులతండ గ్రామ పంచాయతీ, పరిధిలోని చీకటి చింతల తండలోనీ సన్న బియ్యం లబ్ధిదారులైన ₹బానోతు గోవింద్ గృహంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో₹, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితర అధికారులు, ఈ సందర్భంగా కలెక్టర్ గోవిందు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుడు బానోత్ గోవిందు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి ప్రతి పేదవాడి కుటుంబం కడుపునిండా భోజనం చేయడం జరుగుతుందని, ఈ పథకం ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, నెల్లికుదురు తాసిల్దార్ రాజు, మహబూబాబాద్ తాసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్

విశ్వ క్రీడా సంబరం ఒలింపిక్స్ లో శతాబ్దకాలం తర్వాత క్రికెట్ కు మళ్లీ చోటు దక్కిన సంగతి తెలిసిందే. దాదాపు 128 ఏళ్ల తర్వాత 2028లో జరగబోయే లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్ లో క్రికెట్ భాగం కానుంది. ఈ పోటీల నిర్వహణ కోసం ఇప్పటికే కసరత్తు మొదలైంది. కాగా.. ఇందులో ఆరు జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు తాజాగా నిర్ణయించారు. ఆతిథ్య దేశమైన అమెరికాకు డైరెక్ట్ ఎంట్రీ దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

పురుషులు, మహిళల విభాగాల్లో ఆరేసి జట్లతో టీ20 ఫార్మాట్ లో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారట. క్వాలిఫికేషన్ ప్రక్రియను ఇంకా నిర్ణయించలేదు. అయితే, ఒలింపిక్స్ కు ఆతిథ్యమివ్వనున్న అమెరికాకు తప్పకుండా పోటీల్లో స్థానం ఖరారవుతుందని అంచనాలు



వెలువడుతున్నాయి. మిగతా ఐదు జట్ల కోసం ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు సమాచారం. టెస్టులు, వన్డేల్లా కాకుండా.. టీ20 ఫార్మాట్ లో దాదాపు 100 దేశాలు క్రికెట్ ఆడుతున్నాయి. వీటిలో నుంచి తుది జట్లను ఎంపిక చేయడం సవాల్ తో కూడుకున్నదే అని నిర్వాహకులు అభిప్రాయపడుతున్నారు. లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్ కోసం ఈవెంట్ ప్రోగ్రామ్ ను.. అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ ఎగ్జిక్యూటివ్ బోర్డు బుధవారం ఆమోదించింది. ఈ సమావేశంలోనే క్రికెట్ లో ఆరు జట్లపై నిర్ణయం తీసుకున్నట్లు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఈసారి మొత్తం 351 మెడల్ ఈవెంట్లు నిర్వహించాలని నిర్ణయించారు. 2028 ఒలింపిక్స్ లో క్రికెట్ తో పాటు బేస్ బాల్- సాఫ్ట్ బాల్, ఫ్లాగ్ ఫుట్ బాల్, లక్రాస్ (సిక్సస్), స్క్వాష్ కు కూడా అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే.

**1900.. అదే మొదలు.. చివర..**

1900 ఒలింపిక్స్ లో క్రికెట్ నిర్వహించారు. అదే తొలిసారి, చివరిసారి కూడా. అప్పుడు డెవాన్ అండ్ సోమర్ సెట్ వండరర్స్ క్లబ్ (బ్రిటన్), ఫ్రెంచ్ అథ్లెటిక్ క్లబ్ యూనియన్ (ఫ్రాన్స్) మధ్య రెండు రోజుల మ్యాచ్ జరిగింది. అయితే ఈ మ్యాచ్ లో ఒక్క జాతీయ ఆటగాడూ లేడు. ఈ మ్యాచ్ లో జట్టుకు 12 మంది చొప్పున ఆటగాళ్లు ఆడటంతో దీనికి ఫస్ట్ క్లాస్ హోదా కూడా దక్కలేదు. తొలి ఇన్నింగ్స్ లో బ్రిటన్ 117 పరుగులు చేయగా.. ఫ్రాన్స్ 78 పరుగులకే ఆలౌటైంది. రెండో ఇన్నింగ్సులో 145/5 వద్ద బ్రిటన్ డిక్లేర్ చేసింది. ఛేదనలో ఫ్రాన్స్ 26 పరుగులకే కుప్పకూలడంతో బ్రిటన్ 158 పరుగుల తేడాతో నెగ్గింది. అప్పుడు బ్రిటన్ కు రజతం, ఫ్రాన్స్కు కాంస్యం అందించారు. ఆ తర్వాత వీటిని పసిడి, రజత పతకాలుగా మార్చారు. ఆ తర్వాత పలు కారణాలతో క్రికెట్ ను ఒలింపిక్స్ పోటీల నుంచి పక్కనబెట్టారు.

## షూటింగ్ ప్రపంచకప్.. విజయ్ వీర్‌కు స్వర్ణం

షూటింగ్ ప్రపంచకప్ లో భారత్ కు నాలుగో స్వర్ణం దక్కింది. 25మీ ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ లో విజయ్ వీర్ సిద్ధు పసిడి గెలుచుకున్నాడు. హోరాహోరీగా సాగిన ఫైనల్లో.. ఎనిమిది



సిరీస్ ల్లో విజయ్వీర్ 29 పాయింట్లు స్కోర్ చేశాడు. ఒక్క పాయింట్ తేడాతో రికార్డో మజట్టి (ఇటలీ)ని ఓడించాడు. ఏడో సిరీస్ వరకు విజయ్ వీర్, మజట్టిలు ఇద్దరూ సమంగా ఉన్నారు. ఎనిమిదో సిరీస్ లో మజట్టి మూడు పాయింట్లు సాధించగా.. విజయ్ వీర్ నాలుగు పాయింట్లు స్కోర్ చేసి విజేతగా నిలిచాడు. విజయ్ వీర్ కు ఇదే తొలి ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ స్వర్ణం. చైనాకు చెందిన యాంగ్ యుహావో (చైనా) కాంస్యం సొంతం చేసుకున్నాడు. గుర్ ప్రీత్ సింగ్ 10వ స్థానంలో, అనీష్ భన్వాలా 13వ స్థానంలో నిలిచారు. టోర్నీలో భారత్ ఇప్పటివరకు ఆరు పతకాలు గెలుచుకుంది.

## మొత్తానికి ‘విశ్వంభర’ టైం స్టార్ట్.. ఫస్ట్ సింగిల్ డేట్ వచ్చేసింది..

మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా త్రిష హీరోయిన్ గా దర్శకుడు వశిష్ఠ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం విశ్వంభర కోసం అందరికీ తెలిసిందే. అయితే కొంత కాలం నుంచి సాలిడ్ అప్డేట్ లేదు అని బాధ పడుతున్న ఫ్యాన్స్ కి మొత్తానికి విశ్వంభర మేకర్స్ సాలిడ్ అప్డేట్ జి ఇప్పుడు ఇచ్చేసారు. అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫస్ట్ సింగిల్ ని మేకర్స్ మెగాస్టార్ పై అదిరే పోస్టర్ ని రిలీజ్ చేసి అనౌన్స్ చేసేసారు. రామ రామ అంటూ సాగే ఈ డివోషనల్ సెలబ్రేటింగ్ సాంగ్ ని మేకర్స్ ఈ ఏప్రిల్ 12న రిలీజ్ కి తీసుకొస్తున్నట్టు కన్ఫర్మ్ చేసేసారు. మరి ఇందులో మెగాస్టార్ సహా ఆంజనేయ స్వామి గెటప్ లో ఉన్న చిన్న పిల్లలతో చూస్తుంటే కలర్ ఫుల్ గా హిట్ సాంగ్ లా కనిపిస్తోంది. మరి ఈ 12న వచ్చే సాంగ్ ఎలా ఉంటుందో చూడాల్సిందే. ఇక ఈ చిత్రానికి ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు అలాగే యూవీ క్రియేషన్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.




## ‘తూ మేరా లవర్’ అంటూ మాస్ జాతర మొదలెట్టిన రవితేజ

మాస్ మహారాజ్ రవితేజ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘మాస్ జాతర’ ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు భాను బోగవరపు పూర్తి మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందిస్తున్నాడు. ఇక ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన పోస్టర్స్ ఈ చిత్రంపై అంచనాలు పెంచుతున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ సాంగ్ ను రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. ‘తూ మేరా లవర్’ అంటూ సాగే ఈ మాస్ బీట్ సాంగ్ ను ఏప్రిల్ 14న రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ సిద్ధమయ్యింది. ఈ మేరకు ఓ సరికొత్త పోస్టర్ తో ఈ విషయాన్ని వారు రివీల్ చేశారు. ఇక ఈ పోస్టర్ లో రవితేజ తనదైన స్వాగ్ తో డ్యాన్స్ చేస్తూ కనిపిస్తున్నాడు. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు.







## రుతురాజ్ గైక్వాడ్ ఔట్.. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా ధోనీ

ఐపీఎల్ 2025లో వరుస ఓటములతో సతమతమవుతు న్న చెన్నై సూపర్ కింగ్స్ కు మరో షాక్ తగిలింది. మోచేయి గాయం కారణంగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజన్ లో మిగిలిన మ్యాచ్ లకు దూరమయ్యాడు. దీంతో సీనియర్ ఆటగాడు మహేంద్రసింగ్ ధోనీ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని సీఎస్కే హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ధ్రువీకరించాడు. చెన్నై తదుపరి మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ తో తలపడనుంది. ఏప్రిల్ 11న చెపాక్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. మంగళవారం పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ కు ముందు రుతురాజ్ గాయపడినట్లు వార్తలొచ్చాయి. కానీ, ఆ మ్యాచ్ లో రుతురాజ్ ఆడాడు. ఈ సీజన్ లో గైక్వాడ్ ఐదు మ్యాచ్ లు ఆడి 150.62 స్ట్రైక్ రేట్ తో 122 పరుగులు చేశాడు. ముంబయితో జరిగిన మ్యాచ్ లో 26 బంతుల్లోనే 53 పరుగులు చేశాడు. రాజస్థాన్ రాయల్స్ పై 44 బంతుల్లో 63 రన్స్ చేశాడు. మిగిలిన మ్యాచ్ ల్లో విఫలమయ్యాడు. 2023 సీజన్ లో చెన్నై సూపర్ కింగ్సు ఛాంపియన్ గా నిలిపిన ధోనీ.. 2024 సీజన్ కు ముందు సీఎస్కే కెప్టెన్సీ పగ్గాలను రుతురాజ్ కు అప్పగించాడు. కానీ, గత సీజన్ లో చెన్నై ప్లే ఆఫ్స్కు చేరుకోలేకపోయింది. చివరి లీగ్ మ్యాచ్ లో ఓడి లీగ్ దశలోనే నిష్క్రమించింది. ఈ సీజన్ లోనూ చెన్నై పరిస్థితి బాగోలేదు. ముంబయితో జరిగిన తొలి మ్యాచ్ లో గెలిచిన ఆ జట్టు.. తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్ ల్లో ఓటమిపాలైంది. ధోనీ కెప్టెన్సీలోనైనా చెన్నై పుంజుకుంటుందోమో చూడాలి.

## సింధు, లక్ష్య శుభారంభం

ప్రతిష్టాత్మక ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్ లో భారత స్టార్ షట్లర్లు పి.వి.సింధు, లక్ష్యసేన్ శుభారంభం చేశారు. భారత సీనియర్ ఆటగాడు హెచ్.ఎస్.ప్రణయ్ తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టాడు.



బుధవారం మహిళల సింగిల్స్ లో హోరాహోరీగా సాగిన ఆరంభ మ్యాచ్ లో సింధు 21-15, 21-19తో ఎస్తేర్ నురుమి (ఇండొనేసియా)పై విజయం సాధించింది. రెండో రౌండ్లో సింధుకు కఠిన సవాలు ఎదురు కానుంది. గురువారం ఆమె ప్రపంచ నంబర్వన్ యమగూచి (జపాన్)ను ఢీకొనబోతోంది. మరోవైపు మాళవిక బాన్సోద్, ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యాయ తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టారు. ఆకర్షి 13-21, 7-21తో ప్రపంచ నంబర్.3 క్రీడాకారిణి హాన్ యు (చైనా) చేతిలో, అనుపమ 13-21, 14-21తో ప్రపంచ నంబర్.13 రచనోక్ ఇంతానన్ (థాయ్ లాండ్) చేతిలో, మాళవిక 14-21, 8-21తో గావ్ ఫాంగ్ (చైనా) చేతిలో పరాజయం పాలయ్యారు. మహిళల డబుల్స్ లో ప్రియ కొంజెంగ్ బామ్-శ్రుతి మిశ్రా జోడీ 11-21, 13-21తో షువో యున్ సంగ్-చియెన్ హుయ్ యు (చైనీస్ తైపీ) జంట చేతిలో ఓటమి చవిచూసింది.

పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో ప్రణయ్ 16-21, 21-12, 11-21తో చైనా క్రీడాకారుడు జు గువాంగ్ లు చేతిలో పరాజయం పాలయ్యాడు. తొలి గేమ్లో ప్రత్యర్థికి గట్టి పోటీ ఇచ్చిన ప్రణయ్.. రెండో గేమ్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి స్కోరు సమం చేశాడు. కానీ నిర్ణయాత్మక మూడో గేమ్ లో ప్రత్యర్థి



ముందు ఏమాత్రం నిలవలేకపోయాడు. లక్ష్య సేన్ సులువుగానే తొలి రౌండు దాటాడు. అతను 21-18, 21-10తో లీ చియావ్ హావ్ (తైవాన్)పై విజయం సాధించి ప్రిక్వార్టర్స్ చేరాడు. కిరణ్ జార్జ్ 21-16, 21-8తో దిమిత్రి పనారిన్ (కజకిస్థాన్)పై విజయం సాధించాడు. పురుషుల డబుల్స్ లో హరిహరన్-రూబన్ కుమార్ ద్వయం ప్రిక్వార్టర్స్ కు దూసుకెళ్లింది. ఈ జోడీ 21-3, 21-12తో మధుక దులంజన-లహిరు వీరసింఘే (శ్రీలంక) జంటను చిత్తు చేసింది. పృథ్వీరాజ్ కృష్ణమూర్తి-సాయి ప్రతీక్ జోడీ 19-21, 12-21తో చియు సియాంగ్-వాంగ్ లిన్ (చైనీస్ తైపీ) ద్వయం చేతిలో పరాజయం పాలైంది.



## నన్ను అందరూ అడిగే ప్రశ్న ఇదే: దీపికా పదుకొణె

బెంగళూరు, ముంబయిలలో ఏది ముఖ్యమో చెప్పమంటే చాలా కష్టమన్నారు నటి దీపికా పదుకొణె. ఈ ప్రశ్నకు తాను ఎప్పటికీ సమాధానమివ్వలేనని చెప్పారు. తాజాగా తన ఇన్ స్టాలో ఓ సరదా వీడియో పంచుకున్నారు. అందులో ఈ రెండు నగరాల గురించి మాట్లాడారు. ‘‘నా చిన్నతనమంతా బెంగళూరులోనే గడిచింది. నేను దాన్ని మిస్ అవుతున్నాను. అక్కడకు వెళ్లినప్పుడల్లా నా ఇంటికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. నా జీవితంలో ఎక్కువ భాగం అక్కడే గడిపాను. నా స్నేహితులంతా ఆ ఊర్లోనే ఉంటారు. నా స్కూల్, కాలేజీ అన్నీ బెంగళూరులోనే ఉన్నాయి. అందుకే అక్కడకు వెళ్లగానే అప్పటి రోజులు గుర్తుకు వస్తాయి. ఇక ముంబయి నాకు వృత్తిపరంగా జీవితాన్నిచ్చింది. ప్రస్తుతం ఇక్కడ నివసిస్తున్నా. అందుకే ఈ రెండు నగరాలు నాకు ఎప్పటికీ ప్రత్యేకమే. రెండింటిలో ఏది ఇష్టమో చెప్పమంటే చెప్పలేను. నా జీవితాన్ని ఈ రెండు నగరాలు ప్రభావితం చేశాయి’’ అని చెప్పారు. ఈ వీడియోకు ‘తరచుగా అడిగే ప్రశ్న’ అనే క్యాప్షన్ ను దీపికా జోడించారు.

సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం దీపికా అప్ కమింగ్ మూవీకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. షారుక్ కుమార్తె సుహానా నటిస్తోన్న ‘కింగ్’లో దీపికా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో సుహానాకు తల్లిగా దీపికను ఎంపిక చేసినట్లు సమాచారం. ప్రతీకార నేపథ్యంలో తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో నటించడానికి ఆమె కూడా చాలా ఉత్సాహంగా ఉన్నారని.. ప్రస్తుతం ఈ విషయంపై ఆమెతో చిత్రబృందం చర్చలు జరుపుతోందని బాలీవుడ్ లో కథనాలు వస్తున్నాయి.



# బాలీవుడ్ మారాల్సిన సమయం వచ్చేసింది!

హిందీ చిత్రపరిశ్రమ మారాల్సిన సమయం ఆసన్నమైందని అంటోంది కథానాయిక రాశీ ఖన్నా. భిన్నమైన కథలతో మెప్పించే ఈ భామ.. గతేడాది ‘ది సబర్మతీ రిపోర్ట్’, ‘అరణ్మనై 4’ లాంటి చిత్రాల్లో భిన్నమైన పాత్రలు పోషించి ప్రేక్షకుల్ని మెప్పించింది. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న రాశి.. బాక్సాఫీస్ వద్ద బంగారు పతకం సాధించడానికి బాలీవుడ్.. దక్షిణాది ప్రాజెక్టులను అనుసరిస్తోందని చెప్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన సినీ ప్రయాణం, హిందీ చిత్రపరిశ్రమ గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది.

‘‘ఈ మధ్యకాలంలో దక్షిణాదిలో సినిమాలు డబ్బింగ్ చిత్రాలుగా అన్ని భాషల్లో ఆన్ లైన్ లో అందుబాటులో ఉంటున్నాయి. దీని వల్ల ఆ సినిమాల్ని రీమేక్ చేసిన బాలీవుడ్ చిత్రాలు బాక్సాఫీసు వద్ద పనిచేయడం లేదు. ఇది అందరూ అంగీకరించాల్సి విషయం. ఈ కోవలో ప్రయాణిస్తున్న హిందీ పరిశ్రమ సినిమాల్ని తీసే ధోరణిని మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రస్తుతం ప్రేక్షకులు కొత్త కథల్ని ఇష్టపడుతూ వాటికే మొగ్గు చూపుతున్నారు.

ఓటీటీలు కూడా వైవిధ్యమైన కథలతో సినీప్రియుల్ని మెప్పించే ప్రయత్నం చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో మనం కొత్తదనం నిండిన కంటెంట్ తో అభిమానుల్ని అలరించడానికి ప్రయత్నించాలి. ఇకపై ఈ మూస ధోరణిని వదిలి వైవిధ్యమైన కథల్ని అన్వేషిస్తారనే అనుకుంటున్నా’’.

‘‘ఇటీవలే నేను కథానాయికగా నటించిన ‘అగత్యా’ విడుదలైంది. ఇందులో నటించడం నాకు మంచి అనుభవం. ఈ సినిమా హారర్, థ్రిల్లర్, ఫాంటసీ.. లాంటి అంశాలతో రూపొందింది. హరర్ సినిమాలు చిత్రీకరించడం అంత సులభం కాదు. ఇవి చాలా సమయం తీసుకుంటాయి. ప్రస్తుతం ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ నా సినీ ప్రయాణం సాగుతోంది. మంచి సినిమాల్లో భాగం కావడానికి పరిశ్రమతో సంబంధం లేదు. భాష అనేది ఇప్పుడు అసలు అడ్డంకే కాదు. భావోద్వేగాలు అనేవి అన్ని భాషలలో ఒకే విధంగా ఉంటాయి. కానీ సంస్కృతి, సంప్రదాయ విలువల్లో కొంచెం వ్యత్యాసం ఉంటుంది’’.

**అభద్రతాభావంతో అడుగుపెట్టాను**

‘‘మొదట్లో ఐఏఎస్ ఆఫీసర్ కావాలని కలలు కన్న నేను.. నటనను అభద్రత భావంతో చూశాను. ఎందుకంటే నటన అనేది ఒక సవాలుతో కూడిన వృత్తి. ముఖ్యంగా మీరు ఎలాంటి సపోర్ట్ లేకుండా చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టినప్పుడు ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కానీ కాలక్రమేణా.. ప్రతి సినిమా మిమ్మల్ని మీరు నిరూపించుకోవడానికి, నటుడిగా మంచి స్థాయికి ఎదగడానికి సహాయపడుతుంది. నేను ఎంచుకున్న ప్రతి పాత్ర కోసం అంకితభావంతో ఎంతో కష్టపడి పనిచేశాను. సినీ రంగంలోకి వచ్చాక నా జీవితంలో ఎన్నో మార్పులు వచ్చాయి’’.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.